గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 68, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1 శుక్రవారం - 05 - ఏప్రిల్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన సోనియాగాంధీ

రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన సోనియా

మన్మోహన్ పదవీకాలం ముగియడంతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం

సోనియాతో ప్రమాణం చేయించిన రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కర్

సీఎం రేవంత్ కీలక హామీ.. తెలంగాణలో మరో కొత్త జిల్లా ఏర్పాటు?

హైదరాబాద్: సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

డబుల్ రోల్ -12 సీట్లు టార్గెట్..

- ఎన్నికల కోడ్ నేపథ్యంలో సచివాలయానికి రాకుండా ఇంటి నుండే పరిపాలన
- డబుల్ రోల్ ప్లే చేస్తున్న సీఎం రేవంత్.. ఎన్నికల్లో పూర్తి ఫోకస్ దానిపైనే..
- ఎంపిల నుండి మండల స్థాయి నేతల వరకు అన్ని సమావేశాలు ఇంటి నుండే

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల వేళ డబుల్ రోల్ ప్లే చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అటు ప్రభుత్వ వ్యహరాలతో పాటుగా పార్టీ వ్యహరాల్లోను బిజి బిజిగా గడుపుతున్నారు. నోటిపికేషన్ విడుదలయినప్పటి నుండి ఇంటి నుండే తన పని కానిచ్చేస్తున్న సీఎం, పాలన వ్యవహరాల్లోను తన పట్టును కోల్పోకుండా సమీక్ష చేస్తున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సచివాలయానికి రాకుండా ఇంటి నుండే పరిపాలన చూస్తున్నారు. రోజు వారిగా అధికారుల నుండి సమాచారం తీసుకోవడంతో పాటుగా వచ్చే వేసవి కోసం నీటి ఏద్దడి లేకుండా చూడటం, తాగు నీటి సరాఫరా వంటి అంశాలను ఇంటి నుండే పర్యవేక్షిస్తున్నారు.

పార్టీ వ్యవహరాలు అన్ని ఇంటి నుండే..

ఇక జూబ్లిహిల్స్ లోని తన నివాసం కేంద్రంగానే మొత్తం పార్టీ వ్యహరాలను చూస్తున్నారు సిఎం రేవంత్ రెడ్డి. పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ చేయడంతో పాటుగా పార్టీ చేరికలు, సమీక్ష సమావేశాలు కూడ ఇక్కడి నుండే నడిపిస్తున్నారు. గాంధీ భవన్‌కు కూడా అడపాదడపా వేళ్తున్న సీఎం రేవంత్ మొత్తం వ్యవహరాన్ని ఇంటి నుండే సాగిస్తున్నారు. ఇక ఎంపిల నుండి మండల స్థాయి నేతల వరకు అన్ని సమావేశాలు ఇంటి నుండే నిర్వహిస్తున్నారు. ఇక అటు తుక్కుగూడలో కాంగ్రెస్ ఈ 6 తేదిన చేపట్టే సభకు సంబంధించిన అంశాలు కూడ ఇంటి నుండే పర్యవేక్షిస్తున్నారు.

డబుల్ రోల్ -12 సీట్లు టార్గెట్..

పీసిసి అధ్యక్షుడిగా, సీఎంగా ఉన్న రేవంత్ రెండు బాధ్యతలను బ్యాలెన్స్ చేస్తున్నారు. పీసిసి అధ్యక్షునిగా 12 లోక్ సభ సీట్లు గెలిచే విధంగా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని కోసం పార్లమెంట్ వారీగా నాయకులతో, క్యాడర్ తో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పట్టు సాధించి కాంగ్రెస్ అధిష్టానానికి తన మెరిట్ ఏంటో చూపించుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

చేనేత కార్మికుల సమస్యపై రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ

నేతన్నలపై కాంగ్రెస్ సర్కార్ కక్ష కట్టిందని విమర్శ

ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా? అని నిలదీత

కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా? అని ఆగ్రహం

పదేళ్ల తర్వాత తెలంగాణలో సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం కనిపిస్తోందని ఆగ్రహం

హైదరాబాద్: చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నేతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టిందని ఆ లేఖలో ఆరోపించారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ఆదుకోరా? కార్మికులు రోడ్డునపడ్డా కనికరించరా? అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. నేతన్నల బతుకులు ఆగమయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయన్నారు. నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్లు ఆపేసిందని ధ్వజమెత్తారు. గతంలో మాదిరే నేతన్నలకు చేతినిండా అర్డర్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు

ఢిల్లీ మద్యం కేసులో ప్రణాళికలు రచించింది కవితే

- కవిత తన ఫోన్ డేటాను డిలీట్ చేశారన్న ఈడీ
- విచారణలో తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదన్న ఈడీ
- కవిత నుంచి 10 ఫోన్లను స్వాధీనం

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబం...

బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలి

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబం ప్రమేయం ఉందని ఆరోపణ
- ప్రయివేటు వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేశారన్న కిషన్ రెడ్డి

పవన్ కళ్యాణ్ ఎందుకు పార్టీ పెట్టిండో.. షర్మిల ఎందుకు పోటీ చేస్తుందో..!

చంద్రబాబు స్వార్థంతో ఏం చేస్తున్నారో అర్థం కావడంలేదు

ఆ స్వార్థంతోనే వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కుట్రలు చేశారు

వాలంటీర్లపై నిమ్మగడ్డ రమేశ్‌తో ఫిర్యాదు చేయించారు

చంద్రబాబు ఎంత సంజాయిషీ ఇచ్చినా జనం నమ్మరు

వాలంటీర్ల విషయంలో నాకు ఇదొక్కటే అభ్యంతరం

- కొవ్వూరులో చంద్రబాబు ప్రజాగళం సభ
- వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయడం సరికాదని స్పష్టీకరణ
- వాలంటీర్లు తటస్థంగా ఉండాలని హితవు
- తాము వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదన్న టీడీపీ అధినేత
- వాలంటీర్లను తొలగించబోమని హామీ

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఈ సాయంత్రం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వకూడదని పవన్ కల్యాణ్ మొదటి నుంచి చెబుతున్నారని, ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చిన

చంద్రబాబును ఉద్దేశించి సీఎం జగన్ ట్వీట్

- తిరుపతి జిల్లాలో సీఎం జగన్ బస్సు యాత్ర
- చిన్న సింగమలలో ఆటో, టిప్పర్ డ్రైవర్లతో ముఖాముఖి
- శింగనమల వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులు ప్రస్తావన

ఈ కిచిడీ మేనిఫెస్టోతో మేం పోటీపడాలనుకోవడంలేదు

- తిరుపతి జిల్లాలో సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- నాయుడుపేటలో భారీ బహిరంగ సభ
- చంద్రబాబు వల్లే 31 మంది అవ్వాతాతలు ప్రాణాలు కోల్పోయారన్న జగన్
- జూన్ 4న మళ్లీ వచ్చేది మీ బిడ్డ ప్రభుత్వమేనని వెల్లడి

తిరుపతి జిలా: ఏపీ సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర నేడు తిరుపతి జిల్లాలో కొనసాగింది. ఈ సాయంత్రం నాయుడుపేటలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సీఎం జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... చంద్రబాబు దుర్మార్గం వల్లే ఇవాళ రాష్ట్రంలో 31 మంది అవ్వాతాతల ప్రాణాలు పోయాయని అన్నారు. పెన్షన్లను మేం చెబితేనే చంద్రబాబు ఆపించారు అంటూ

టీడీపీ అధినేత చంద్రబాబుకు ఈసీ నోటీసులు

మార్చి 31న ఎమ్మిగనూరు, మార్కాపురం, బాపట్ల సభల్లో పాల్గొన్న చంద్రబాబు

సీఎం జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఈవోకు వైసీపీ నేతల ఫిర్యాదు

ముఖేశ్ కుమార్ మీనాను కలిసిన వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు

పదేళ్లు అధికారంలో ఉండి ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదంటారా?

- పదేళ్లు పాలించారు కాబట్టి ఈ వ్యవహారంలో వారికి బాధ్యత ఉంటుందని వ్యాఖ్య
- దేశ భద్రత కోసం, ఉగ్రవాదులను పట్టుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ చేస్తారన్న భట్టివిక్రమార్క
- ప్రతిపక్ష నేతలను నిర్వీర్యం చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తారా? అని ధ్వజం
- ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? అని ఆగ్రహం

రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన సోనియాగాంధీ

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కర్ ఆమె చేత ప్రమాణం చేయించారు. ఇప్పటి వరకు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన సోనియా... తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రాజ్యసభ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో సోనియా పోటీ చేశారు. నిన్నటితో మన్మోహన్ పదవీకాలం ముగిసింది. రాజస్థాన్ నుంచి సోనియా పోటీ చేశారు. సోనియాతో పాటు రాజ్యసభకు ఎన్నికైన 12 మంది ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా ఉన్నారు. ఆయన ఒడిశా నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఢిల్లీ మద్యం కేసులో ప్రణాళికలు రచించింది కవితే

ఢిల్లీ: ఢిల్లీ మద్యం కేసులో కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయని ఈడీ తెలిపింది. అసలు మద్యం పాలసీ కుంభకోణానికి కవితనే ప్రణాళికలు రచించారని పేర్కొంది. కవిత తన ఫోన్ డేటాను డిలీట్ చేశారని పేర్కొంది. ఆమెను పది రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించామని, కానీ తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదన్నారు. కవిత నుంచి 10 ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని, వాటన్నింటినీ ఫార్మాట్ చేసి ఇచ్చారని ఈడీ పేర్కొంది. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా నాలుగు ఫోన్లను ఫార్మాట్ చేశారని తెలిపింది. నిందితులకు చెందిన వందలకొద్ది డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారని ఈడీ పేర్కొంది.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబం...

బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రయివేటు వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పోలీసుల విచారణలో ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని తేలిందని పేర్కొన్నారు. దేశ భద్రతకు భంగం కలిగేలా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉందని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, సమాజంలోని ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్నారు. రాజకీయాలకు సంబంధం లేని వారి ఫోన్లను కూడా ట్యాప్ చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లుగా వెల్లడవుతోందన్నారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, ఫలితాలు కూడా తీవ్రంగానే ఉంటాయని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి పొందేందుకు ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. ప్రతిపక్షాల ఫోన్లను ఇష్టారాజ్యంగా, అక్రమంగా ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఉప ఎన్నికల సమయంలోనూ మా అభ్యర్థులు, నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు తాము కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. కేసీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ అధినేతపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.

చంద్రబాబును ఉద్దేశించి సీఎం జగన్ ట్వీట్

అమరావతి: ఏపీ సీఎం జగన్ ఇవాళ తిరుపతి జిల్లాలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన చిన్న సింగమలలో ఆటో, టిప్పర్ డ్రైవర్లతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురం జిల్లా శింగనమల వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. వీరాంజనేయులు ఎంఏ ఎకనామిక్స్ చదివాడని, చంద్రబాబు హయాంలో ఉద్యోగం రాకపోవడంతో టిప్పర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడని సీఎం జగన్ వెల్లడించారు. ఒక సాధారణ టిప్పర్ డ్రైవర్ ను చట్టసభకు పంపించేందుకు తాము టికెట్ ఇచ్చామని, దీనిపై టీడీపీ నేతలు అవహేళన చేస్తున్నారని తెలిపారు. ఇదే అంశంపై సీఎం జగన్ సోషల్ మీడియాలోనూ స్పందించారు. "జగన్ ఒక టిప్పర్ డ్రైవర్ కు సీటిచ్చాడని చంద్రబాబు అవహేళన చేశాడు. అంతటితో ఆగకుండా... వేలిముద్రగాడంటూ వీరాంజనేయులును అవమానించాడు. చంద్రబాబూ... నువ్వు కోట్లకు కోట్లు డబ్బులు ఉన్న పెత్తందార్లకు టికెట్లు ఇచ్చావు. నేను ఒక పేదవాడికి టికెట్ ఇచ్చి గెలిపించే కార్యక్రమం చేస్తున్నా... నాకు, నీకు ఉన్న తేడా ఇదీ చంద్రబాబూ!" అంటూ ట్వీట్ చేశారు.

పదేళ్లు అధికారంలో ఉండి ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదంటారా?

హైదరాబాద్: పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్‌తో మాకేం సంబంధం అంటారా? అని బీఆర్ఎస్ నేతలపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండిపడ్డారు. పదేళ్లు పాలించారు కాబట్టి ఈ వ్యవహారంలో వారికి బాధ్యత ఉంటుందన్నారు. దేశ భద్రత కోసం, ఉగ్రవాదులను పట్టుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ చేస్తారన్నారు. కానీ ప్రతిపక్ష నేతలను నిర్వీర్యం చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తారా? అని ధ్వజమెత్తారు. ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఏం మాట్లాడుకుంటున్నారు? వ్యాపారులు ఏం మాట్లాడుకుంటున్నారు? అధికారులు ఏం మాట్లాడుకుంటున్నారు? జడ్జిలు ఏం మాట్లాడుకుంటున్నారు? ఇలా అందరి జీవితాల్లోకి... వంటగదుల్లోకి... బెడ్రూంలలోకి వెళ్లి చూస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ పౌరుల భద్రతకు పెను ప్రమాదమన్నారు. మీ రాజకీయ, వ్యక్తిగత అవసరాల కోసం ఫోన్ ట్యాపింగ్ చేశారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత సమాచారం ఎలా వచ్చిందో విచారణలో తేలుతుందన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారన్నారు.

పవన్ కళ్యాణ్ ఎందుకు పార్టీ పెట్టిండో..

షర్మిల ఎందుకు పోటీ చేస్తుందో..!

అమరావతి: చంద్రబాబు స్వార్థంతో ఏం చేస్తున్నారో అర్థం కావడంలేదని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆ స్వార్థంతోనే వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కుట్రలు చేశారని మండిపడ్డారు. వాలంటీర్లపై నిమ్మగడ్డ రమేశ్‌తో ఫిర్యాదు చేయించారని పేర్కొన్నారు. వాలంటీర్లను తప్పించాలని లేఖ ఇప్పించింది ఆయనే అని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ.. వాలంటీర్ల వ్యవస్థపై కుట్రతో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత ఇంకా పెరిగిపోయిందని విమర్శించారు. పెన్షన్ల విషయంలో తమపై ప్రజాగ్రహం వస్తుందని టీడీపీ గుర్తించిందని.. కానీ చంద్రబాబు ఎంత సంజాయిషీ ఇచ్చినా జనం నమ్మరని సజ్జల విమర్శించారు. గతంలో ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో 80 శాతం పెన్షన్ పంపిణీ పూర్తయ్యేదని.. కానీ ఇప్పటివరకు 60 శాతం పెన్షన్ల పంపిణీ మాత్రమే జరిగిందని చెప్పారు. పైగా స్వయంగా వెళ్లి తెచ్చుకోవాల్సి రావడంతో వృద్ధులు, దివ్యాంగులు కష్టపడుతున్నారని తెలిపారు. ఈ విషయంలో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో వాలంటీర్లకు మద్దతుగా మాట్లాడుతున్నారని చెప్పారు. చంద్రబాబుకు సమాజంలో ఉండే అర్హత లేదని విమర్శించారు. ఈసీపై ఒత్తిడి తీసుకొచ్చి పెన్షన్లు అడ్డుకున్నారని తెలిపారు. ప్రధాని సభ వైఫల్యాన్ని చంద్రబాబు, దగ్గుబాటి పురంధేశ్వరి రాష్ట్ర పోలీసులపై రుద్దే ప్రయత్నం చేశారని సజ్జల అన్నారు. 20 మంది ఎస్పీలపై పురంధేశ్వరి ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. పవన్ పార్టీ ఎందుకు పార్టీ పెట్టారో అర్థం కావడం లేదు.. ఎన్నికల ముందే కూటమి దివాలీ తీసిందని విమర్శించారు. షర్మిల తెలంగాణలో ఎందుకు పార్టీ పెట్టారో తెలియదు.. ఏపీకి వచ్చి ఎందుకు పోటీ చేస్తున్నారో తెలియదు.

సీఎం రేవంత్ కీలక హామీ.. తెలంగాణలో మరో కొత్త జిల్లా ఏర్పాటు?

హైదరాబాద్: సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఖైరతాబాద్ %మీూూ%, సికింద్రాబాద్ కాంగ్రెస్ -అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లోని నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం అందజేసి జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ను వివరించారు.స్పందించిన ముఖ్యమంత్రి ఎన్నికలు ముగిసిన అనంతరం జిల్లా ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులతో కూడిన చిత్రపటాన్ని అందజేశారు. జిల్లా ఏర్పాటు విషయంలో తనవంతు మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని గతంలోనే ప్రకటించి నేడు ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లిన దానం నాగేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాల్ రాజ్ యాదవ్, సభ్యులు అశోక్, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, జగ్గయ్య తదితరులు ఉన్నారు.

చేనేత కార్మికుల సమస్యపై

రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల కోడ్ వల్ల నిలిపివేసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. చేనేతమిత్ర వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు.ప్రస్తుతం అందుతున్న అన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని, అవసరమైతే మరింత సాయం చేయాలని కోరారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదని అన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

వాలంటీర్ల విషయంలో నాకు ఇదొక్కటే అభ్యంతరం

మొదటి పేజీ తరువాయి

మనిషి పవన్ కల్యాణ్ అని కొనియాడారు. కేంద్రంలో మళ్లీ వచ్చే పార్టీ బీజేపీయేనని... రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న ఉద్దేశంతో ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ ఒక కూటమిగా కలిశాయని వెల్లడించారు. ఇక్కడ రాజమండ్రి నుంచి కూటమి అభ్యర్థిగా బీజేపీ నేత పురందేశ్వరి పోటీ చేస్తున్నారని, రాజానగరం, నిడదవోలు అసెంబ్లీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వివరించారు.

వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయడం న్యాయం కాదు

నేను వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులతో రూ.5 వేల జీతం తీసుకుంటూ, ఒక రాజకీయ పార్టీ అయిన వైసీపీ కోసం పనిచేయడం న్యాయమా అని అడుగుతున్నా... ఈ మాటే నేను అడుగుతున్నా. మేం అధికారంలోకి వచ్చినా మిమ్మల్ని తీసెయ్యం... వాలంటీరు వ్యవస్థను కొనసాగిస్తాం. కానీ మీరు ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వకూడదు. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడమే మీ విధి... ఈ మాటే నేను చెబుతున్నాను. ఎన్నికల సంఘం కూడా ఇదే చెబుతోంది... వాలంటీర్లు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకూడదు, ఎన్నికలు అయిపోయేవరకు వీళ్లక్కడా జోక్యం చేసుకోకూడదు, ఎన్నికలకు దూరంగా ఉండాలని ఈసీ చెప్పింది. ఇక అక్కడ్నించి జగన్ శవరాజకీయాలు బయల్దేరాయి. అంటే, పండుటాకుల వంటి ముసలివాళ్లను చంపేయాలని కక్షగట్టాడు.

జగన్ రెడ్డికి అది అలవాటే!

జగన్ రెడ్డికి శవరాజకీయాలు చేయడం అలవాటు. వైసీపీ డీఎన్ఏలోనే శవరాజకీయం ఉంది. వాళ్ల వారసత్వమే శవరాజకీయం. ఎవరైనా మంచి పని చేసి, నాకు ఓటేయండి అని అడుగుతారు. కానీ కొందరు మనుషులను చంపేసి, దండేసి, ఎదుటివాళ్లపై ఆరోపణలు చేసి ఓట్లు అడిగే దుర్మార్గుడు ఈ జగన్ మోహన్ రెడ్డి. వీళ్ల తండ్రి హెలికాప్టర్ యాక్సిడెంట్లో చనిపోయాడు. కానీ, మా తండ్రిని రిలయన్స్ అధినేత చంపేశాడని అన్నాడా, లేదా? రిలయన్స్ షాపులపై దాడి చేశాడా, లేదా? మళ్లీ రిలయన్స్ వారికి ఒక ఎంపీ సీటు ఇచ్చాడా, లేదా? తండ్రి లేని బిడ్డను అని చెప్పి 2014లో ఓట్లు అడిగాడు. కానీ ప్రజలు నమ్మలేదు. కొత్త రాష్ట్రం కాబట్టి అనుభవజ్ఞుడైన చంద్రబాబు అయితేనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లగలడని నమ్మి మాకు ఓటేశారు... అందుకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మళ్లీ శవరాజకీయానికి తెరలేపాడు. ముందు కోడికత్తి డ్రామా, ఆ తర్వాత బాబాయ్ గొడ్డలివేటు. జగన్ మోహర్ రెడ్డీ... ఇప్పుడైనా చెప్పు... హూ కిల్డ్ బాబాయ్? ఈ దుర్మార్గుడు నారాసుర రక్తచరిత్ర అని దుష్ప్రచారం చేశాడు. ఇప్పుడు వాళ్ల చెల్లెలే చెబుతోంది... రక్తంతో మునిగిపోయిన వైసీపీకి ఓటేయొద్దని అంటోంది. హత్యలు చేసేవాళ్లు, శవరాజకీయాలు చేసేవాళ్లు మీకు కావాలా?

2024 వచ్చింది... మళ్లీ శవాల కోసం వెదుకుతున్నారు

2019 అయిపోయింది... ఇప్పుడు 2024 ఎన్నికలు వచ్చాయి. దాంతో మళ్లీ శవాల కోసం వెదుకుతున్నారు. వృద్ధులకు, వితంతువులకు రూ.35తో పెన్షన్ ప్రారంభించింది నందమూరి తారక రామారావు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, రూ.200గా ఉన్న పెన్షన్ ను రూ.2000కి పెంచింది టీడీపీనే. ఈ దుర్మార్గుడు వచ్చి రూ.250 పెంచుకుంటూ పోతానని ఈ ఎన్నికల నాటికి ముక్కుతూ, మూలుగుతూ రూ.3000 చేశాడు. నేను ఉండుంటే మొదట్లోనే రూ.3000 పెన్షన్ ఇచ్చేవాడ్ని. రూ.1000 ఇచ్చి ఇంటింటికీ పోయి లక్ష సార్లు చెప్పాడు. అప్పట్లో రూ.2 వేల పెన్షన్ నేను ఇవ్వలేదంట... ఈయన ఇచ్చాడంట... అబద్ధాల కోరు!

జగన్... నువ్వు దద్దమ్మవి!

మీకు 1.35 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారు... ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తే రెండ్రోజుల్లో పూర్తవుతుందని చెప్పాను. కానీ సచివాలయానికి వచ్చి పెన్షన్లు తీసుకోమని చెప్పడంతో, సచివాలయానికి వచ్చిన వృద్ధుల్లో ఒకరిద్దరు చనిపోయారు. ఇవి కచ్చితంగా ప్రభుత్వ హత్యలే. జగన్ మోహన్ రెడ్డీ... నీకు పాలించడం చేతకాదు... దద్దమ్మవి నువ్వు. నీకు చేతనైతే ఎవరినీ చంపకుండా పెన్షన్లు ఇవ్వు... నీకు చేతకాకపోతే పదవి లోంచి దిగిపో... ఒక్క గంటలో ఇళ్ల వద్దే పెన్షన్ల పంపిణీ ఎందుకు సాధ్యం కాదో నేను చూస్తా... ఇదే నా సవాల్.

ఆ శవాన్ని తీసుకెళ్లి జగన్ ఇంట్లోనే పూడ్చేవాడ్ని!

జగన్ ఇంకో మాటకు కూడా భయపడిపోయాడు. నువ్వు పెన్షన్ ఇవ్వకపోతే, నేను వచ్చాక మొదటి నెల నుంచే రూ.4 వేల పెన్షన్ ఇస్తానని చెప్పడంతో భయపడ్డాడు. జగన్ నిన్న డబ్బులు విడుదల చేశాడు. ఇవాళ 80 శాతం మందికి పెన్షన్ ఇచ్చారు... ఈ బుద్ధి ముందేమైంది జగన్ మోహన్ రెడ్డీ? జగన్ ఇంకొక్క రోజు ఆలస్యం చేసుంటే... ఆ శవాన్ని తీసుకెళ్లి నేరుగా వాళ్లింట్లోనే పూడ్చేవాడ్ని... అప్పుడు బుద్ధి వచ్చేది. నువ్వు తప్పు చేస్తే ప్రజా సహకారంతో భూస్థాపితం చేస్తాం తప్ప వదిలిపెట్టేది లేదు. శవరాజకీయాలు చేసే ఫ్యాన్ ఆగిపోయింది. తిరగని ఫ్యాన్ ను ముక్కలు ముక్కలు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఫ్యాన్ లాభం లేదు కాబట్టి నీ పార్టీ గుర్తుగా గొడ్డలి తెచ్చుకో జగన్ మోహన్ రెడ్డీ.." అంటూ చంద్రబాబు ఆవేశంగా ప్రసంగించారు.

ఈ కిచిడీ మేనిఫెస్టోతో మేం పోటీపడాలనుకోవడంలేదు

తిరుపతి జిల్లా: ఏపీ సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర నేడు తిరుపతి జిల్లాలో కొనసాగింది. ఈ సాయంత్రం నాయుడుపేటలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సీఎం జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... చంద్రబాబు దుర్మార్గం వల్లే ఇవాళ రాష్ట్రంలో 31 మంది అవ్వాతాతల ప్రాణాలు పోయాయని అన్నారు. పెన్షన్లను మేం చెబితేనే చంద్రబాబు ఆపించారు అంటూ టీడీపీ ఎమ్మెల్యేలు చెబుతున్నారని, వారిది అహంకార ధోరణి అనాలా, సిగ్గులేనితనం అనాలా? అని మండిపడ్డారు. చంద్రబాబును హంతకుడు అందామా, అంతకంటే దారుణం అని అందామా? అని సీఎం జగన్ తీవ్రస్వరంతో వ్యాఖ్యానించారు. వాలంటీర్ వ్యవస్థతో చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. జూన్ 4న వచ్చేది తమ ప్రభుత్వమేనని, తాము రాగానే తొలి సంతకం వాలంటీర్ వ్యవస్థపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ యథావిధిగా కొనసాగిస్తామని చెప్పారు. "ఈ ఎన్నికలు రెండు వేర్వేరు భావజాలాల మధ్య జరుగుతున్న సంఘర్షణ. పేదల అనుకూల భావజాలం ఒకవైపు, పెత్తందారుల అనుకూల భావజాలం మరోవైపు. ప్రతి ఇంటికీ మంచి చేయగలిగాం కాబట్టే... పొత్తులు, కుట్రలు, ఎత్తులు, జిత్తులతో పనిలేకుండా నేరుగా మీ ముందుకు వచ్చాం. సాధ్యం కాని వాగ్దానాలను కూడా మేనిఫెస్టోలో పెట్టి చంద్రబాబు కిచిడీ మేనిఫెస్టోతో పోటీ పడాలనుకోవడం లేదు. 2014లో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చాడా అని అడుగుతున్నా. పొదుపు సంఘాలకు వూర్తి రుణమాఫీ అన్నాడు, ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు ఇస్తానన్నాడు, నిరుద్యోగ భృతి అన్నాడు, రైతులకు రుణమాఫీ అన్నాడు, పేదలకు మూడు సెంట్ల స్థలం అన్నాడు... వీటిలో ఒక్క హామీ అయినా నెరవేర్చాడా?.ఇప్పుడు కూడా ఆ పెద్దమనుషులే మరోసారి రంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు మనకు అవసరమా అని అడుగుతున్నా? వీళ్ల మోసాల నుంచి పేదలను కాపాడుకోవడానికి ప్రతి ఇంటి నుంచి స్టార్ క్యాంపెయినర్లు బయటికి రావాలి. ఈ ప్రభుత్వం చేసిన మంచిని వందలమందికి తెలియజేయాలి. మరో రెండు నెలల్లో మీ బిడ్డ మళ్లీ అధికారంలోకి వస్తున్నాడు. ఈసారి 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 లోక్ సభ స్థానాలతో డబుల్ సెంచరీ సాధించేందుకు మీ దీవెనలు కోరుతున్నా" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపికపై కేసీఆర్ వ్యూహాత్మక అడుగులు..

హైదరాబాద్: వరంగల్ లోకసభ స్థానానికి అభ్యర్థి ఎంపిక విషయంలో బిఆర్ఎస్ విచిత్రమైన సమస్యను ఎదుర్కొంటోంది. ఎన్నికల షెడ్యూలు ప్రకటించక ముందే పార్టీ నేతల్లో కొంత అసంతృప్తి ఉన్నప్పటికీ బీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య మంచి అభ్యర్థిగా కనిపించారు.అయితే డాక్టర్ కడియం కావ్యను వరంగల్ కు బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించే ముందు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అభ్యర్థులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. పార్టీ నిర్ణయంతో మనస్తాపం చెందిన సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపగా, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీఆర్ఎస్ ను వీడి బీజేపీలో చేరారు.అయితే, కేసీఆర్ కడియం కావ్యా పేరును డిక్లేర్ చేయగా ఆమె అనూహ్యంగా టికెట్ నిరాకరించడమే కాకుండా తన తండ్రి, సీనియర్ నేత కడియం శ్రీహరితో కలిసి కాంగ్రెస్ లో చేరారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ వరంగల్ నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పార్టీ నిర్ణయిస్తే వరంగల్ నుంచి పోటీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నలను పార్టీ అభ్యర్థిగా పరిశీలిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. ఇక ప్రభుత్వ ఉద్యోగి అయిన పుల్లా శ్రీను వరంగల్ టికెట్ ను బీఆర్ఎస్ నుంచి దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన మాజీ ఉపముఖ్యమంత్రి టి.రాజయ్య తనకు వరంగల్ టికెట్ ఇస్తే తిరిగి పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. రాజయ్య బీఆర్ఎస్ నాయకత్వంతో బ్యాక్ రూమ్ చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. అయితే డాక్టర్ కావ్య షాక్ తర్వాత కేసీఆర్ అభ్యర్థిని ప్రకటించే ముందు అన్ని ఆప్షన్లను చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

కేసీఆర్ పాలంబాట..! నేటి కరీంనగర్, సిరిసిల్ల షెడ్యూల్ ఇదే..

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పొలంబాట కొనసాగుతున్నది. ఇటీవల నల్లగొండ, సూర్యాపేట, జనగామ జిల్లాల్లో గులాబీ దళపతి పర్యటించారు. నీరులేక ఎండిపోయిన పంటలను పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు. శుక్రవారం కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో పర్యటించనున్నారు. రెండు జిల్లాలకు పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఉదయం 8.30 గంటలకు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి బయలుదేరి వెళ్తారు. 10.30 గంటలకు ముక్దుంపూర్ చేరుకొని ఎండిపోయిన పంటలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో మధ్యాహ్నం భోజనం చేస్తారు. 2గంటలకు రాజన్న సిరిసిల్లలోని బోయినపల్లికి చేరుకుంటారు. అక్కడ నీరందక ఎండిపోయిన పంటలను పరిశీలిస్తారు. శాభాష్‌పల్లి వద్ద మధ్యమానేరు జలాశయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు బయలుదేరి రాత్రి 7 గంటల వరకు మళ్లీ ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి చేరుకోవడంతో పర్యటన పూర్తవుతుంది.

టీడీపీ అధినేత చంద్రబాబుకు ఈసీ నోటీసులు

మార్చి 31న ఎమ్మిగనూరు, మార్కాపురం, బాపట్ల సభల్లో పాల్గొన్న చంద్రబాబు

సీఎం జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఈవోకు వైసీపీ నేతల ఫిర్యాదు

ముఖేశ్ కుమార్ మీనాను కలిసిన వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు

అమరావతి: ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మిగనూరు, బాపట్ల, మార్కాపురం సభల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. చంద్రబాబు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనాను కలిసి వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల సంఘం నేడు చంద్రబాబుకు నోటీసులు జారీ చేసింది. చంద్రబాబు ప్రసంగాలపై 48 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రజాగళం పేరిట ఎన్నికల ప్రచార యాత్ర సాగిస్తున్న సంగతి తెలిసిందే. మార్చి 31న ఆయన

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

నల్లబెల్లి మండల(**గౌతమ్ న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లబెల్లి మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని మేడపెల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాలను దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు పాల్గొన్నారు.

వదినతో మరిది సంసారం...

నల్లబెల్లి మండల(**గౌతమ్ న్యూస్):** ఇద్దరు పిల్లలు పుట్టాక మరో పెళ్లికి సిద్ధం పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు వదిన (అన్న భార్యను) ఇద్దరు పిల్లల తల్లిని చేసి మరో పెళ్లికి సిద్ధపడ్డాడోక ప్రబుద్ధుడు విషయం తెలుసుకున్న ఆమె పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లబెల్లి మండలంలోని బజ్జుతండా శివారు చిన్నతండాకు చెందిన జాటోత్ రాజుకు చెన్నారావుపేట మండలంలోని ఎల్లయిగూడెం కు చెందిన మమతను ఇచ్చి 2017లో పెళ్లి చేశారు .పిల్లలు పుట్టకపోవడంతో దంపతులు వైద్యులను సంప్రదించారు ఎన్ని ఆసుపత్రులు తిరిగినా ఆమెకు గర్భం రావడం లేదు. చివరకి పరీక్ష చేసిన వైద్యులు రాజుకు పిల్లలు పుట్టారని తేల్చి చెప్పారు .దీంతో మమత భర్తతో కాపురం చేయలేనని చెప్పి పుట్టింటికి వెళ్ళింది కొద్ది రోజుల తర్వాత అత్త భద్రమ్మ ,మామ నర్సింహ, మరిది శ్రీను,మమత వద్దకు వెళ్లి పిల్లలు పుట్టేందుకు ఆసుపత్రిలో చూపిస్తామని చెప్పి కాపురానికి తీసుకువచ్చారు. కానీ ఆ దంపతులు ఆస్పత్రికి తీసుకు వెళ్లలేదు ఈ క్రమంలో ఓ రోజు నీ భర్త రాజుకు పిల్లలు పుట్టరని వైద్యులు చెప్పారు .ఆ విషయం మీకు తెలుసు కదా నువ్వు (మరిది)శ్రీనుతో కలిసి కాపురం చేయగలిగితే నీకు పిల్లలు పుడతారు అని అత్తమామలు ఒత్తిడి చేశారు .ఈ విషయాన్ని రహస్యంగా ఉంచుకుందాం మనమందరం కలిసి సంతోషంగా ఉందాం మన ఆస్తిపాస్తులు మనమే అనుభవిస్తామని నమ్మబలికి శ్రీను మమతతో కాపురం చేస్తూ వస్తున్నాడు. వీరికి ఓ కుమారుడు కుమార్తె జన్మించరు ఇన్నాళ్లు గుట్టుచప్పుడు కాకుండా సాగింది కొంతకాలంగా అత్తమామ మరిది తరచూ ఆమెతో గొడవ పడుతూ పుట్టింటికి వెళ్ళిపోవాలని ఒత్తిడి చేస్తున్నారు 20 రోజుల క్రితం ఆమెను కొట్టి పుట్టింటికి వెళ్ళగొట్టారు. అనంతరం శ్రీను వేరే అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు నిశ్చితార్థం చేసుకున్నాడు .ఈ విషయం తెలుసుకున్న మమత చిన్న తండాకు వచ్చి నిలదీసింది శ్రీను ...ఆమెను దూషించి వేరే పెళ్లి చేసుకుంటానని తేల్చి చెప్పాడు దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు..

పూరి సురేష్ ను మద్దతు కోరిన ఎంపీ అభ్యర్థి భరత్!!

నాగర్ కర్నూల్ వనపర్తి ప్రజలకి (**గౌతమ్ న్యూస్):** నాగర్ కర్నూల్ ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ స్థానానికి జరగబోయే ఎన్నికలలో శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి మద్దతు ఎవరికి లభిస్తుంది అనే చర్చ కొనసాగుతుంది. ఈ తరుణంలో బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న ఎంపీ రాములు కుమారుడు భరత్ ప్రసాద్. పూరి సురేష్ శెట్టిని కలిసి పార్లమెంట్ ఎన్నికలలో తనకు మద్దతు ప్రకటించి గెలుపులకు కృషి చేయాలని అభ్యర్థించారు. గత 34 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన పూరి సురేష్ శెట్టి జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకాలోని మానపాడు మండలం జల్లాపురం గ్రామా వాస్తవ్యులు గత 20 ఏళ్లుగా వనపర్తిలో నివాసం ఏర్పరచుకొని శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషిస్తూ సమాజ సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూరి సురేష్ శెట్టి కుల మతాలకతీతంగా అవసరమున్న చోట సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తుంటాడు. 2018 లో తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో వనపర్తి భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి పోటీ చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గెలుపుకు పూరి సురేష్ శెట్టి కీలకమని చెప్పుకోవచ్చు. నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలలో 20వేల ఓట్ల ప్రభావితం చేయగల క్యాడర్ సురేష్ శెట్టి కి ఉంది. విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ తెలుగుదేశం బిజెపి పార్టీలలో ముఖ్య నాయకుడిగా పనిచేసిన సురేష్ శెట్టి ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. 2009 లో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి జేడియు పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ప్రస్తుతం జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు నుంచి పోటీల్లో ఉంటున్న వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు పూరి సురేష్ శెట్టి మద్దతు కోరుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఎవరికి మద్దతు ఇవ్వనున్నారని చర్చ జోరుగా కొనసాగుతుంది.

బాధిత కుటుంబానికి 10000/- ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ సంఘ సేవకులు శివంపేట జడ్పిటిసి

మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా

నర్సాపూర్ (**గౌతమ్ న్యూస్):** శివంపేట మండలం నవపేట్ గ్రామపంచాయతీ పరిధిలో రాములు తాండకు చెందిన పాలిత్య వీరా సింగ్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, శివంపేట మండల జడ్పిటిసి, ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఎల్లవేళలా కుటుంబానికి తోడుంటామని చెప్పి తన సొంత నిధుల నుండి 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నవపేట్ మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, రెడ్యా తండా గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ నాయక్, నవపేట్ గ్రామ యువ నాయకులు గోవర్ధన్ రెడ్డి, వార్డ్ మెంబర్ సరోజ నాయక్, గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

నందిగామ నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి నందిగామ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి ప్రతి కుటుంబాన్ని వైద్య పరంగా విద్య పరంగా ,న్యాయపరంగా ఆదుకుంటాను, అండగా ఉంటాను

:: జై భీమ్ శ్రీనివాస్ తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ, నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు విజయవాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి

నందిగామ (**గౌతమ్ న్యూస్):** నందిగామ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే, నందిగామ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలోని పిల్లలకు నాణ్యమైన విద్యను మరియు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తానని మరియు న్యాయ సహాయం చేస్తూ అండగా ఉంటానని ,జై భీమ్ శ్రీనివాస్ నందిగామ నియోజవర్గ ప్రజలందరికీ హామీ ఇస్తున్నట్లు ఒక పత్రిక ప్రకటనల్లో తెలిపారు నందిగామ నియోజకవర్గంలోనే ప్రజల యొక్క సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి రాత్రి, పగలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ,జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు జై భీమ్ శ్రీనివాస్ అనే వ్యక్తి నందిగామ ఎమ్మెల్యే అయితే, మీ ఇంట్లో సొంత వ్యక్తి ఎమ్మెల్యే అయినట్లుగా, గుర్తించాలి గమనించాలని ప్రజలందరినీ జై భీమ్ శ్రీనివాస్ ప్రార్థించినారు వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ రబ్బర్ రబ్బర్ స్టాంప్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చవలసిన ప్రజలందరిని జై భీమ్ శ్రీనివాస కోరారు

వచ్చేది కాంగ్రెస్ భారత ప్రభుత్వం!!

బిజెపి, టీఆర్ఎస్ పార్టీలకు శంకరగిరి మాన్యాలు తప్పవు!!

దేశంలో వచ్చేది "ఇందిరమ్మ రాజ్యం"

మంత్రి జూపల్లి కృష్ణారావు జోష్యం!!

నాగర్ కర్నూల్ వనపర్తి(**గౌతమ్ న్యూస్):** భారతదేశంలో వచ్చే పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ భారత ప్రభుత్వం ఏర్పడుతుందని ఈ విషయాన్ని టిఆర్ఎస్ బిజెపి నాయకులు గుర్తు పెట్టుకోవాలని రాబోయేది ఇందిరమ్మ రాజ్యము ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడ్డా దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తమ ధీమా ను వ్యక్తం చేశారు, కేంద్రంలోని బిజెపి ఈ రాష్ట్రంలోని టీఆర్ఎస్ పార్టీలకు వచ్చే ఎన్నికల తర్వాత శంకరగిరి మాన్యాలు తప్పవని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలపాటు గడీల పాలన కొనసాగిందని రాష్ట్రాన్ని ముక్కలు చెక్కలు చేసి అప్పుల ఊబిలోకి నెట్టిన టిఆర్ఎస్

పార్టీ పూర్తిగా కనుమరుగైపోవడం ఖాయమని అన్నారు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలు కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని జూపల్లి అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో పరిపాలించిన గత ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజల పైన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును తలపై పెట్టి పోయిందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నప్పటికీ ఇటీవల నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టే విధంగా ఎన్నికల తర్వాత ఈ రాష్ట్ర పరిస్థితిని మెరుగుపరిచి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అధికారం కట్టబెట్టిన ప్రజాభిమానాన్ని కి తగ్గట్టు ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు, గతంలో రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిందని అందుకే టిఆర్ఎస్ పార్టీకి ఈ రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడిన సంగతి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, బిజెపి కేంద్రంలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి దేశ రైతాంగని నిరుద్యోగులను నట్టేట ముంచి అంబానీ, అదాని బడా పారిశ్రామికవేత్తలకు కంపెనీలకు ఈ దేశాన్ని కొన్ని లక్షల కోట్ల రూపాయలకు తాకట్టు పెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఈ పార్లమెంటు ఎన్నికల్లో దేశ ప్రజలు ఇంటికి పంపే రోజులు వచ్చాయని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని కేవలం ప్రధానమంత్రి ఇతర దేశాలకు సూటు బూటు వేసుకొని పర్యటనలు చేయడం తప్ప ఈ దేశ ప్రజలకు ఒరగబెట్టింది శూన్యమని అన్నారు, అందుకే దేశ ప్రధానమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రజలు బలపరుస్తున్నారని దేశవ్యాప్తంగా కంటికి నిద్ర లేకుండా దేశ ప్రజల గురించి నిరంతరం ఆలోచించే వ్యక్తిగా కొన్ని నెలల తరబడి కాశీ నుంచి కన్యాకుమారి వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలను భారత్ జోడోయాత్ర ద్వారా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాహుల్ గాంధీ దేశ ప్రజలకు పూసగుచ్చినట్లు వివరించడం అభినందనీయమని అన్నారు, బిజెపి టీఆర్ఎస్ పార్టీలు వచ్చే ఎన్నికల్లో అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జూపల్లి చెప్పకనే చెప్పారు, నాగర్ కర్నూల్ పార్లమెంటు

నియోజకవర్గం లో డాక్టర్ మల్లు రవి తోపాటు మహబూబ్నగర్ పార్లమెంటు స్థానం నుంచి డాక్టర్ వంశీ చందర్ రెడ్డి ఎంపీ అభ్యర్థులుగా జూన్ నెలలో ఢిల్లీ లోని ఎర్రకోట లో కాట్లు మోపడం ఖాయమని అన్నారు, ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో చేరిన బహుజన పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 10 సంవత్సరాల పాటు కపటనాటకాలు ఆడుతూ ఆయన నమ్ముకున్న పార్టీకి నామం పెట్టాడని టిఆర్ఎస్ పార్టీలో చేరి ఎంపీ అభ్యర్థిగా ఆయన ఏ విధంగా గెలుస్తాడని జూపల్లి ప్రశ్నించారు, దళితుల ఆత్మగౌరవాణి గడీల దొరల చేతుల్లో పెట్టిన ప్రవీణ్ కుమార్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అర్హత లేదని అన్నారు, టిఆర్ఎస్ పార్టీని విమర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ పార్టీలో చేరి తిరిగి కెసిఆర్ కాళ్ళ దగ్గరికి పోయిన సంగతి గుర్తు చేశారు, ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలోని 15 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని జూపల్లి కృష్ణారావు అన్నారు, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పార్లమెంటు ఎన్నికల తర్వాత 6 గ్యారంటీల పథకం తప్పకుండా అమలు చేసి తీరుతామని అన్నారు,

ఎస్ బి ఆర్గానిక్ కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలి 6 మంది మృతి.....17 మందికి గాయాలు....!!

క్షత గాత్రులను ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు..వారిని సంగారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్, వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు

మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి తో కలిసి పరామర్శించారు

నర్సాపూర్ (**గౌతమ్ న్యూస్):** ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా. ప్రమాద బాధితులపై కంటి తుడుపు చర్యలేలా. ఇద్దరు మంత్రులు వొచ్చినా నయాపైసా సాయం అందలేదు ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.50 లక్షలు, క్షతగాత్రులకు రూ 25 లక్షలు చెల్లించాలి.. క్షతగాత్రులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావు సంగారెడ్డిబీ ప్రాణాలు పోతున్నా కాంగ్రెస్ సర్కార్

పట్టించుకోవడం లేదని మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్నూర మండలంలోని చందాపూర్ ఎస్బీ ఆర్గానిక్ పరిశ్రమ లో రియాక్టర్ పేలిన సంఘటన లో గాయాలపాలైన క్షత గాత్రులు సంగారెడ్డి లోని ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు..వారిని సంగారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్, వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి తో కలిసి పరామర్శించారు..ఈసందర్భంగా మాట్లాడుతూ ఘోర ప్రమాదం లో 7గురు మరణించినా, 17 మందికి పైగా గాయాలపాలైన ప్రభుత్వం కు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.. ఇద్దరు మంత్రులు వొచ్చినా నయాపైసా సాయం చేయలేదన్నారు.. ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.50 లక్షలు, క్షతగాత్రులకు రూ 25 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు..వరుసగా రియాక్టర్ లు పేలిన సంఘటన లు జరుగున్నా ప్రభుత్వం పట్టించుకోవడం మూలంగానే కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయన్నారు..ప్రాణాలు పోయినా ప్రభుత్వం కానీ, కంపెనీ యాజమాన్యం కానీ పట్టించుకోవడం లేదన్నారు..ప్రమాదానికి కారణమైన కంపెనీ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు..మృతుల శవాలను తీసుకెళ్లడానికి నయా పైసా లేదని వారి బంధువులు కన్నీళ్ల పర్యంతం అవుతున్నారని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి కూడా ఎలాంటి సహాయం అందడం లేదని ఆందోళన చెందుతున్నారన్నారు..ఈ ప్రమాదంలో ఎంత మంది మరణించారో, ఎంత మంది గాయాలపాలయ్యారో ఇంతవరకు సరైన సమాచారం లేదన్నారు..రియాక్టర్ శిథిలాల మధ్య ఎన్ని శవాలు ఉన్నాయో తెలియడం లేదన్నారు..వెంటనే శిథిలాలు తొలగించాలని ఆయన కోరారు.ఎక్కడ ఏ ఆసుపత్రి ల్లో చికిత్స పొందుతున్నారో తెలియడం లేదని, సమగ్ర వివరాలు సేకరించి, వారికి కార్పోరేట్ తరహాలో ఉచిత వైద్యం అందించాలని, ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు..చనిపోయిన వారిని స్వ స్థలాలకు తరలించడానికి అంబులెన్స్ లు ఏర్పాటు చేసి, ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు..తమిళనాడు కు చెందిన దయానంద్ శవాన్ని తీసుకెళ్లడానికి ఎవరూ పట్టించుకోకపోవడం తో ఆమె భార్య కన్నీళ్ల పర్యంతం అయ్యిందన్నారు..కొన్యాలకు చెందిన రమేష్ శవం శిథిలాల మధ్య ఉంటే, ఎవరూ పట్టించుకోకుంటే గ్రామస్తులు రాత్రిళ్లు శ్రమించి బయటకు తీశారని ఆపద సమయంలో కూడా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం శోచనీయమన్నారు..ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రమాదం

జరిగిన వెంటనే కంపెనీ యాజమాన్యం, ప్రభుత్వం తో మాట్లాడినా తీసుకున్న చర్యలు శూన్యమన్నారు..తరుచుగా రియాక్టర్ పేలుళ్ల సంఘటనలు జరుగుతున్నా, ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు..ఏడాది కొకసారి తనిఖీలు చేయడం లేదని, కాలం చెల్లిన రియాక్టర్ ల మూలంగానే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు..బాధితులకు ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు..పార్టీ పక్షాన బాధితులకు ఆర్థిక సహాయం చేయడం తో పాటు అండగా ఉంటామన్నారు...సంఘటన స్థలం ను వారు పరిశీలించారు..బాధితులను అదుకోవాల్సింది పోయి పోలీసుల ద్వారా లాఠీచార్జి చేయిస్తున్నారన్నారు..శిథిలాలను వెంటనే తొలగించాలని అధికారులను, కంపెనీ యాజమాన్యం ను డిమాండ్ చేశారు..

చిన్నారి అన్నప్రాసన కార్యక్రమం

నందిగామ (**గౌతమ్ న్యూస్):** విజయవాడలోని ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ వెంకటేశ్వరావు మనుమరాలు ఆలేటి ఆరాధ్య శ్రీ అన్నప్రాసన కార్యక్రమం విజయవాడలోని కృష్ణలంకలో జరిగింది ఈ కార్యక్రమానికి సూర్య దినపత్రిక ఎడిటర్ కన్నెకంటి సజ్జన్ రావు హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. వీరితో పాటు ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ వెంకటేశ్వరరావు కూడా ఉన్నారు

వీరులపాడు మండలంలోని అల్లూరు గ్రామంలో శ్రీ దుర్గా దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం గురువారం ప్రారంభించారు

నందిగామ (**గౌతమ్ న్యూస్):** ఈ సందర్భంగా నిర్వాహకులు రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి వేసవిలో ప్రజలు మంచినీరు కొరకు అనేక ఇబ్బందులు పడతారని ఆలోచనతోనే ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని చెప్పారు. అన్ని దాన్లో కన్నా మంచినీరు పంపిణీ చేసి ప్రజలు ప్రాణాలు కాపాడుతుందని ఆలోచనతో ఈ వేసవిలో మంచి అందిస్తున్నామని వారు చెప్పారు గురువారం మజ్జిగ పంపిణీ చేయటం జరిగిందని వివరించారు

తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆలయ చైర్మన్ శ్రీ కొమరగిరి భరద్వాజ్

నందిగామ (గౌతమ్ న్యూస్): తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నూతక్కి సాంబశివరావు స్వాగత శుభాకాంక్షలు తెలియజేసిన ఆలయ చైర్మన్ శ్రీ కొమరగిరి భరద్వాజ్ మరియు సిబ్బంది..

అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొనతాల రామకృష్ణ

అనకాపల్లి (**గౌతమ్ న్యూస్):** అనకాపల్లి ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో అనకాపల్లి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఉమ్మడి పార్టీ నాయకులతో కలిసి నూకాంబికా అమ్మవారిని దర్శించుకొని, అనంతరం నూకాంబిక అమ్మవారు ముక ద్వారం వద్ద వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి జనసేన పార్టీ ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం రిత్విక్, శ్రీరామదాసు గోవింద్, మల్ల సురేంద్ర, తాడి రామకృష్ణ, బొడ్డేడ జోగి నాయుడు,మల్ల శ్రీను, బర్నికాన రాము, తదితరులు పాల్గొన్నారు.

లారీ అతి వేగంతో ప్రమాదం కోల్పోయిన కాళ్ళు

నందిగామ **(గౌతమ్ న్యూస్):** జగ్గయ్యపేట మండలం కౌతవారి అగ్రహారం గ్రామ సమీపంలో టిప్పర్లు,భారీ వాహనాలు ఓవర్ లోడ్ లతో తిరుగుతున్నాయని కొందరు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనితో ఈ రోజు జరిగిన ప్రమాదంలో చెన్నారపు కోటేశ్వరరావు అనే వ్యక్తి ప్రమాదాన్నికి గురై కాళ్ళు కోల్పోయారని కొందరి ఫోన్ ద్వారా మీడియా దృష్టికి తీసుకొచ్చారు.ఇటువంటి సంఘటనల వల్ల గ్రామ ప్రజలు బ్రతుకు తెరువుకి జగ్గయ్యపేట పట్టణానికి రాకపోకలకు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని కొందరు తెలియజేస్తున్నారు.జగ్గయ్యపేట పట్టణం నుండి ముక్త్యాల రోడ్డు ప్రమాదకర మలుపులు,వాటి వెంబడి రోడ్డు కిరువైపులా పెరిగిన కంప చెట్లను ఆర్ అండ్ బి శాఖ వారు తొలగించపోవడం,బారీ టిప్పర్లు లోడ్ కి సరుకు బయట పడకుండా రక్షణను పెట్టకపోవడం,లారీల ఓవర్ లోడ్ మరియు అతి వేగం మూలానా కె అగ్రహారం పల్లె గ్రామ ప్రజలకు ప్రమాదాలు జరిగి ప్రాణాల మీదకు రావడం పరిపాటి అయింది.ఆ వాహనాల వల్ల వస్తున్న దుమ్ము,ధూళి మూలానా అనారోగ్యం పాలౌతున్నామని పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు.ఆర్ అండ్ బి,మోటర్ వెహికల్ అధికారులు,మైనింగ్ అధికారుల వైఫల్యమే కౌతవారి అగ్రహారం గ్రామ ప్రజలకు శాపంగా మారింది.ఈ ప్రాంతంలో ప్రమాదాల నివారణకు స్టీల్ ప్లాంట్ గేటు వద్ద ఒక్క చెక్ పోస్టును ఏర్పాటు చేయాలని,ఈ రోడ్డు వెంబడి మలుపుల యందలి సిసి కెమెరాల నిఘాని ఏర్పాటు చేయాలని,స్పీడ్ లిమిట్ చేయడం కోసం ప్రత్యేకంగా స్పీడ్ గన్ లను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.దీని పై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడాలని కౌతవారి అగ్రహారం పల్లె ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే మా ఓటు మీకే.... మళ్లీ మీరే గెలుస్తారయ్యా...
అని ఆశీర్వదిస్తున్న 11 వ వార్డు ప్రజలు

డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గెలుపు ఖాయం... మళ్లీ ఆయనే గెలవాలని కోరుకుంటున్నామన్న నందిగామ పట్టణ ప్రజలు ..

నందిగామ **(గౌతమ్ న్యూస్):** నందిగామ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయ టాకీస్ సెంటర్ లో... ప్రతి ఇంటికి తిరుగుతూ... మరోసారి మద్దతిచ్చి, ఆశీర్వదించాలని... కోరుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజల నుండి అపూర్వ స్పందన... ఈ 5 ఏళ్ళలో నందిగామ చాలా అభివృద్ధి చెందింది... మరొకసారి మీరే గెలిచి మరింత అభివృద్ధి చేయాలి... మా మద్దతు మీకే అంటూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు .. మాకు అందరికీ పథకాలు వస్తున్నాయి... జగనన్న ప్రభుత్వంలో అందరికీ మంచి జరుగుతుంది... మళ్లీ జగనే గెలవాలి అంటూ... ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆప్యాయంగా మాట్లాడుతున్న స్థానిక ప్రజలు .. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి బటన్ నొక్కేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

అండగా నిలవండి.. ఆశీర్వదించండి : తంగిరాల సౌమ్య

నందిగామ **(గౌతమ్ న్యూస్):** మాకు అండగా నిలవండి ఆశీర్వదిం చండి అంటూ మాజీ ఎమ్మెల్యే, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య ప్రజలను కోరారు యోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో ఎన్నో సంక్షేమ,అభివృద్ధి పనులు చేసుకున్నాము మరోసారి తనకు విజయాన్ని అందించాలని ఓటర్లను, మహిళలను, యువతీ యువకులను కోరారు కూటమి పొత్తు.. ఎన్నికల వరకే కాదని నియోజకవర్గ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలియజేశారు. వైసీపీ పాలనలో 30000 వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది పింఛన్ల పంపిణీపై వైసీపీ నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని తంగిరాల సౌమ్య కోరారు

అనకాపల్లిలో వైసీపీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎన్నికల ప్రచార జోరు

అనకాపల్లి,**(గౌతమ్ న్యూస్):** విజయరామరాజు పేట 82వ వార్డులో (ఎంపీ అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మాలసాల భరత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలసి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవం గొప్పూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీ నుకాంభి అమ్మవారిని అనకాపల్లి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పంట రుణ పరిమితి పెంచాలి!!

నాగర్ కర్నూల్ వనపర్తి ప్రతిరెడ్డి **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడుల కోసం బ్యాంకులు ఇస్తున్న పంట రుణ పరిమితిని వెంటనే పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులకు పి ఆర్ సి లు ఎస్ ఆర్ ఏ, ప్రతి సారి పెంచుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయ పెట్టుబడులు పెట్టలేక రైతులు నడ్డి విరిగిపోతున్న కూడా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా కావడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దేశానికి రైతే రాజు అంటూ గొప్ప గొప్ప ప్రసంగాలు చెయ్యడం తప్ప దేశానికి వెన్నెముక లాంటి రైతాంగాని పాలక ప్రభుత్వాలు రైతుల వెన్నుపూస విరగొడుతున్నారని రైతులు పదే పదే ఆరోపిస్తున్న కూడా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు, కమర్షియల్ బ్యాంకు లతోపాటు వాణిజ్య బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నప్పటికీ ఓట్ల రూపాయల ధనవంతులకు మాత్రమే బ్యాంకులు పనిచేస్తున్నాయని బ్యాంకులో డిపాజిట్లు కలిగిన ధనవంతులకు మాత్రమే బ్యాంకులు రుణాలు చెల్లిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ప్రతి సంవత్సరం పెరుగుతున్న క్రిమిసంహారగా మందుల ధరల ప్రకారం రైతులకు ఇవ్వాల్సిన పంట రుణాలు క్రాప్ లోన్ బ్యాంకులు ఎందుకు పెంచడం లేదని ఎకరాకు 20వేల రూపాయలు మాత్రమే బ్యాంకు రుణం అందిస్తున్నారని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు బ్యాంకర్లు రైతులకు సకాలంలో పంట రుణాలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా వరి ,వేరుశనగ , ఆముదం, పత్తి, మిరప, మినుములు, కందులు, రాగులు, ఈ విధంగా పంటలను బ్యాంకులు ఎకరాకు ఒక్కంటికి 20 నుంచి 30 వేల రూపాయలు దాటకుండా పంట రుణాన్ని ఇస్తున్నారని అది కూడా ఒకేసారి ఇవ్వకుండా దశలవారీగా ప్రతి సంవత్సరం పంట రుణం రుణవాల్ చేసుకున్న తర్వాత దానిపైన కొంతమేర పంట రుణాన్ని పెంచి బ్యాంకులో రైతులకు ఇస్తున్నారని రైతులు అంటున్నారు, పంటల వారీగా పంట రుణం ఇవ్వకుండా తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఎకరాకు 50 వేల రూపాయల పంట పెట్టుబడి కింద క్రాప్ లో మంజూరు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా రైతు రణరంగం మోగుతుందని రైతులు ఈ సందర్భంగా హెచ్చరించారు,రైతు పండించిన పంట ప్రతిరోజు ఆహారంగా తీసుకుంటున్నప్పటికీ భోజనంతో పాటు అల్పాహారంలో రైతు శ్రమ కృషి ఉన్న సంగతి ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ నాయకులు ప్రభుత్వ పెద్దలు ఎందుకు గుర్తు పెట్టుకోవడం లేదని రైతులు అంటున్నారు, రాత్రి పగలు వ్యవసాయ పొలాలలో విష సర్పాల బారిన పడి రైతులు రాత్రి వేళలో పాము కాటుకు గురై చనిపోయిన కూడా ఒక్క నాథులు కూడా పట్టించుకోవడం లేదు ఒక రూపాయి సహాయం కూడా ఏ రాజకీయ పార్టీల నాయకులు రైతుల పక్షాన సహాయ సహకారాలు అందించకుండా మొక్కుబడిగా శవాల దగ్గర దండాలు పెట్టి పోతున్నారని రైతులు విమర్శిస్తున్నారు, రైతు కష్టం తెలిసినప్పటికీ తెలవనట్టు నటిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని రాష్ట్రంలోని దేశంలోని రైతాంగం తమ సమస్యలను పరిష్కరించే దిశగా రోడ్లపైకి వచ్చి రాస్తారోకోలు ధర్నాలు చేసే రోజులు దగ్గరలో ఉన్నాయని రైతులు అంటున్నారు, బంగారం విలువైన ఆభరణాలు కోట్లాది రూపాయలు బ్యాంకులలో సంవత్సరాల తరబడి నిల్వచేసుకునే డిపాజిట్ చేసుకున్న బడా పారిశ్రామికవేతలు ధనవంతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అడిగిన వెంటనే బ్యాంకులో రుణాలు నిమిషాలలో సెకండ్లలో మంజూరు చేస్తున్నారని రైతులకు ఎందుకు పంట రుణం ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు, ఈ విషయం పట్ల ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులతో పాటు, రైతు సంఘాల మని చెప్పుకుంటున్నారు రైతు సంఘాల నాయకులు ఎక్కడ ఉన్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు, రైతుల సమస్యలు ఎందుకు మీకు గుర్తుకు రావడం లేదని రైతుల పక్షాన పోరాటాలు ఎందుకు చేయడం లేదని రైతులకు తక్షణమే రెండు లక్షల రూపాయల పంట రుణాలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలసికట్టుగా మాఫీ చేయాలని వెంటనే పంట రుణాలను క్రాప్ లోన్ రెన్యువల్ చేసి వచ్చే ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని ఎకరాకు 50 వేల రూపాయల పంటను నాని బ్యాంకులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటికైనా రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేయకుంటే బ్యాంకుల ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు,

విద్యా కాశాయీకరణను వ్యతిరేకిద్దాం

శాస్త్రీయ విద్య విధానం కై ఉద్యమించాలి

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

కొత్తగూడెం జిల్లా కేంద్రంగా జె ఎన్ టి యు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో బిజెపి అనుబంధ ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు పై ఆనాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక కొత్తగూడెం శేషగిరి భవన్లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తుందని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసే అందుకే విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చిందని స్వదేశంలో కూడా ఆదాని అంబానీ టాటా లాంటి కార్పొరేట్ సంస్థలకు విశ్వవిద్యాలయాలు పెట్టుకునేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని విమర్శించారు. విద్యను కాషాయీకరణ వైపు తీసుకువెళుతూ శాస్త్రీయమైన ఆలోచనలను. శాస్త్రీయ విద్యను దూరం చేసే అందుకే మత భావాల గల పాఠ్యాంశాలను జాతీయ నూతన విద్యా విధానం పేరుతోను తీసుకొస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణను విధానాలకు వ్యతిరేకంగా చైతన్యం గల ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకత్వంలో విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శీటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారు. యూనివర్శీటీలను మూడు , నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను మరింత కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షియలైజ్ కాషాయికరణ చేస్తుంది అని అన్నారు . ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని వారి విమర్శించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆర్ ఎస్ ఎస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శీటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం ,విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం,ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శీటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని అన్నారు కె ఎస్ ఎమ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి జె ఎన్ టి యు యూనివర్సిటీగా ఏర్పాటు ఏర్పాటు చేయాలన్నారు టెక్నికల్ కోర్సులు పెంచి జిల్లా పరిధిలోని విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని కోరారు కాకతీయ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కె ఎస్ ఎమ్ కళాశాలను జె ఎన్ టి యు యూనివర్సిటీగా ఏర్పాటు చేయడం వలన ఈ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన విద్యార్థులకు మరింత విద్య అవకాశాలు ఉంటాయన్నారు. జేఎన్టీయూ కళాశాలకు ఏర్పాటుకు కావాల్సిన వసతులు అన్నీ కూడా ఉన్నాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జె ఎన్ టి యు యూనివర్సిటీ ఏర్పాటుకు దృష్టి సారించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. హరీష్. ఆఫీస్ బేరర్స్ అజిత్, వంశీ,షాహిద్, పవన్ సాయి, జిల్లా నాయకులు రణధీర్, రాజు, శిరీష ,సింధు అను ,నవ్య, పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 23న మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు

అనకాపల్లి **(గౌతమ్ న్యూస్):** రోలుగుంట మండలం, ఎం.కె.పట్నం జంక్షన్ వద్ద ఎస్సై ఎల్.సురేష్ కి రాబడిన సమాచారం మేరకు అనుమానాస్పద వ్యక్తి బ్యాగ్ ను తనిఖీ చేయగా 4 కేజీల గంజాయి లభ్యమయింది. గంజాయి అక్రమ రవాణా పాల్పడుతున్న నిందితుడిని అదుపులో తీసుకొని, గంజాయిని, మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న రోలుగుంట పోలీసులు. కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు పోలీసులు దాడి చేసి ఒక కేసు నమోదు చేసి, 5 గురు నిందితులను అరెస్టు చేసి, రూ.8,000/- నగదు, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న జిల్లా పోలీసులు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మందిపై కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 10 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 210 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.33,980/- లు విధించారు. ప్రజలకు దిశా??యాప్ పట్ల అవగాహన కల్పించి, 09 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,713 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,879 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 26 కేసులు నమోదు చేసి, 17 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 26 లీటర్ల అక్రమ మద్యం, 46 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకుని, 6,900 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. ఎస్పీ ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు.

మాదిగలను పట్టించుకోని కాంగ్రెస్ కు గుణపాఠం చెబుదాం

ఎమ్మార్పీఎస్ దాసరి శ్రీనివాస్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్):** పార్లమెంటు ఎన్నికల సమయంలో 70 లక్షల మంది మాదిగ ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా తమను అవమానపరిచే విధంగా వ్యవహరిస్తు మాదిగలకు ఒక్క పార్లమెంటు సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి అనుసరించిన విధానం ద్వారా మాదిగల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తేటతెల్లం అయిందని, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జి వంగూరి ఆనంద్ రావు మాదిగ స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవపాంగి రమణయ్య మాదిగలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కావాలనే మాదిగలను అణిచివేతకు గురిచేస్తూ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్నారని, పార్లమెంటు ఎన్నికల్లో రిజర్వేషన్ స్థానాల్లో కూడ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. మాదిగలను విస్మరిస్తూ ముందుకెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ పార్లమెంటు ఎన్నికల్లోనే మాదిగలు తగిన బుద్ధి చెప్పటం ఖాయమని హెచ్చరించినారు. రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలను లెక్క చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతామని, తన సామాజిక వర్గమైన రెడ్లకు ఆరు స్థానాలు కేటాయించి మాదిగలకు ఒక్క స్థానం కూడ ఇవ్వక పోవడం ఎంత వరకు సబబని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి శ్రీనివాస్ మాదిగ, వంగూరి రామ్మూర్తి మాదిగ, సారధి మాదిగ, గంగపురి శ్రీనివాస్ మాదిగ, నల్లగట్ల తిరుపతయ్య మాదిగ, దాసరి సారయ్య మాదిగ, నవీన్ మాదిగ, ఆరోగ్య కిరణ్, జె.శ్రీను, రాజు మాదిగ, మధుబాబు మాదిగ, జి వెంకట్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి 82 వ వార్డులో వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ పార్లమెంట్ అభ్యర్థి బుడి ముత్యాల నాయుడు ఇంటింటి ప్రచారం

అనకాపల్లి **(గౌతమ్ న్యూస్):** జీవీఎంసీ 82 వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జానకిరామరాజు ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి, వైసిపి పార్లమెంట్ పార్టీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కలిసి విజయరామరాజుపేటలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ముందుగా వినాయక స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయరామరాజుపేట గ్రామ ప్రజలులో ముత్యాల నాయుడు కు, భరత్ కుమార్ కు పూల వర్షంతో అఖండ స్వాగతం పలికి అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరింత అభివృద్ధి చేశారన్నారు. మే 13 జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే, ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యేగా మలసాల భరత్ కుమార్,పోటీ చేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని అని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, అసెంబ్లీ నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఏపీడబ్ల్యుఐ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, డాక్టర్ రామ్మూర్తి, వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి యశోద, జిల్లా వైసీపీ కార్యదర్శి జాజుల రమేష్. అడారి శ్రీనివాసరావు, పలకా సత్యనారాయణ,అల్లు త్రినాథ్, ఉగ్గిన నర్సింగరావు, పలకా వాసు, ఉగ్గిన శ్రీనున శ్రీను,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఏరియా స్టోర్స్ సమస్యలపై చర్చించిన ఐ ఎన్ టి యు సీ కొత్తగూడెం నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్):** ఐఎ న్ టి యు సీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యం లో ఏరియా స్టోర్స్, ఫిట్ కార్యదర్శి కే.నటరాజ్ మరియు నాయకులు హెచ్.ఓ.డి, ప్రకాష్ తో ఏరియా స్టోర్ సమస్యలపై మాట్లాడడం జరిగింది, ఈ సందర్భంగా ఏరియా స్టోర్స్ హెచ్.ఓ.డి, మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సీ లో కొత్తగా ఎన్నికైన కమిటీలకు శుభాకాంక్షలు తెలియజేశా రు, ఉద్యోగులు పని స్థలాల లో సేఫ్టీ తో పని చేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని, ఈ సందర్భంగా తెలియజేశారు, రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న ఉద్యోగుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె గౌస్, ఏరియా ట్రెజరర్ భీముడు, జి.కే.సి, ఫిట్ కార్యదర్శి గోపు కుమార్ స్వామి, స్టోర్స్ ఫిట్ సెక్రెటరీ కే.నటరాజ్, డి. శ్రీనివాస్, శంభు కృష్ణారావు, కందుల నాగేశ్వరరా వు, లకావత్ వెంకటేశ్వర్లు, బుద్ధారం లక్ష్మయ్య , బానోత్ సురేష్, మద్దర్ల సంపత్ కుమార్ ,ఎలకా లికిత్, ట్రెజరర్ రాజ్ మహమ్మద్, అల్లి రామకృష్ణ ,గవిని నాగరాజు, కాజా మొయినుద్దీన్, , శ్యామల నరేందర్, ఫిట్ కమిటీ మెంబర్, నాయకులు,కార్యకర్తలు, ఉద్యోగులు డిఎల్ఆర్ మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్):** దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. గురువారం ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ మరియు సెక్స్ వర్కర్లకు ఓటు అవగాహన ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి జండా ఊపి ప్రారంభించారు. ఓటు మనకు భారం కాదు బాధ్యత అనే నినాదంతో ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది.ఈ కార్యక్రమంలో వృద్ధులు, దివ్యాంగులు, అంగన్వాడీ టీచర్లు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించిందని చెప్పారు. అందుకు అర్హత ఉన్న వారంతా '12 డి' ఫారం నింపాలని తెలిపారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, బిఎల్వోలు సహకరిస్తారని తెలిపారు. జిల్లా లో ఉన్న ఓటర్లు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన మహిళా సంక్షేమ అధికారి వేల్పుల విజేతను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, వేల్పుల విజేత, టీవీపీఎస్, జి సతీష్, ఎం ప్రవీణ్, ఖాదర్ భాబా, నగేష్, చాంద్ పాషా, రాజయ్య, కాసిం, ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్న బానోత్ పల్లవి ని అభినందించిన

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : ఈనెల 6 నుంచి 9 వ తారీఖు వరకు బీహార్, పట్నా లో , ఎస్జిఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్నటువంటి అండర్-17 జాతీయ క్రీడల్లో పాల్గొనబోతున్న కొత్తగూడెం చిట్టిరామవరం కి చెందిన బానోత్.పల్లవి ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మెడల్స్ తో సత్కారిస్తూ క్రీడాకారిణి అద్దైర్య పడకుండా ధైర్యంగా క్రీడల్లో పాల్గొని తెలంగాణకి కొత్తగూడెం నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని కొని ఆడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎస్జిఎఫ్ సెక్రెటరీ స్టెల్లా క్రీడాకారిణి కి అభినందనలు తెలియాచెసారు ఈ కార్యక్రమం లో చుంచుపల్లి మండల్ కౌన్సిల్ మెంబెర్ మరియు జాతీయ క్రీడాకారుడు ఎండీ. బాబ్జి , కోచ్ డి.మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలి

గిరిజన గుత్తి కోయల గ్రామాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్):** గురువారం చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామపంచాయతీ పరిధిలో గల జగ్గారం, మర్రిగూడెం, పాలవాగు, గడ్డి గుప్ప గ్గుత్తి కోయ గ్రామాలలో తాగునిటీ సమస్య లను తెలుసుకునేదుకు సందర్శించారు. సందర్భంగా కలెక్టర్ జగ్గారం గుత్తి కోయ గ్రామం నందు స్థానిక జగ్గారం పాలవాగు, మర్రిగూడెం, గడ్డి కుప్ప గ్రామాల ప్రజలను త్రాగు సమస్య త్రాగునీరు ఏ విధంగా సేవిస్తున్నారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వారికి అందుతున్నా ఆధార్ కార్డులు,ఓటర్,కార్డులు, రేషన్ కార్డులు మరియు వారి యొక్క పిల్లల విద్య, వైద్యం మరియు గర్భిణీ

స్త్రీల ప్రసవం అందుతున్న సౌకర్యాలను గురించి ప్రజలను అడగగా, తమ పిల్లలు స్థానిక పెనగడప ప్రిన్సెస్ స్కూల్ నందు చదువుతున్నారని, వైద్యం కోసం పెనగడప లోని పీహెచ్సీ ని వెళ్తామని, గర్భిణీ స్త్రీలు కాన్పు కోసం రామవరంలోని మాతా శిశు కేంద్రం హాస్పటల్ కు వెళ్తామని తెలియజేశారు. ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు మా యొక్క ఆరోగ్య సమస్యలను కలెక్టర్ కు తెలియజేశారు. మీకు పెన్షన్ అందుతున్నాయా అని అడగగా కొంతమంది వస్తున్నవని మరి కొంతమంది రావట్లేదు అని తెలుపగా ఆమె అర్హులైన అందరూ ఎన్నికల అనంతరం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మహిళలని డ్వాక్రా గ్రూపులు పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల కొరకు అందరికీ జాబ్ కార్డ్స్ ఉన్నాయా అని అడగగా అందరూ జాబ్ కార్డ్స్ ఉన్నాయని,ఉపాధి హామీ పథకం కూడా వెళు న్నామని తెలిపారు. గిరిజనులు మాకు పోడుగు చేసుకోవటానికి ఉన్నటువంటి భూముల్లో వరి, పత్తి సాగు చేస్తున్నామని చలమల ద్వారా త్రాగునీటి సేవిస్తున్నామని మాకు బోర్లు ఏర్పాటు చేసిన యెడల త్రాగునీటికి ఇబ్బంది ఉందదని కలెక్టర్ కు విన్నవించారు. త్రాగునీటి సమస్యల పరిష్కారణకై అవసరమే చర్యలు అన్నిటిని తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాచందన డిఆర్డిఓ, ఈ ఈ మిషన్ భగీరథ తిరుమలేష్, డి ఈ ఈ మిషన్ భగీరథ శివయ్య, ఎ ఇ ఆర్ డబ్లు ఎస్ పి వసంత,తహసిల్దార్ పానం కృష్ణ, ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్,ఎంపీవో గుంటి సత్యనారాయణ, డిఆర్డిఏ పెన్షన్ విభాగం డిపిఎం, ఏ పీ ఓ రఘుపతి, పంచాయతీ కార్యదర్శి డి హనుమంతు,ఈజిఎస్ ఈసీ, టిఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు ఆశాలు, ఫారెస్ట్ విభాగం అధికారులు,జెకెపి సీసీలు సిబ్బంది, అన్ని రకముల విభాగాలకు సంబంధించిన అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది నాలుగు గ్రామాల గ్రామస్తులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా నియామకాలు చేపట్టింది

(గౌతమ్ న్యూస్): 04-04-24 కొందరు జిల్లా ఎస్పీలు, కలెక్టర్లపై ఇటీవల ఈసీ బదిలీ వేటు వేసింది. ముగ్గురు ఐఏఎస్ లతోపాటు, ఆరుగురు ఐపీఎస్ లను బదిలీ చేసింది. కొత్తగా నియామకాలు చేపట్టింది. ఈ మేరకు ఎన్నికల సంఘం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా నియమితులైన అధికారులు ఈరోజు రాత్రి 8గంటల్లోగా ఛార్జ్ తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

కొత్తగా నియమితులైన ఉన్నతాధికారులు వీరే..

కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ,అనంతపురం కలెక్టర్ వి. వినోద్ కుమార్,తిరుపతి కలెక్టర్ ప్రవీణ్ కుమార్, గుంటూరు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ప్రకాశం ఎస్పీ సుమిత్ సునీల్, పల్నాడు ఎస్పీ బిందు మాధవ్, చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు, అనంతపురం ఎస్పీగా అమిత్ బర్దార్, నెల్లూరు ఎస్పీ ఆరీఫ్ హఫీజ్

మార్కెట్ లో కి ఆయుర్వేద లిక్కర్

మద్యం ప్రియులకు శుభవార్త. మద్యం తాగితే ఆరోగ్యం పాడవుతుందని ఆందోళన పడాల్సిన అవసరం లేకుండా మార్కెట్ లో కి ఆయుర్వేద లిక్కర్ అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ లో బయో లిక్కర్స్ అండ్ డిస్టలరీస్ సంస్థ ఆయుర్వేద మద్యాన్ని రూపొందించింది. ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ బి. శ్రీనివవాస అమర్నాథ్ ఈలిక్కర్ను సృష్టించారు. బయో విస్కీ, బ్రాందీ, వైల్డ్ ఫాక్స్, వోడ్కా ఉత్పత్తులు తెలంగాణ రాష్ట్రంలో విక్రయించనున్నట్లు సంస్థ తెలిపింది.

ఎన్నికల షెడ్యూ నుంచి ఇప్పటివరకు రూ.34 కోట్ల మేర సీజ్ చేసిన ఈసీ

11 కోట్ల నగదు, రూ.7 కోట్ల విలువైన మద్యం సీజ్ చేసిన తనిఖీ బృందాలు. రూ.10 కోట్ల మేర బంగారం, వెండి నగలు సీజ్ చేసిన తనిఖీ బృందాలు. నగదు, మద్యం, వాహనాల సీజ్ తదితర అంశాలపై 3,300 ఎఫ్ఐఆర్‌లు. ఈసీకి సి-విజిల్ యాప్ ద్వారా భారీగా అందుతున్న ఫిర్యాదులు. షెడ్యూల్ విడుదల తర్వాత సి-విజిల్ యాప్ ద్వారా 5,500 ఫిర్యాదులు. ఎన్నికలకు సంబంధించి 3,040 ఫిర్యాదుల పరిష్కారం. కోడ్ ఉల్లంఘిస్తూ ఏర్పాటైన హోర్డింగులు, ఫ్లెక్సీలపై 1600 ఫిర్యాదులు . ఎన్నికల కోడ్ ఉన్నా ప్రచారం చేస్తున్న వ్యవహారాలపై 107 ఫిర్యాదులు . అనుమతి లేకుండా ఎన్నికల ప్రచారంలో వాహనాల వాడకంపై 43 ఫిర్యాదులు. మతపరమైన ప్రచారాలపై 28, నగదు పంపిణీపై 29 ఫిర్యాదులు మద్యం పంపిణీపై 17 ఫిర్యాదులు వచ్చాయి. : సీఈవో ముఖేష్‌కుమార్ మీనా

అవసరం ఉంటేనే బయటకు రండి వడ దెబ్బ తగలకుండా ఉండండి

సోషల్ మీడియా ఇంచార్జి కావిరి అంజన్ రావు.

ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: భగ భగా మండే ఎండలు, ఊపిరాడని ఉక్కపోత బయటికి వెళ్ళాలంటేనే భయపడే ఎండ వేసవి వేడితో సతమతమవుతున్న ప్రజలు అవసరాలకై బయటకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని బయటకు వెళ్ళేటప్పుడు వడ దెబ్బ తగలకుండా ఎక్కువసేపు ఎండలో ఉండవద్దని, తాగు నీటిని వెంట తీసుకెళ్లాలని ,నల్లని దుస్తులు ఒత్తిడిగా ఉండేవాటిని ధరించరాదని గాలి తగిలేలా ఎక్కువగా నీడలో ఉండాలని బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి కన్నాయిగూడెం అంజర్ రావు ప్రజలకు తగు సూచనలు చేశారు. ఏదైనా పనులు ఉంటే ఉదయం సాయంత్రం సమయాల్లో చూసుకోవాలని ఎండ వేడిగాడ్పులు అధికంగా ఉంటాయి కనుక ఎందుకు బయటకి వెళ్ళడం శ్రేయస్కరం కాదని కోరారు. ముఖ్యంగా వృద్ధులు ఎందుకు వెళ్లరాదని శరీరాన్ని కూల్ గా ఉంచడానికి కొన్ని చర్యలు తీసుకోవాలి. వడదెబ్బకు గురవకుండా చూసుకోవాలి. ఉద్యోగరీత్యా లేదా అత్యవసర నిమిత్తం బయటికి వెళ్ళాల్సి వస్తే తలకి టోపీ పెట్టుకోవాలి. గొడుగు పట్టుకోవాలని మంచినీరు ఎప్పుడూ మనతోనే ఉండాలి. సాధ్యమైనంత త్వరగా బయట పనులు ముగించాలి. అరగంట కొసరి మంచినీళ్ళు తాగుతూ ఉండాలి. నిమ్మరసం, దోసకాయ, మింట్, మజ్జిగ, పెరుగు, కొబ్బరి నీరు, ఖర్బూజ వంటి చల్లదనాన్నిచ్చే ఆహారం ఎక్కువగా తీసుకుంటుండాలి. ఆవకాయలకి ఐస్క్రీమ్ లకి దూరంగా ఉండాలి వేసవికాలం లో. మంచి పోషక విలువలున్న రాగి పొదరు చల్లని మజ్జిగలో కొంచెం నిమ్మరసం,మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని కోరారు.

జిల్లా లో శిశు మరణాలు అరికట్టాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధ్యక్షతన శిశు మరణాల సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో జరిగిన 0-5 సంవత్సరముల లోపు శిశు మరణాల వివరాలు అడిగి తెలుసుకుని వాటి నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో శిశు మరణాల నివారణకు వైద్య అధికారులు, గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ప్రజలకు అవగాహన కల్పించాలని, చిన్నపిల్లలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రులలో అన్ని రకాల ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉంచాలని, చిన్నారుల మరణాలు జరగకుండా వైద్యం అందించాలని వైద్య విధాన పరిషత్, ఎం సి హెచ్ రామవరం వైద్యాధికారులను ఆదేశించారు. తదుపరి శిశు మరణాల సమీక్ష సమావేశానికి జిల్లాలోని వైద్య అధికారులందరూ హాజరుకావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుకృత, డి ఐ ఓ డాక్టర్ బాలాజీనాయక్,కొత్తగూడెం సర్వజన ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ నరసింహారావు, ఆర్ఎం ఓ లు డాక్టర్ వీరబాబు, డాక్టర్ పుష్పలత భద్రాచలం మరియు పాల్వంచ ఆసుపత్రుల, సూపర్డెంట్లు పిహెచ్సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడి కూతురి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే. కోరం కనకయ్య



బయ్యారం**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోని కొత్త పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడైన భార్మావత్ రమేష్ కూతురు వివాహానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు,ఈ వివాహ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ పెద్దలు నాయకులు పాల్గొన్నారు...

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలం 9వ మైలు తండ గ్రామానికి చెందిన తేజావత్ నామ జయసుధ ల కుమార్తె, దాసు తండ గ్రామపంచాయతీలోని లచ్చ తండ కు చెందిన భాను కృష్ణ కౌసల్య కుమారుడు పవన్ ల వివాహానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ వివాహ వేడుక

మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హుస్సేన్ నాయక్ కుమార్తె వివహనికి హాజరై నూతన వధూవరులను తులసి అశోక్ నాయక్ లను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్. ఈ వివాహ వేడుకలో నూతన వధువరులను ఆశీర్వదించిన జిల్లా నాయకులు, మండల నాయకులు, భూక్యా సీతారామ్ నాయక్, గ్రామ నాయకులు, యువ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ లోనే ప్రసవం చేసిన ఆపద్బాంధవు

ఏటూరునాగారం(తాడ్వాయి)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: తాడ్వాయి మండలం సింగారం గ్రామానికి చెందిన ఏర్నేని శారద 23 సంవత్సరాలు పురిటి నొప్పులతో బాధపడుతున్నంగా 108కి సమాచారం అందించగా హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని రెండో కాన్పు పరిస్థితిని గమనించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ములుగు జిల్లా ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మచ్చాపూర్ గ్రామం చేరుకోగానే పుటినొప్పులు అధికం అవ్వడానికి గమనించిన 108 ఈఎంటి శివలింగం ప్రసాద్ చానా చెకింగ్ గా వ్యవహరించి రెండవ కాన్పుకి సుఖ ప్రసాదం చేయగా ఆరోగ్యవంతమైన ఆడబిడ్డ జన్మించింది అనంతరం తల్లి బిడ్డలకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ములుగు జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి జరిగిన విషయాన్ని ప్రసూతి వైద్యురాలికి వివరించి ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది ఈ ఘటనలో 108 సిబ్బంది ఈఎంపీ శివలింగ ప్రసాద్ పైలట్ కరుణాకర్ మరియు గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ఉన్నారు. పుట్టినప్పులతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీకి సుఖ ప్రసాదం చేసిన 108 సిబ్బందికి గర్భిణీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తావా

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

(గౌతమ్ న్యూస్): గురువారం రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుర్రల లింగయ్య ఆధ్వర్యంలో 35 మందితో కలిసి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నేతృత్వంలో జాతీయ మాల మహానాడు - రాష్ట్ర కమిటీ ద్వారా 2024 ఏప్రిల్ 2 వ తేది నుండి 8 వ తేది వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్రలో భాగంగా యాత్ర గురువారం రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా నెహ్రూ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్నా పార్టీలను, రాజ్యాంగాన్ని మార్చి మనువాదంతో పాలించాలని చూసే పార్టీలను ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఈ రక్షణ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం, రాజ్యాంగాన్ని రాజ్యాంగ పీఠికను మార్చాలని చూస్తున్న వారి పిటలనే లేకుండా చేస్తాం అని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు గుగ్గిల పీరయ్య (ఎమ్ఆర్పిఎస్), దొడ్డ రాముర్తి (కేవీపీస్) మద్దతు పలికారు. జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపి ఎన్నికల డోర్నకల్ కోఆర్డినేటర్ గా జూలకంటి సీతారాం రెడ్డి

బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పార్లమెంటులో డోర్నకల్ అసెంబ్లీ నియోజక వర్గం కు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా బయ్యారం మండలానికి చెందిన ఆ పార్టీ జిల్లా నాయకుడు, బయ్యారం మండలం రైతు సహకార సంఘం డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి ని రాష్ట్ర పిసిసి నాయకులు గురువారం నియమించారు .ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు వారి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముసలయ్య, టౌన్ అధ్యక్షుడు శ్రీ నివాస్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మూల మధుకర్ రెడ్డి, జిల్లా నాయకులు వీరారెడ్డి,వెంకటపతి,ఇతర నాయకులు ప్రభాకర్ రెడ్డి,సోమేష్, రాకేష్, రవి నాయక్, పగడాల శ్రీనివాస్, సంపత్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యలకు హాజరైన పిఎసిఎస్ చెర్మన్ మూల మధుకర్ రెడ్డి

బయ్యారం(గౌతమ్ న్యూస్): బయ్యారం మండలం లోనీ లక్ష్మి నర్సిహపురం గ్రామానికి చెందిన కాడా బోయిన వెంకన్న కుమార్తె వివాహం అమనగల్ లో జరగ్గా హాజరయ్యారు, అదేవిదంగా లక్ష్మినరసింహ పురం బోధగుట్ట చెందిన మొగిలి చర్ల వెంకట్ నారాయణ



కుమార్తె వివాహం మహబూబాబాద్ లొ జరగ్గా అక్కడ ఆశీస్సులు అందించారు,లక్ష్మి నర్సింహా పురం చెందిన బూర్గడ్ల యల్లయ్య కుమారుని వివాహం ఎస్ సి కాలని లొ జరుగగా, అదేవిదంగా నర్సాతండా జీపీ నాగారం తండా కీర్తి శేషులు బుఖ్య రవి కుమార్తె.అజ్మీరా శ్రీను కుమార్తె వివాహాలకు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వాదించిన మూల మధుకర్ రెడ్డి వారి మిత్రబృందం పాల్గొన్నారు, ఉప్పల్ పాడు తండా కు చెందిన బానోత్ బిచ్చ దశ దిన కర్మ లకు హాజరు కావడం జరిగింది..

మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

గార్ల(గౌతమ్ న్యూస్): గార్ల మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నెహ్రూ కూడలిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రహదారి ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ చలివేంద్రంలో మూడు చల్లని కుండలు ఏర్పాటు చేశారు. చలివేంద్రంలో నీటిని పంపిణీ చేయడానికి వ్యక్తిని నియమించారు, ఈ చలివేంద్రం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందిఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పిరమర్తి దాసు పాల్గొన్నారు.

కెమికల్ కంపెనీ వల్ల చందాపూర్ గ్రామానికి వచ్చిన పరిస్థితి మా ఉసిరికపల్లి గ్రామానికి రావద్దు... అశోక్ సాదుల

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో "ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్" అనే కెమికల్ పరిశ్రమను నిర్మించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల తెలియజేశారు. అనంతరం అశోక్ గారు మాట్లాడుతూ ఈ కంపెనీకి సంబంధించి గ్రామ పంచాయతీ నుంచి మరియు హెచ్ఎండిఏ నుంచి ఎలాంటి అనుమతులు రాకుండానే అధికారుల మద్దతుతోని ఈ కంపెనీని యదేచ్ఛగా నిర్మించడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి మేము గతంలో కలెక్టర్ గారికి, హెచ్ఎండిఏ అధికారులకు, కాలుష్య నియంత్రణ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎవరు కూడా ఈ కంపెనీ పై చర్యలు తీసుకోవడం లేదు. ఇలా సరైన అనుమతులు లేని కంపెనీలు నడపడం వల్ల నిన్న హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామంలో ఎస్ బి ఆర్గానిక్ పరిశ్రమలో రియాక్టర్స్ పేలి అగ్నిప్రమాదం సంభవించడం జరిగింది. దాదాపుగా ఈ అగ్ని ఆ కంపెనీ నుండి సుమారుగా ఐదు కిలోమీటర్ల దూరం వరకు ఎగసి పడింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అలాగే 50 మందికి పైగా గాయపడడం జరిగింది. ఈ చందాపూర్ గ్రామానికి వచ్చిన పరిస్థితి మా గ్రామానికి రావద్దు అని మేము అధికారులను, కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కెమికల్ ఫ్యాక్టరీకి మా ఉసిరికపల్లి గ్రామానికి మధ్య దూరం దాదాపుగా అర కిలోమీటర్ కంటే తక్కువ అంటే 300 మీటర్ల వరకు ఉంటుంది. ఈ ఫెర్మాకు బయో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా ఆర్గానిక్ కు సంబంధించినదే రేపు రేపు ఈ ఎస్ బి కంపెనీ ఎలాగైతే పేలి అగ్ని ప్రమాదం సంభవించిందో రాబోయే రోజుల్లో మా గ్రామంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఉన్నాయి. ఈ కంపెనీ నుండి వెలువడే కెమికల్స్ వల్ల గాలి కాలుష్యం, నీటి కాలుష్యం, పర్యావరణ కాలుష్యం అవుతుంది. చుట్టూ పచ్చని పంట పొలాలు పక్కనే గ్రామం అందులోని ప్రజలు, పశువులు అనారోగ్యం బారిన పడే అవకాశాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఈ యొక్క కంపెనీ నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని అధికారులకు కంపెనీ యజమాన్యానికి తెలియజేస్తున్నాము లేదంటే గ్రామ ప్రజలందరం ఏకమై కంపెనీ ఎదుట మహా ధర్నాకు దిగుతామని తెలియజేశారు.

వరంగల్- ఖమ్మం-నల్గొండ శాసనమండలి కి జరగనున్న ఎన్నికలకు తుది ఓటర్ జాబితాను విడుదల చేసిన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్- ఖమ్మం-నల్లగొండ శాసనమండలికి జరగనున్న పట్టభద్రుల ఎన్నికలకు తుది ఓటర్ జాబితాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 39897 ఓటు హక్కు నమోదు చేసుకున్నారు అని తెలిపారు. అందులో పురుషులు 22485, స్త్రీలు 17412 గా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో 29 ప్రదేశాలలో 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్సీ నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్ తేదీ వరకు అర్హులైన గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదుకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

నూతన వధూవరులు శ్రీనివాస్ చారి - రమ్యశ్రీ లను.... ఆశీర్వదించిన ప్రజా ప్రతినిధులు....



మెదక్ (గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పోతురాజు పల్లి కమాన్ వాస్తవ్యులు సీనియర్ నాయకులు సుగునాల నారాయణచారి సులోచన కుమారుడు శ్రీనివాస్ చారి తో రమ్యశ్రీ (భవాని) లతో జరిగిన వివాహ మహోత్సవ వేడుకకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ , సీనియర్ నాయకులు జగ్గన్నగారి దామోదర్ రెడ్డి,ఐలయ్యయాదవ్,న్యాయవాదులు శ్రీనివాస్ గారు, అశోక్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత దేవాలయానికి 2000 రూపాయలు సహాయం అందించిన భూక్య విమల వాల నాయక్

నెక్కొండ మండల్ (గౌతమ్ న్యూస్): నెక్కొండ మండలం లోని టేకులకుంట తండా గ్రామానికి చెందిన భూక్య విమల వాల నాయక్ దంపతుల కూతురు శ్యామల పెండ్లి 04 ఏప్రిల్ 2024 గురువారం రోజున జరగనుంది. ఈ సందర్భంగా టేకుల తండా గ్రామంలో ఉన్న దుర్గామాతకు దేవాలయము అమ్మవారికి కానుకగా పట్టు చీర, 2000 రూపాయలను దుర్గామాత దేవాలయము కమిటీ చైర్మన్ మాలోతు బాలాజీ నాయక్ కు అందించారు. ఈ సందర్భంగా నవ వధువు కాబోతున్న శ్యామల దంపతులు మరియు విమల వాల నాయక్ కుటుంబానికి దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆశీర్వదించారు.

బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపి అభ్యర్థి సీతారాం నాయక్...



నర్సంపేట(గౌతమ్ న్యూస్): బిజెపి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ గారు అన్నారు.గురువారం నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నరావుపేట మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.మొదటి సారిగా మండలానికి వచ్చిన సీతారాం నాయక్ గారికి బిజెపి శ్రేణులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అహర్నిశలు నా గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యకర్తలను నన్ను నమ్ముకున్న అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్టీ శ్రేణులను కలుపుకొని ముందుకు వెళ్ళి ఘనమైన విజయాన్ని సాధిస్తామని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం నుండి బీజేపీకి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోనీ ముందుకు వెళ్లాలని నాయకులను కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు, ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు గారు,మండల ముఖ్య నాయకులు మల్లన్న గారు,శేఖర్ గారు, రంజిత్ గారి, రవీందర్ గారు తదితరులు పాల్గొన్నారు.....

ఉపాధ్యాయుడుగా,సామాజిక సేవకుడిగా బాలు నాయక్

టేకులపల్లి, (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలోని బంగారం ఏహెచ్ఎస్ స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరుపొంది. అంతేకాకుండా సామాజిక సేవ చేస్తూ మనసున్న మనిషిగా పేరు తెచ్చుకుంటున్నారు. కారుకొండ రామవరం క్రాస్ రోడ్ వద్ద రోడ్డుపై పడి ఉన్న ఇసుక వల్ల వాహనదారులు ప్రమాదానికి గురయ్య అవకాశ ఉండడంతో సామాజిక వేత్త, ఉపాధ్యాయుడు బాలు నాయక్ స్వయంగా చీపిరి తీసుకొని రోడ్డుపై ఇసుకను తొలగించారు. వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదాన్ని ముందే గమనించి రోడ్డుపై ఉన్న ఇసుకను తొలగించినందుకు ప్రయాణికులు స్థానిక ఎలక్షన్ చెక్ పోస్ట్ సిబ్బంది అభినందించారు.

మున్సిపాలిటీలో వెలగని వీధి లైట్లు

తిరుమలగిరి (గౌతమ్ న్యూస్): సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ లోని 14 వ వార్డులో గత నెల రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదని ప్రజలు వాపోతున్నారు. మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసిన గాని వారు పట్టించుకోకపోవడం గమనార్హం. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు కానీ పన్నులు మాత్రం సకాలంలో వసూలు చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. చీకట్లో నడవడానికి చాలా ఇబ్బందిగా ఉన్నదని, ఇకనైనా అధికారులు స్పందించి లైట్లను మరమ్మతు చేయాలని స్థానికులు కోరుచున్నారు

అమ్మాయి కనబడలేదు

కొండాపూర్ (గౌతమ్ న్యూస్): కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ చింతల్ సమీపం లోగల తాహెర్ ఫంక్షన్ హాల్ లో నివాసం వుండే రాథోడ్ మౌనిక తండ్రి చందర్, వయస్సు 15 సంవత్సరాలు, గ్రామం మహిసెల్లి తాండ నాగల్గిగ్గ మండలం అమ్మాయి, తేదీ 26.03. 2024. రోజు ఉదయం 7 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయినది, ఆమె గురించి చుట్టుప్రక్కల వెతికిన కూడా ఎలాంటి ఆచూకీ లభించలేదు. గతం లో కూడా ఇలాగే రెండు సార్లు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చింది. మౌనిక తల్లి అయిన రాథోడ్ శాంత భర్త మోసిన్ ఖాన్ ఇచ్చిన దరఖాస్తుపై మేరకు కొండాపూర్ ఎస్సై హరిశంకర్ గారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామన్నారు.

ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 57వ పేదింటి అమ్మాయి వివాహం

మెట్టుపల్లి(గౌతమ్ న్యూస్): నిరుపేద కుటుంబం అని టిడబ్ల్యుసిటి సమాచారం తెలుపగ ట్రస్ట్ వారు మేము ఉన్నాం అని భరోసా ఇచ్చి వారి ఊరు మామడ మండలంలోని దిమ్మడుర్థి గ్రామంలో నివసిస్తున్న పొద్దేటి నీలిమ డి/ఓ లింగం వాళ్ళు నిరుపేద కుటుంబం తెలుపగా ట్రస్ట్ వారు వెళ్లి వివరాలు తెలుసుకొని పెళ్లికి కావలసిన పుస్తె మట్టెలు, పెళ్లికి కావలసిన పట్టు చీర,120 మందికి సరిపడా భోజనం సరుకులు అందించడం జరిగింది

కళ్ళు,మధ్యానికి బానిసై వాటర్ ట్యాంక్ పై నుండి దూకిన వ్యక్తి

సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపు మృతి.



కొండాపూర్ (గౌతమ్ న్యూస్): మండల పరిధిలోని మాచేపల్లి గ్రామ పరిధిలో గల సీతారాం కుంటకు చెందిన రాత్ల ప్రభు తండ్రి మీట్యా నాయక్, వయస్సు 35 సంవత్సరాలు గత నాలుగు నెలల క్రితం రోడ్డుప్రమాదంలో గాయాలు అయ్యి కోలుకున్నాడు. అప్పటి నుండి మానసిక పరిస్థితి సరిగా లేకా, అక్కడిక్కడ వెళ్ళితే కుటుంబస్తులు వెతికి తీసుకొచ్చేవారు. తర్వాత కళ్ళు మరియు మధ్యానికి అలవాటుపడినాడు. అయితే తేదీ 03-04-2024 రోజు రాత్రి 7.30 గంటల సమయంలో వాళ్ల గ్రామ సమీపంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఎక్కి కిందికి దూకగా గాయాలు అయినాయి. అతన్ని వెంబడిస్తూ వెళ్లిన అతని కొడుకు బద్రీనాథ్ చూసి కుటుంబస్తులకు సమాచారం ఇవ్వగా, అతన్ని సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్ళేసరికి చనిపోయినాడు. మృతుని భార్య శోభా ఇచ్చిన దరఖాస్తుపై కొండాపూర్ ఎస్. ఐ హరి శంకర్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామన్నారు.

ఏటీఎఫ్ -97 (అసోసియేషన్ ఆఫ్ టెన్త్ ఫ్రెండ్స్ తరుపున స్నేహితుని కూతురి పెళ్లికి ఆర్థిక సహాయం 45.616 ఇవ్వడం జరిగింది

నర్సంపేట (గౌతమ్ న్యూస్): నర్సంపేట జెడ్పీఎస్ఎస్ బాయ్స్ హై స్కూల్ ఎస్ఎస్సి బ్యాచ్1996- 97 విద్యార్థులు ... తమతో చదువుకున్న.. ముత్తోజీపేట గ్రామానికి చెందిన కర్రే సాంబయ్య..3 సం.. క్రితం చనిపోవడం తో తండ్రిని కోల్పోయిన అమ్మాయి వివాహానికి... మా వంతు సహాయం గా (%బాఖీ%-97) తరుపున .రూ,45,616/- పెళ్లి కూతురికి ఈ రోజు నగదు అందచేయడం జరిగింది

నూతన వధూవరులను ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి

నెక్కొండ మండల్ (గౌతమ్ న్యూస్): నెక్కొండ మండల మహేశ్వరి గార్డెన్ లో టేకులకుంట తండాకు చెందిన భూక్య వాలా ,విమల కూతురు శ్యామల, రమేష్ వివాహ వేడుకల పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించండి నర్సంపేట నియోజకవర్గ టిపిపిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి లి లితః కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, రావుల మైపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా.అధ్యక్షులు బోడ శ్రీకాంత్ నాయక్ యూత్ నాయకుడు తేజావత్ వంశీ . జాటోత్ అనిల్ నాయక్. మాలోత్ బాలాజీ. దేవేందర్. మరియు నాయకులు పాల్గొన్నారు

వివాహ శుభకార్యాలకు హాజరైన

సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బైరు వినోద-రాజకుమార్ ల కూతురు వివాహం కేసముద్రంలోని హరిహర గార్డెన్ లో పెళ్లి కుమార్తె పల్లవి (రాజేశ్వరి)-నరేష్ మరియు పోగుల రాజేశ్వరి శ్రీనివాస్ కూతురు పోగుల శ్రావ్య వెడ్స్ ఉదయ్ కుమార్ వధూవరులను అదేవిధంగా కేసముద్రం స్టేషన్ లక్ష్మి సాయి గార్డెన్ లో సింగిరెడ్డి లక్ష్మీ-నాగేష్ ల కూతురు ప్రవళిక నాగరాజుల వివాహం జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకలకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను నూతన వస్త్రాలను బహుకరించి అక్షింతలు వేసి వధూవరులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,రాజా, వీరేందర్, కొండేటి కళాధర్, శీలం మహేష్, ఓలం శ్రీనివాస్, కర్ణాకర్, పరాంకుశం శ్రీహరి, అడప సత్యనారాయణ, యాస వెంకట్ రెడ్డి, శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట ఎస్సై దేవుని రూపంలో

వచ్చిన నిజమైన దేవుడు గూడ అరుణ్

బాలుడిని తల్లి తండ్రులకు అప్పగించిన చెన్నారావుపేట ఎస్సై

నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** చెన్నారావుపేట మండల లో సిద్ధార్థ హై స్కూల్ హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న విద్యార్థి చదవడం ఇష్టం లేక గణేష్ అని బాలుడు స్కూల్ నుండి వేళ్ళు పోవడం జరిగింది. నెక్కొండ రైల్వే స్టేషన్లో ట్రైన్ ఎక్కగా ట్రైన్ ఎటు వెళ్తుందో తెలియని పరిస్థితుల్లో అదే ట్రైన్ తిరుపతికి వెళ్లడం జరిగింది మళ్లీ అదే ట్రైన్ లో హైదరాబాద్ కి వచ్చాడు బస్ స్టాండ్ లలో ఉంటూ హైదరాబాద్ లో తన తల్లి తండ్రులు పని చేసే చోటు కి పొగ తాను వెళ్ళిన సమయం మరియు బస్ స్టాండ్ లలో ఉన్న సీసీ కెమెరా ల ఆధారంగా బాలుడు ఆచూకీ కనుక్కోవడం జరిగింది.

ప్రైవేట్ పాఠశాలల ఎదుట ఏబీవీపీ ధర్నా

మెట్పల్లి(**గౌతమ్ న్యూస్):** పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా విజ్ డమ్ స్కూల్ ప్రైవేట్ పాఠశాల్లో 9 వ తరగతి విద్యార్థులకు ఒంటి పూట బడులు నిర్వహించకుండా, ముందస్తుగా 10 వ తరగతి క్లాసులు ప్రారంభించి విద్యార్థులను వేధి స్తున్నారు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఓత్తిడికీ గురి చేస్తున్నారు. విద్యార్థులను ఇబ్బందులకి గురి చేస్తున్న పాఠశాలల ఎదుట ఏబీవీపీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మెట్ పల్లి నగర కార్యదర్శి కాసిపాక అరవింద్ మాట్లాడుతూ ఇటువంటి పాఠశాలలు మెట్ పల్లి వ్యాప్తంగా ఎన్నో ఉన్నప్పటికీ ఎంఈఓ గారు ఎందుకూ స్పందించట్లేదు అని ప్రశ్నించారు, ఎందుకు విద్యాధికారులకి ప్రైవేట్ పాఠశాలలు అంటే అంత ప్రేమ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శిలు అభివెంకట్, మారుతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో

294వ రోజు అన్నదాన కార్యక్రమం

వరంగల్ **(గౌతమ్ న్యూస్):** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ ప్రాంతానికి చెందిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ దయాకర్ - లావణ్య దంపతుల కూతురు లితిక్షా పుట్టినరోజు సందర్భంగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ దయాకర్ - లావణ్య దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్ , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 294వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ దయాకర్ - లావణ్య , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యురాలిగా సోనియాగాంధీ ప్రమాణస్వీకారం

న్యూ ఢిల్లీ **(గౌతమ్ న్యూస్):** రాజ్యసభ సభ్యురాలిగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ గురువారం ప్రమాణస్వీ కారం చేశారు. సోనియా గాంధీతో రాజ్య సభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రమాణస్వీకారం చేయిం చారు. సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ,ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపై కేంద్రాన్ని ప్రశ్నించిన హైకోర్టు

- సీఎం జగన్ లేఖపై ఏం చేశారు: హైకోర్టు
- ముఖ్యమంత్రి లేఖను గౌరవించాల్సిందే
- సీఎం లేఖ రాస్తే స్పందించకపోవడం సరికాదు
- స్పందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది
- సీఎం లేఖను పక్కనపెట్టి నిద్రపోవడానికి వీల్లేదు
- మీ కౌంటర్‌లో ఎక్కడా సీఎం లేఖ ప్రస్తావన లేదేం
- ఆ లేఖ విషయంలో ఏం చేశారో స్పష్టంగా చెప్పండి
- భూముల విక్రయంపై పూర్తి వివరాలతో అఫిడవిట్ వేయండి
- అసలు ఏ చట్టం కింద ప్రైవేటీకరణ చేస్తున్నారు
- ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించారా
- అసలు విశాఖ ఉక్కు చరిత్ర తెలుసా అంటూ ధర్మాసనం ప్రశ్నల వర్షం
- మా సొంత డబ్బుతో కొన్న 25 ఎకరాలనే విక్రయిస్తామన్న 'ఆర్ఐఎన్ఎల్'

అమరావతి: విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు బదులుగా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కోరుతూ సీఎం వైఎస్ జగన్ రాసిన లేఖపై ఏం చర్యలు తీసుకున్నారో తెలియచేయాలని హైకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ముఖ్యమంత్రి లేఖ రాస్తే ఇప్పటివరకు స్పందించకపోవడం ఎంత మాత్రం సరికాదంది. ముఖ్యమంత్రి రాసిన లేఖపై స్పందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని తేల్చి చెప్పింది. సీఎం లేఖ రాస్తే దానిని పక్కన పెట్టి నిద్రపోవడానికి వీల్లేదని, సీఎం లేఖను గౌరవించాలని తేల్చి చెప్పింది. ఉక్కు కార్మాగారం ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం దాఖలు చేసిన కౌంటర్‌లో ఎక్కడా ముఖ్యమంత్రి రాసిన లేఖ గురించి, దానిపై తీసుకున్న చర్యల గురించి కేంద్రం ప్రస్తావించలేదని ఆక్షేపించింది. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం వివిధ వర్గాలు ఇచ్చిన భూమిని విక్రయించే విషయంలో పూర్తి వివరాలను అఫిడవిట్ రూపంలో తమ ముందుంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అసలు ఏ చట్టం కింద విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తున్నారు? ప్రైవేటీకరణకు అనుమతించే చట్టం ఏదైనా ఉందా? ప్రైవేటీకరణకు ముందు ఆ కర్మాగారం ఉద్యోగులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఇతర లబ్దిదారులను సంప్రదించారా? ఈ విషయాలన్నింటిపై మీ వైఖరి ఏమిటో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మరోవైపు విశాఖ ఉక్కు కార్మాగారం కొనసాగేందుకు అవసరమైన నిధులను విదేశాల నుంచి తెస్తానని, ఇందుకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేటరీ యాక్ట్ కింద ప్రత్యేక ఖాతా తెరిచేందుకు అనుమతించాలన్న ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వినతి విషయంలో ఏం చర్యలు తీసుకున్నారో కూడా తెలియచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ న్యాపతి విజయ్ ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.



ప్రైవేటీకరణపై పలు వ్యాజ్యాలు...

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌తో పాటు సువర్ణరాజు తదితరులు వేర్వేరుగా 'పిల్స్' దాఖలు చేశారు. రేషన్‌కార్డుదారులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలిచ్చేలా ఆదేశాలివ్వాలంటూ కూడా పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలన్నింటిపై జస్టిస్ శేషసాయి ధర్మాసనం తాజాగా మరోసారి విచారణ జరిపింది.

సీఎం లేఖ గురించి కేంద్రం ఏమీ చెప్పడం లేదు...

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాను ఆమరణ నిరాహార దీక్ష చేశానని తొలుత కేఏ పాల్ వాదనలు వినిపించారు. కేంద్ర మంత్రి విశాఖకు వచ్చి తనను కలిశారన్నారు. కేంద్రం అనుమతిస్తే తాను ఇక్కడే కూర్చొని రూ.8 వేల కోట్ల నిధులను రప్పించి ఏ ఖాతాలో కావాలంటే అందులో జమ చేయిస్తానని చెప్పారు. లేని పక్షంలో ఏ శిక్షకైనా తాను సిద్ధమేనన్నారు. 45 ఏళ్లలో ఉక్కు కర్మాగారం పన్నుల కింద రూ.54 వేల కోట్లు చెల్లించిందని తెలిపారు. మరో పిటిషనర్ తరఫు న్యాయవాది యలమంజుల బాలాజీ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిందన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను సూచించిందా? అని ప్రశ్నించగా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని, ఆ లేఖ సంగతి ఏమిటో కేంద్రం చెప్పడం లేదని నివేదించారు.

మేం కొన్న 25 ఎకరాలనే అమ్ముతున్నాం

ధర్మాసనం ఈ సమయంలో జోక్యం చేసుకుని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) తరఫు న్యాయవాదిని వివరణ కోరింది. ప్రైవేటీకరణ నిజమేనా భూములు అమ్ముతున్న మాట వాస్తవమేనా అని ప్రశ్నించింది. ఉక్కు కర్మాగారంలో పెట్టుబడుల ఉపసంహరణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వ్యవహారమని ఆర్ఐఎన్ఎల్ తరఫు న్యాయవాది సన్నపురెడ్డి వివేక్ చంద్రశేఖర్ నివేదించారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం సేకరించిన భూముల్లో వేటినీ అమ్మడం లేదన్నారు. ఆర్ఐఎన్ఎల్ తన సొంత నిధులతో కొనుగోలు చేసిన 25 ఎకరాలను మాత్రమే విక్రయించనున్నట్లు తెలిపారు. దీంతో ధర్మాసనం వివేక్ చెప్పిన వివరాలను రికార్డ్ చేసింది. మరో న్యాయవాది వై.కోటేశ్వరరావు వాదనలు వినిపిస్తూ భూముల అమ్మకాన్ని అడ్డుకోవాలని కోరుతూ అనుబంధ పిటిషన్ దాఖలు చేశామని, యథాతథస్థితి కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు.

విశాఖ ఉక్కు చరిత్ర తెలుసా..

ఆ 25 ఎకరాలు కాకుండా సేకరించిన మిగిలిన భూముల సంగతి ఏమిటి? ఆ భూముల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటి అసలు విశాఖ ఉక్కు కర్మాగారం చరిత్ర తెలుసా ఎన్ని ఉక్కు కర్మాగారాల్లో పెట్టుబడుల ఉపసంహరణకు నిర్ణయం తీసుకున్నారు? ఎన్ని ఆచరణలోకి వచ్చాయి అంటూ కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిపై హైకోర్టు ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సీవీఆర్ రుద్రప్రసాద్ స్పందిస్తూ భూముల అమ్మకం విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిపాదన లేదన్నారు. పిటిషనర్లది ఆందోళన మాత్రమేనన్నారు. ఏం చేసినా పారదర్శకంగా చేస్తామని, పత్రికా ప్రకటన ఇస్తామని చెప్పారు. దీంతో అన్ని వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం సూచించగా మూడు వారాల్లో అందచేస్తామని రుద్ర నివేదించారు. నిధులు తెచ్చే విషయంలో ఏమైనా వినపతిత్రం ఇచ్చారా అని ధర్మాసనం ప్రశ్నించగా మార్చిలో అందచేసినట్లు కేఏ పాల్ పేర్కొన్నారు. ఆ వినతిపై ఏ చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తూ తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

అక్రమ మద్యం, నగదు, డ్రగ్స్, ఉచితాలపై నిఘాపెట్టి నియంత్రించండి

ప్రతి ఓటరు తన ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

అన్ని పార్టీలకు సమాన అవకాశాలివ్వాలి

సీఎస్‌లు, డీజీపీలు, కేంద్ర ఏజెన్సీలతో కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్

ఏపీ సీఎస్, డీజీపీ, అధికారుల హాజరు

అమరావతి: ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుత, హింసారహిత ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించింది. ఇందుకోసం గట్టి చర్యలు తీసుకోవాలని రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలు, కేంద్రపాలిత ప్రాంతాల అధికారులు, కేంద్ర ఏజెన్సీ అధికారులను ఆదేశించింది. ఓటర్లు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలు ఉండాలని సూచించింది. ఎన్నికల తనిఖీల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అన్ని పార్టీలకు వివిధ అంశాల్లో సమాన అవకాశాలు ఇవ్వాలని సూచించింది. సాధారణ ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, కమిషనర్లు జ్ఞానేష్‌కుమార్, సుఖ్‌బీర్‌సింగ్ సంధు రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలు, కేంద్ర ఏజెన్సీ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లోక్‌సభతో పాటు వివిధ రాష్ట్రాల శాసనసభలకు జరగనున్న ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైనవారందరూ సమన్వయంతో చర్యలు తీసుకోవడంపై దిశానిర్దేశం చేశారు. మద్యం, నగదు, మత్తుపదార్థాలు, ఆయుధాల అక్రమ రవాణా, తాయిలాల పంపిణీపై కఠినమైన నిఘా ఉంచాలని ఆదేశించారు. భద్రతా దళాల తరలింపు, సున్నిత ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలు, రాష్ట్రాల సరిహద్దుల్లో చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలిచ్చారు. పోలింగ్ రోజున అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్ని మూసేయాలని సూచించారు. నేరస్తులు, సంఘవిద్రోహ శక్తులపై నిఘా ఉంచాలని చెప్పారు. లైసెన్స్‌డ్ ఆయుధాలను సకాలంలో డిపాజిట్ చేయించుకోవాలని, నాన్‌బెయిలబుల్ వారెంట్లను వెంటనే అమలు చేయాలని సూచించారు. ముప్పు ఎదుర్కొంటున్న నేతలు, అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని నిర్దేశించారు. వ్యయ పర్యవేక్షణ కట్టుదిట్టంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ ఎక్కడా రీ పోలింగ్‌కు అవకాశం లేని విధంగా ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు (సైలెంట్ పీరియడ్) ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు, మద్యం వంటి తాయిలాల పంపిణీకి ప్రయత్నాలు జరుగుతాయని, వాటిని సమర్థంగా అడ్డుకోవాలని చెప్పారు.



కట్టుదిట్టంగా కోడ్ అమలు: సీఎస్ జవహర్‌రెడ్డి

ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు రూ.258 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో 150 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 132 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు, 632 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు.

పటిష్ట భద్రత: డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సరిహద్దు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి మావోయిస్టుల సమస్య ఉండే 91 పోలింగ్ కేంద్రాలను గుర్తించి కట్టుదిట్టమైన భద్రతాచర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల మహారాష్ట్రకు పంపిన 10 కంపెనీల పోలీసు బలగాలను తిప్పి పంపడమేగాక అదనపు బలగాలను పంపాలని ఆయన కోరారు. ఏపీసీఈవో ముఖేశ్‌కుమార్ మీనా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు నీరబ్‌కుమార్‌ప్రసాద్, రజత్‌భార్గవ, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్త, అదనపు డీజీపీ బాగ్చి, పన్నుల చీఫ్ కమిషనర్ గిరిజాశంకర్, ఎక్సైజ్ కమిషనర్ వివేక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తైవాన్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు..

హ్యులిన్ : తైవాన్‌లో గురువారం కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారికోసం సహాయక బృందం గాలింపు చర్యలు చేపడుతున్నాయి. సుమారు 150 మంది ఆచూకీ తెలియరాలేదని నేషనల్ ఫైర్ ఏజన్సీ తెలిపింది. సుమారు రెండు డజన్లకు పైగా పర్యాటకులు, మరికొంత మంది పార్కులో చిక్కుకు పోయారని అన్నారు. రాక్ కారీలో మరో 64 మంది కార్మికులు ఉన్నట్లు ఆరోగ్య, సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. రాళ్లు పడి రోడ్లు దెబ్బతినడంతో మరో క్వారీలోని ఆరుగురు కార్మికులను విమానంలో తరలించినట్లు వెల్లడించింది. యూనివర్శిటీ విద్యార్థులు సహా పలువురు చిక్కుకుపోయారని తెలిపింది. నేషనల్ పార్క్‌లో ఉన్నట్లు ప్రకటించిన సుమారు 50 మంది ఉద్యోగుల సమాచారం కూడా తెలియాల్సి వుంది. బుధవారం ఉదయం తైవాన్‌లో తీవ్ర భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతగా నమోదైన ఈ భూకంపం ధాటికి 9 మంది మరణించగా, వెయ్యి మందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. భూకంప కేంద్రం ఉన్న తూర్పు కౌంటీ హ్యులిన్‌లో 48 నివాసభవనాలు దెబ్బతిన్నాయని మేయర్ హెచ్సు చెన్ వీ తెలిపారు. దెబ్బతిన్న భవనాన్ని కూలిపోకుండా కార్మికులు ఎక్స్‌కవేటర్‌ను ఉపయోగించి పునాది చుట్టూ నిర్మాణ సామగ్రి ఉంచినట్లు తెలిపారు. పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రోడ్లు, బ్రిడ్జీలు, టన్నెల్స్ ధ్వంసమయ్యాయి. నేషనల్ లెజిస్లేచర్ భవనం, తైపిలోని విమానాశ్రయంలోని కొన్ని భాగాలు ధ్వంసమైనట్లు అధికారులు ప్రకటించారు. బుధవారం నుండి గురువారం ఉదయం వరకు 300కు పైగా ప్రకంపనలు వచ్చినట్లు తెలిపారు. 1999లో 7.7 తీవ్రతతో వచ్చిన భూకంపం ధాటికి తైవాన్‌లో సుమారు 2,400 మంది మరణించగా, లక్షమందికి పైగా గాయపడ్డారు. చివరిసారిగా 2018లో వచ్చిన భూకంపం తీవ్రతకు హ్యులిన్‌లో సుమారు 17 మంది మరణించగా, చారిత్రాత్మక హోటల్ భవనం కుప్పకూలింది.

అగ్ని-ప్రైమ్.. కొత్త తరం బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం సక్సెస్..

చైనాతో సరిహద్దు వివాదం, ఇతర శత్రు దేశాల నుంచి ఎప్పుడైనా ముప్పు పొంచి ఉండొచ్చన్న ఉద్దేశంతో.. భారత ప్రభుత్వం రక్షణ రంగాన్ని బలోపేతం చేసే పనిలో నిమగ్నమైంది. యుద్ధ వాహనాలు, సరికొత్త బాలిస్టిక్ క్షిపణులను సిద్ధం చేయడంతో పాటు ఇప్పటికే అందుబాటులో ఉన్న మిస్సైల్స్‌ని ఆధునికత ఆధారంగా మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే.. కొత్త తరం బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని-ప్రైమ్'ను ప్రయోగించగా, ఇది విజయవంతం అయ్యింది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి దీనిని పరీక్షించారు. బుధవారం సాయంత్రం ఈ టెస్ట్-ఫ్లైట్ నిర్వహించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. వివిధ ప్రదేశాల్లో మోహరించిన అనేక శ్రేణి సెన్సార్ల డేటా ఆధారంగా.. ఈ క్షిపణి దానికి నిర్దేశించిన అన్ని లక్ష్యాలను పూర్తి చేసిందని రక్షణ శాఖ పేర్కొంది.

ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్‌కు ఊరట.. వ్యక్తిగత నిర్ణయమంటూ..

"స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ తో కలిసి ఏప్రిల్ 3వ తేదీన బుధవారం సాయంత్రం 7 గంటల సమయంలో.. ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం ద్వీపం నుంచి కొత్త తరం బాలిస్టిక్ క్షిపణి అగ్ని-ప్రైమ్ ఫ్లైట్-టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది" అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రయోగాన్ని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్, ఇండియన్ ఆర్మీ సీనియర్ అధికారులు పర్యవేక్షించారు. ఈ అగ్ని-ప్రైమ్ పరీక్ష విజయవంతం అవ్వడంతో.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్డీఓ, ఎస్ఎఫ్‌సీ, సాయుధ దళాలను అభినందించారు. ఇది సాయుధ దళాలకు అద్భుతమైన బలాన్ని అందించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. చైనా, పాకిస్థాన్ వంటి దేశాలకు వ్యతిరేకంగా భారత్‌కు బలమైన శక్తిని అందిస్తుందని భావిస్తున్నారు. ఇది కొత్త తరం అణు సామర్థ్యం గల మధ్యస్థ-శ్రేణి బాలిస్టిక్ క్షిపణి. అగ్ని సిరీస్‌లో భాగంగా.. డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అభివృద్ధి చేసిన ఆరో మిసైల్ ఇది. 1,000 నుంచి 2,000 కిలోమీటర్ల శ్రేణి సామర్థ్యం కలిగిన ఈ మిసైల్.. అగ్ని- అగ్ని-ల సాంకేతిక పురోగతిని సైతం కలిగి ఉంది. రక్షణ శాఖ ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగమైన ఈ మిసైల్‌ని.. ఆధునికత ఆధారంగా మరింత తీర్చిదిద్దింది.

టీడీపీలో వర్గ విభేదాలు మరోసారి బయటపడ్డాయి.

టీడీపీ అధినేత చంద్రబాబు తుది జాబితా ప్రకటించిన దగ్గర నుంచి కూడా పార్టీలో విభిన్న వాతావరణం కనిపిస్తోంది. టికెట్ దక్కని నేతల్లో ఆగ్రహజ్వాలలు వ్యక్తమౌతున్నాయి. టీడీపీ తుది జాబితాలో చోటు దక్కని నేతలు బహిరంగంగానే తమ అసమ్మతిని వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను ప్రకటించడంపై ప్రభాకర్ చౌదరి వర్గీయులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పభాకర్ చౌదరికి టికెట్ దక్కకపోవడంతో ఆయన అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగిన సంగతి అందరికి తెలిసిందే. తాజాగా మరోసారి అనంతపురం టీడీపీలో వర్గ విభేదాలు బయటపడ్డాయి. అనంతపురం అర్బన్ అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గురువారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అయితే ఇదే సమయంలో ప్రభాకర్ చౌదరి వర్గీయులు అక్కడకు భారీగా చేరుకుని దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు...తమ నాయకుడుగా మద్దతుగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ వర్గీయులు కూడా ప్రతి నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది.దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రెండు వర్గాలను అక్కడ నుంచి పంపించి వేయడంతో వివాదం సద్దుమణిగింది. అయితే దీనిపై ప్రభాకర్ చౌదరి వర్గీయులు ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామని కనీస సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమాన్ని ఎలా మొదలుపెడతారని ప్రభాకర్ చౌదరి వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఇలాగే ప్రవర్తిస్తే..వచ్చే ఎన్నికల్లో ఆయన గెలుపుకు తాము సహకరించేది లేదని వారు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి ఎన్నికల ప్రచారం మొదటి రోజే తెలుగు తమ్ముళ్లు ఇలా గొడవకు దిగడంతో పార్టీ పరువు రోడ్డున పడింది. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, ప్రభాకర్ చౌదరిల మధ్య వివాదం చంద్రబాబుకు కొత్త తలనొప్పిగా మారింది. దీనిపై పార్టీ అధినేత జోక్యం చేసుకుని వీరి మధ్య సయోధ్య కుదిరిస్తే తప్ప ఈ సమస్య సమసిపోయేలా కనిపించడం లేదు.

తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు

హైదరాబాద్: భారాస కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు చేస్తున్నారు. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు నేతల వలసలు కూడా పెరిగాయి. వాస్తుదోషం కారణంగానే పార్టీకి కష్టాలు వచ్చాయని నేతలు భావిస్తున్నట్టు సమాచారం. దీంతో అవసరమైన మార్పులు.. చేర్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానమైనది కార్యాలయంలోకి వెళ్లే గేటు. తెలంగాణ భవన్ తూర్పు అభిముఖంగా ఉండగా.. వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నాయి. అలా రావడం మంచిది కాదని, ఈశాన్యం వైపు ఉన్న గేటును ఇకనుంచి రాకపోకలకు వినియోగించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా ఈశాన్యం వైపు ఉన్న గేటును సిద్ధం చేస్తున్నారు. వాహనాల రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంపు నిర్మిస్తున్నారు. వీధి పోటును దృష్టిలో ఉంచుకొని లక్ష్మీనరసింహస్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని కూడా గేటుకు ఏర్పాటు చేశారు.

ట్రాఫిక్ సమస్య కూడా కారణం...

రాకపోకలను వాయువ్యం నుంచి ఈశాన్యం వైపునకు మార్చడానికి ట్రాఫిక్ సమస్య కూడా కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 వైపు వెళ్లే ప్రధాన రహదారి వెంట వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. దీంతో తెలంగాణ భవన్‌లోకి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది ఎదురవుతోంది. ఒకటి, రెండు వాహనాలు కూడా వాయువ్యం దిశలో ఉన్న గేటు వద్ద కాసేపు కూడా నిలిపి ఉంచే పరిస్థితి లేదు. దీంతో ఈశాన్యం గేటును రాకపోకలకు ఉపయోగించడం ద్వారా ట్రాఫిక్ సమస్యను అధిగమించవచ్చని భావిస్తున్నారు. వీటితో పాటు ప్రాంగణం లోపల కూడా అవసరమైన మేరకు స్వల్ప మార్పులు.. చేర్పులు చేస్తున్నారు.

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగు హల్ చల్

మహారాష్ట్ర అడవుల నుంచి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అడవుల్లోకి వచ్చిన ఓ ఏనుగు ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోంది. ఇక్కడి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇద్దరిని చంపేయడంతో అటవీ శివారు ప్రాంతాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మహారాష్ట్రలో ఓ ఏనుగు కొన్ని నెలల క్రితం ఇదే తీరుగా వ్యవహరించి... కొందరి ప్రాణాలను తోడేసింది. ఆ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వచ్చింది... అయితే గతంలో మహారాష్ట్రలో ప్రాణాలు తీసిన ఏనుగు... ఇప్పుడు ఇక్కడికి వచ్చిన ఏనుగు ఒక్కటేనా.. అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పంట పొలాలకు వెళుతున్న రైతులను సంహరిస్తుండడంతో ఆ గ్రామస్తులు గజగజ వణుకుతున్నారు. పంట చేల వైపు వెళ్లడానికి జంకుతున్నారు. అటవీ శివారు గ్రామాల ప్రజలు భయం గుప్పిట్లో కాలం వెళ్లదీస్తున్నారు. కొమురంభీం జిల్లా ఏనుగు దాడిలో ఇద్దరు రైతులు మృతి చెందారు. నిన్న చింతలమానేపల్లి మండలంలోని బూరెపల్లిలో రైతు అల్లూరి శంకర్ మిరప తోటలో పనిచేస్తుండగా ఆకస్మికంగా ఏనుగు దాడి చేసి చంపింది. ఈరోజు ఉదయం 4 గంటలకు పెంచికల్ పేట్ మండలం కొండలపెల్లికి చెందిన కుర పోచయ్య ఉదయం పంట పోలానికి మోటర్ వేయడానికి వెళ్లాడు. అక్కడే మాటు వేసి ఉన్న ఏనుగు దాడి చేసి చంపేసింది. ఫారెస్ట్ అధికారులు ఏనుగును మహారాష్ట్ర వైపు మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారు. కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ టైగర్ కారిడార్‌లో పులులు సంచరిస్తుంటాయి... కానీ వేసవి ప్రారంభం కావడం... ఎండ వేడిమికి పులుల అలజడి లేకపోవడంతో కొన్నిరోజులుగా ప్రశాంతంగా ఉన్న గ్రామాలు.. ఏనుగు రాకతో బెజ్జూరు, చింతలమానపల్లి, కౌటాల మండలాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మనుషులు కనబడితే చాలు దాడి చేసేందుకు ఏనుగు పరుగులు పెడుతోంది. ఈరోజు మరో రైతు వ్యవసాయ పనులకు వెళుతుండగా కనబడింది. ఆ రైతు అరుపులు వేయడంతో ఏనుగు వెంబడించింది.. అయితే గ్రామ సమీపంలోని ఓ ఇంటి దాబా పైకి ఎక్కి ప్రాణాలను కాపాడుకున్నాడు.. దీంతో వ్యవసాయ పనులకు కానీ బయటకు ఎవరికి వెళ్లవద్దని బెజ్జూరు తహసీల్దార్ 144 సెక్షన్ విధించారు.. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇద్దరు రైతుల ప్రాణాలు పోయాయని ఫారెస్ట్ అధికారులతో కొండపల్లి గ్రామస్తులు వాగ్వివాదానికి దిగారు.. ఎనిమల్ ట్రాకర్ టీములు... బీట్ ఆఫీసర్లు ఉంటారని, ఓ సెక్షన్ నుంచి పక్క సెక్షన్ వెళితే... పక్క సెక్షన్‌కు సమచారం ఇస్తారని, రేంజ్ దాటితే పక్క రేంజ్ వారికి సమచారం ఇవ్వాలని కానీ సమాచారం ఇవ్వలేదని వాగ్వాదానికి దిగారు... ఫారెస్ట్ అధికారులకు ఏనుగు ఎంటర్ అయినట్లు సమాచారం అందలేదా..? తమను ఎందుకు అలర్ట్ చేయలేదని సమీప గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఏనుగులను పట్టుకొని జూపార్కుకు తరలించాలి డిమాండ్ చేశారు. లేదంటే మహారాష్ట్ర వైపు మళ్లించాలి, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలు హెచ్చరించారు. ఏనుగు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా చెందినదిగా ఫారెస్ట్ అధికారులు భావిస్తున్నారు. అయితే అక్కడ ఓ ఏనుగు ముగ్గురిని హతమార్చింది. ఈ ఏనుగు.... ఆ ఏనుగు.... ఒక్కటే అయి ఉంటుందా...? అని ప్రజలంతా భయపడుతున్నారు.. ఈరోజు ఉదయం కొండపల్లి శివారులోని ప్రాణహిత కెనాల్ వద్ద ఏనుగు పాదముద్రలను అధికారులు గుర్తించారు.. సలగుపల్లి పైపు వెళ్లినట్టు అంచనాకు వచ్చారు... ఎవరూ బయటకు రావొద్దని... ఏనుగు సంచరిస్తుందని దండోరా వేయిస్తూ... గ్రామాల ప్రజలను అలర్ట్ చేస్తున్నారు...

బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా..!

మనం ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలచినట్లుగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ (%దీ=నా జష్ట్రఅవట) (ఖజ=%) తోపాటు ఆయన ఫ్యామిలీ విషయంలో జరిగిందనే ఓ చర్చ అయితే పోలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ ఫ్యామిలీ నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా బరిలో దిగడం లేదని సదరు సర్కిల్‌లో ఓ చర్చ అయితే వాడి వేడిగా వైరల్ అవుతోంది. తెలంగాణలో వరుసగా రెండు సార్లు అధికారాన్ని అందుకున్నాం.. ఇక ముచ్చటగా మూడోసారి కూడా అధికారాన్ని అందుకుంటాం. ఇది 100 పర్సెంట్ పక్కా. ఇక దేశ రాజధాని హస్తినలో ప్రధాని పీఠం సైతం హస్తం గతం చేసుకోవడమే తరువాయి అన్నట్లుగా కేసీఆర్ వ్యవహించారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చి రాజకీయంగా కారు పార్టీని దేశవ్యాప్తంగా కదం తొక్కేందుకు ప్రయత్నించారు. అందులోభాగంగా ఏపీలో పార్టీ అధ్యక్షుడిని నియమించడంతోపాటు గుంటూరులో పార్టీ కార్యాలయాన్ని సైతం ఏర్పాటు చేశారు. అలాగే మహారాష్ట్ర రాజకీయాల్లో సైతం కారు పార్టీ కీలకంగా వ్యవహరించేలా పావులు కదిపారు. కానీ ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు హస్తం పార్టీకి పట్టం కట్టడారు. దీంతో గులాబీ బాస్ కేసీఆర్ ఖంగుతిన్నారు. అంతేకాదు అధికారంలో ఉన్నప్పుడు ఆయన వెంట కోటరిగా మసలిన నేతలంతా.. బీబీ పాటిల్, కడియం శ్రీహరి, కేకే, బొంతు రామ్మోహన్ వగైరా వగైరా అంతా.. టోకుగా కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీ తీర్థం తీసుకున్నారు. ఇంతలో లోక్‌సభ ఎన్నికలు రానే వచ్చాయి. అయితే ఆ పార్టీ నుంచి బరిలో దింపేందుకు లోక్‌సభ అభ్యర్థులను ఆ పార్టీ అధినేత కేసీఆర్ వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏదురైందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే వరంగల్ ఎంపీ టికెట్ కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు బీఆర్ఎస్ కేటాయిస్తే.. తాను బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడం లేదంటూ కేసీఆర్‌కే లేఖాస్త్రం సైతం సంధించింది. ఆ వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగింది. మరోవైపు కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత.. సరిగ్గా ఎన్నికల వేళ ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఆరోపణలతో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్నారు. మరోవైపు పోన్ ట్యాపింగ్ వ్యవహారంతోపాటు ఇతరత్ర ఆరోపణలు కేసీఆర్ తనయుడు కేటీఆర్‌ను చుట్టుముట్టి ఉన్నాయి. ఇక కేసీఆర్ మరో మేనల్లుడు సంతోష్ రావు రాజ్యసభ పదవి కాలం సైతం ముగిసిపోయింది. దీంతో టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చి రాజకీయంగా దేశవ్యాప్తంగా కారు స్టిరింగ్ తిప్పుదామని కేసీఆర్ భావించారు. కానీ ఎన్నికల వేళ.. ఆయన ఫ్యామిలీలోని ఒక్కరు కూడా ఎన్నికల బరిలో నిలబడం సంగతి దేవుడెరుగు.. ఉభయ సభల్లో సైతం ఒక్కరు కూడా లేకపోవడం గమనార్హం. 2001లో టీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించారు. 2004లో ఆయన కరీంనగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇక 2009లో మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అలాగే 2014లో మెదక్ లోక్‌సభతోపాటు గజ్వేల్ ఎమ్మెల్యేగా సైతం పోటీ చేశారు. అయితే మళ్లీ వరుసగా రెండో సారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కడం కోసం.. మెదక్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేశారు. ఇక 2014లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కవిత ఎన్నికయ్యారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. దాంతో కేసీఆర్ ఫ్యామిలీలోని వారు లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించే వారు లేకుండా పోయారు. ఇక కేసీఆర్ మేనల్లుడు జోగినిపల్లి సంతోష్ రావు.. రాజ్యసభ పదవి కాలం నిన్నటితో అంటే.. 2024, ఏప్రిల్ 2వ తేదీతో ముగిసింది. సరిగ్గా 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ ఫ్యామిలీ నుంచి ఒక్కరు కూడా ఎన్నికల బరిలో దిగడం కానీ.. రాజ్యసభలో ప్రాతినిధ్యం వహించడం కానీ లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. రెండు దశాబ్దాల పాటు కేసీఆర్‌తోపాటు ఆయన ఫ్యామిలీ రాజకీయంగా ఒక చక్రం తిప్పింది. అయితే వచ్చే ఈ అయిదేళ్లలో పార్లమెంట్‌లో ఈ ఫ్యామిలీ ప్రాతినిధ్యం వహించకుండా ఉన్నట్లు అయింది. టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ జెండాను రెపరెపలాడించిన కేసీఆర్.. అదే పార్టీని బీఆర్ఎస్ మార్చి.. ఎన్నికలకు వెళ్లడం ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. మరీ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చిన ఇదే కేసీఆర్.. పార్టీ పేరు మళ్లీ పాత పద్ధతిలో అంటే టీఆర్ఎస్ అని పేరు మారుస్తారా? అనే ఓ సందేహం అయితే రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

మీరు పాలు అమ్ముతారా? అయితే మీకు రూ.3 లక్షలు..

కేంద్ర ప్రభుత్వం మొత్తం 88 రకాల వ్యాపారాలు చేసే వారికి రూ.3 లక్షల చొప్పున మనీ ఇస్తోంది. ఆ పథకం పేరు ఉద్యోగిని పథకం. ఇందులో ఉన్న కండీషన్ ఏంటంటే.. ఈ వ్యాపారాలు చేసేవారు మహిళలై ఉండాలి. మగవారికి ఈ మనీ ఇవ్వదు. మహిళలకు మాత్రమే ఇస్తుంది.గరబత్తి తయారీ, డయాగ్నోస్టిక్ ల్యాబ్, ఆకులతో కప్పుల తయారీ, రిబ్బన్ల తయారీ, గాజుల తయారీ, వంట నూనె షాపు, పాల వ్యాపారం, షాపు, ఆడియో-వీడియో క్యాసెట్ పార్లర్, డ్రైక్లీనింగ్, లైబ్రరీ, శారీ అండ్ ఎంబ్రాయిడరీ వర్క్స్, బేకరీ, ఎండు చేపలు, మ్యాట్ల తయారీ, సెక్యూరిటీ సర్వీస్, అరటి ఆకుల వ్యాపారం, ఈట్-అవుట్స్, అగ్గి పెట్టెల తయారీ, శీకాకాయి పొడి తయారీ, బాటిల్ క్యాప్ తయారీ, చేపల అమ్మకం, పాత పేపర్ల అమ్మకం, సోప్ ఆయిల్, సోప్ పొడి, డిటర్జెంట్ కేక్ తయారీ, బ్యూటీ పార్లర్, ఎనర్జీ ఫుడ్, మటన్ స్టాల్స్, పట్టుదారం తయారీ వంటి వ్యాపారాలు చేయాలనుకునేవారికి కేంద్రం రూ.3 లక్షల చొప్పున ఇస్తోంది.

ఈ వ్యాపారాలకు కూడా:

బెడ్ షీట్-టవల్ తయారీ, ఫెయిర్-ప్రైస్ షాప్, న్యూస్ పేపర్, వీక్లీ, మంత్లీ మేగజైన్ల అమ్మకం, పట్టుదారం అల్లికలు, బుక్ బైండింగ్, నోట్ బుక్స్ తయారీ, ఫ్యాక్స్ పేపర్ తయారీ, నైలాన్ బటన్ తయారీ, పట్టుపురుగుల పెంపకం, క్లీనింగ్ పౌడర్ తయారీ, గిఫ్ట్ ఆర్టికల్స్ వ్యాపారం, ఫొటో స్టూడియో, టీ స్టాల్, వెదురు బొమ్మల తయారీ, ఫ్లోర్ మిల్, పాన్ షాపు, సిగరెట్ షాపు, స్టేషనరీ షాపు, క్యాంటీన్, కేటరింగ్, ఫ్లవర్ షాపు, తమలపాకు షాపు, %హుణ% బూత్, చాక్ పీస్ తయారీ, క్రేయాన్ తయారీ, చెప్పుల తయారీ, అప్పడాల తయారీ, స్వీట్ షాప్, బొగ్గు, నాప్తలిన్ బాల్స్ తయారీ, టైలరింగ్, దారం తయారీ, ఇంక్ తయారీ, రేడియో అండ్ టీవీ సర్వీసింగ్ స్టేషన్స్, కూరగాయల అమ్మకం, పండ్ల అమ్మకం వ్యాపారాలకు కూడా కేంద్రం రూ.3లక్షల చొప్పున మనీ ఇస్తుంది.

మరిన్ని వ్యాపారాలకు కూడా:

క్లినిక్, జిమ్ సెంటర్, ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం, కొబ్బరికాయల వ్యాపారం, కాఫీ పొడి అమ్మకం, టీ పొడి అమ్మకం, హస్తకళల తయారీ, కుండల తయారీ, ట్రావెల్ ఏజెన్సీ, కాండీమెంట్స్, రిటైల్‌గా గృహ వినియోగ వస్తువుల అమ్మకం, ప్రింటింగ్, బట్టల డైయింగ్, ట్యూటోరియల్స్, కర్రుగేటెడ్ బాక్స్ తయారీ, ఐస్ క్రీమ్ పార్లర్, క్విల్ట్ తయారీ, బెడ్ తయారీ, టైపింగ్ ఇన్‌స్టిట్యూట్, డైరీ, పౌల్ట్రీ సంబంధింత వ్యాపారం, జ్యూట్ కార్పెట్ తయారీ, రియల్ ఎస్టేట్ ఏజెన్సీ, ఉన్ని దుస్తుల తయారీ, జామ్, జెల్లీ అండ్ పచ్చడి తయారీ, రాగి పొడి తయారీ, వెర్మిసెల్లీ తయారీ, కట్ పీసెస్ బట్టల వ్యాపారం, జాబ్ టైపింగ్, ఫొటో కాపీయింగ్ సర్వీస్, రెడీ మేడ్ గార్మెంట్స్ వ్యాపారం, వెట్ గ్రైండింగ్ వ్యాపారాలు చేసే మహిళలకు కూడా కేంద్రం రూ.3లక్షల మనీ ఇస్తుంది. ఈ డబ్బును కేంద్రం.. సిటీల్లో మహిళల కంటే.. గ్రామాల్లో మహిళలకు ఇచ్చేందుకు ప్రాధాన్యం ఇస్తోంది. అందువల్ల గ్రామాల్లో ఉండే మహిళలు ఎక్కువగా ఈ మనీ పొందగలరు. ఈ మనీ పొందడం ద్వారా.. లబ్దిదారైన మహిళ ఆదాయం, కుటుంబ ఆదాయం పెరిగి.. దేశానికి మేలు జరుగుతుందని కేంద్రం భావిస్తోంది. ఈ మనీని కేంద్రం ఉచితంగా ఇవ్వదు. వడ్డీ లేని రుణంగా ఇస్తుంది. అందువల్ల ఆ డబ్బును వ్యాపారానికి వాడుకొని, తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. గ్రామీణ మహిళా రైతులు కూడా ఈ పథకం ద్వారా బ్యాంకుల్లో వడ్డీ లేని రుణం పొందవచ్చు. ఈ ఉద్యోగిని పథకాన్ని వాణిజ్య, ప్రభుత్వ రంగ బ్యాంకులు అమలుచేస్తున్నాయి. ఉద్యోగిని పథకం ద్వారా మహిళలు బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణం మాత్రమే కాదు.. ప్రత్యేక ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కూడా పొందుతారు. ఈ పథకం కింద కేంద్రం రూ.3 లక్షల దాకా వడ్డీ లేని రుణం ఇస్తుంది. ఈ రుణం పొందేందుకు ఎలాంటి హామీ పత్రాలూ అవసరం లేదు. ఈ రుణం ఇచ్చేందుకు బ్యాంకులు ఎలాంటి ఫీజూ తీసుకోవు. ఈ పథకం కింద లోన్ పొందాలంటే.. కుటుంబ సంవత్సర ఆదాయం రూ.1.5 లక్షలు లేదా అంత కంటే తక్కువ ఉండాలి. భర్త లేని మహిళలు, దివ్యాంగులైన మహిళల కుటుంబ ఆదాయానికి ఎలాంటి పరిమితులూ లేవు. ఈ లోన్ ఇచ్చేటప్పుడు ఎస్సీ/ఎస్టీ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. మహిళ వయస్సు 18 ఏళ్ల నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండొచ్చు. ఏదైనా వ్యాపారం చేసే మహిళలు ఈ లోన్ పొందేందుకు అర్హులు. లోన్ పొందాలనుకున్న మహిళలు, ఇదివరకు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను తగిన గడువులో చెల్లించి ఉండాలి.

రుణం పొందేందుకు కావాల్సిన పత్రాలు:

ఉద్యోగిని స్కీమ్ కింద లోన్ పొందడానికి ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, జన్మ

నాకు సంబంధం లేదు

హైదరాబాద్: ఫోన్ ట్యా పింగ్ వ్యవహారాలతో నాకు ఎలాంటి సంబంధం లేదని, తప్పుడు ఆరోపణలు చే స్తే మంత్రి అయినా, ముఖ్యమంత్రి అయి నా న్యాయపరంగా ఎదుర్కొంటామని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మం త్రి కెటిఆర్ పేర్కొన్నారు. తాను హీరోయిన్లను బెదిరించినట్లు మంత్రి ఆరోపించారని, హీరోయిన్లను బెదిరించాల్సిన ఖర్మ తనకు పట్టలేదని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి లీక్ వీరుడు అని, ఫోన్ ట్యాపింగ్‌పై నేరుగా మాట్లాడే ధైర్యం రేవంత్‌కు లేదని, అందుకే లీకు వీరుడు సీఎం లీకులు ఇస్తున్నారని ఆక్షేపించారు. కి రణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని అప్పటి తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. 2004 నుంచి ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ జరిగి ఉంటే అప్పుడు కీలక బాధ్యతల్లో ఉన్న అధికారులు మహేందర్ రెడ్డి, శివధర్ రెడ్డి, సజ్జనార్, రవి గుప్తా లాంటి అధికారులకు తెలియదా..? అని కెటిఆర్ ప్రశ్నించారు. తన ఫోన్ నిఘాలో ఉందని ఆపిల్ సంస్థ గతంలో మెసేజ్ కూడా పంపిందని గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం బిఆర్ఎస్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, మాగంటి గోపీనాథ్, కెపి వివేకానంద, అరికెపూడి గాంధీ, కార్తీక్‌రెడ్డిలతో కలిసి మీడియా కెటిఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీళ్లు ఉండి కూడా పంటలు ఎండిపోవాలనేదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని కెటిఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నీటి నిర్వహణ చేసే తెలివి లేదని, సాగునీరు ఇవ్వకుండా పంటలు ఎండిపోయేలా చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో పదేళ్లుగా తాగునీటి కష్టాలు లేవని, కానీ ఇవాళ నగరంలో ట్యాంకర్ల దందా జోరుగా నడుస్తోందని విమర్శించారు. సాగర్, సింగూరు, ఎల్లంపల్లి ప్రాజెక్టుల్లో, ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లోనూ నీళ్లు ఉన్నాయని చెప్పారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలని, ప్రజల గొంతు ఎండకుండా చర్యలు తీసుకోండని పేర్కొన్నారు. అవసరమైతే జలమండలి వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్‌లో మళ్లీ ఇన్వర్టర్లు, జనరేటర్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఓటు వేయలేదని హైదరాబాద్ ప్రజలపై కక్ష కట్టారా చెప్పాలని డిమాండ్ చేశారు. పంటలు పండితే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం నుంచి జల పరవళ్లు వస్తున్నాయని, సాగర్ నుంచి 14 టిఎంసిల నీరు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. మార్చి నెలలో హైదరాబాద్‌లో రెండు లక్షల ట్యాంకర్లు బుక్ చేసుకునే పరిస్థితి వచ్చిందని కెటిఆర్ చెప్పారు. బిఆర్ఎస్‌ని కక్షతో నీటిని సముద్రంలోకి వదిలారని, దేశంలో కాంగ్రెస్, రాహుల్ గాంధీని మించిన చెల్లని నోటు ఇంకా ఎక్కడైనా ఉందా..? అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. 218 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఒక్కో రైతు కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దానం అనర్హతపై ఆదివారంలోగా నిర్ణయం తీసుకోవాలి

గులాబీ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న దానం నాగేందర్, కడియం శ్రీహరిల సభ్యత్వాలు రద్దయి ఉప ఎన్నికలు రావడం ఖాయమని కెటిఆర్ పేర్కొన్నారు. తమ పార్టీ నుంచి ఎంఎల్ఎగా ఎన్నికై హస్తం పార్టీ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించిన దానం నాగేందర్ వ్యవహారంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం వరకు నిర్ణయం తీసుకోవాలని, లేదంటే హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. అనర్హతా పిటిషన్లను మూడు నెలల్లో తేల్చాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని కెటిఆర్ గుర్తు చేశారు. ఒక పార్టీలో ఎన్నికై మరో పార్టీలో చేరిన వారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్‌రెడ్డి అన్నారని, ఇప్పుడు ఇతర పార్టీల వారిని చేర్చుకుంటున్న ఎవరిని రాళ్లతో కొట్టాలన్న మందకృష్ణ మాదిగ ప్రశ్నకు సమాధానం చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

'వారి అదృష్టం కొన్ని గంటలే'.. మరోసారి ఎస్పీ అభ్యర్థుల మార్పు

లక్నో: ఉత్తర ప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికలకు ప్రకటించిన అభ్యర్థులను సమాజ్‌వాదీ పార్టీ తరచూ మారుస్తోంది. మీరట్ స్థానానికి అభ్యర్థిని రెండోసారి మార్చింది. అలాగే భాగ్‌పట్ నియోజకవర్గ అభ్యర్థిని కూడా మార్చింది. ఇప్పుడు అతుల్ ప్రధాన్ స్థానంలో సునీత వర్మ మీరట్ నుంచి పోటీ చేయనున్నారు. సోమవారం రాత్రి 'ఎక్స్'లో షేర్ చేసిన జాబితాలో అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మీరట్, ఆగ్రా (రిజర్వ్డ్) పార్లమెంట్ స్థానాల నుంచి అతుల్ ప్రధాన్ సురేష్ చంద్ కదమ్ అభ్యర్థులుగా ఉంటారని పేర్కొంది. మీరట్ నుంచి బీజేపీ తరఫున బరిలో ఉన్న నటుడు అరుణ్ గోవిల్‌పై సమాజ్‌వాదీ పార్టీ మొదట భాను ప్రతాప్‌సింగ్‌ను పోటీకి నిలబెట్టింది. పార్టీ అలా తన పేరును ప్రకటించగానే అతుల్ ప్రధాన్ 'ఎక్స్' ద్వారా పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌కు కృతజ్ఞతలు కూడా తెలిపారు. తర్వాత రెండు రోజుల వ్యవధిలోనే మీరట్ అభ్యర్థిని మరోసారి మారుస్తూ అతుల్ ప్రధాన్ స్థానంలో సునీత వర్మను పార్టీ ప్రకటించింది. ఇక భాగ్‌పట్‌లో మనోజ్ చౌదరి స్థానంలో అమర్‌పాల్ శర్మను బరిలోకి దింపింది.

ప్రత్యర్థుల విమర్శలు

సమాజ్‌వాదీ పార్టీ తమ అభ్యర్థులను తరచూ మారుస్తుండటంపై ప్రత్యర్థి విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఒకప్పుడు మిత్రపక్షంగా ఉన్న రాష్ట్రీయ లోక్‌దళ్ అధినేత జయంత్ సింగ్ సమాజ్ వాదీ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. "ప్రతిపక్షంలో కొంతమందికి అదృష్టం కొన్ని గంటల పాటే ఉంటుంది" అంటూ ఎద్దేవా చేశారు.

'ఆర్టికల్ 370 రద్దుపై ఓటుతో కేంద్రానికి సందేశం పంపండి'

శ్రీనగర్: 2024 లోక్‌సభ ఎన్నికలు జమ్మూ కశ్మీర్‌కు చాలా ముఖ్యమైనవని మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ ఎన్నికల ద్వారా కేంద్రానికి కశ్మీర్ ప్రజలు ఒక ప్రశ్నకు గట్టి సమాధానం ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల ద్వారా 5 ఆగస్టు, 2019 రోజున కేంద్రంలోని బీజేపీ తీసుకున్న నిర్ణయం సరైందా?.. కాదా? అనేది తెలియజేయాలన్నారు. బుధవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఒమర్ అబ్దుల్లా పాల్గొని మాట్లాడారు. 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జమ్ము కశ్మీర్ స్వయంప్రతిపత్తి మీది తీసుకున్న నిర్ణయం సరైందే అనిపిస్తే.. నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఓటు వేయకండి. మీ జీవితాలు గతం కంటే మేరుగ్గా మారినట్లు భావిస్తే మాకు ఓటు వేయకండి. కేంద్రం తీసుకున్న నిర్ణయం మనకు ఏమాత్రం ఆమెదయోగ్యం కాదని మీ ఓటు ద్వారా కేంద్రంలోని బీజేపీకి సందేశం పంపండి. 5, ఆగస్టు 2019న కేంద్రం తీసుకున్న నిర్ణయం అన్యాయమని భావిస్తే నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఓటు వేయండి. నిరసన చేపట్టడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఓటు ద్వారా కేంద్రానికి స్పష్టమైన సందేశం పంపాలి. మనం శాంతిని దూరం చేసే రాళ్లు విసిరే యువత కాదు. మనం శాంతిని నెలకొల్పడం కోసం త్యాగాలు చేసిన వాళ్లం' అని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. లోకసభ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ మూడు స్థానాల్లో పోటీ చేస్తోంది. శ్రీనగర్, బారాముల్లా, అనంత్‌నాగ్ పోటీ చేయగా.. పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి జమ్ములోని రెండు స్థానాలు దక్కాయి. అయితే పీడీపీ పార్టీ ఇండియా కూటమిలో భాగమైనప్పటికీ తాము ఒంటిరిగానే బరిలోకి దిగుతామని ప్రకటించటం గమనార్హం. అయితే పొత్తులో భాగంగా అనంత్ నాగ్ స్థానాన్ని తమకు కేటాయించాల్సిందిగా పీడీపీ డిమాండ్ చేసింది. ఈ ప్రతిపాదనపై నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. అయితే అక్కడి నుంచి పీడీపీ చీఫ్? మెహబూబా ముఫ్తీ పోటి చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్‌లో ఏప్రిల్ 19నుంచి మే 20 వరకు ఐదు దఫాల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి.

కార్పొరేట్‌ను పెంచేస్తున్న కొత్త మధ్యతరగతి

నేను మొన్న మార్చి 24 తారీఖున ఊరికి పోయొస్తూ మా నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లో ఆగాను. అక్కడ టీచర్లతోనూ, పాఠశాలల్లోనూ పొద్దుటి పూటం తా గడిపాను. తీవ్ర నిరాశా నిస్పృహలు అలుముకున్నాయి వాళ్లలో. స్కూళ్లు మూతబడనున్నాయన్నది వాళ్ల మానసిక ఆందోళన. ఆశయం కొద్దీ ఉపాధ్యాయులైన ఎవళ్లకైనా ప్రభకోల్పోతున్న పాఠశాలలను చూస్తుంటే బాధే కలుగుంది. వాళ్లతో మాట్లాడిన తర్వాత, తమ స్కూళ్లకు పునర్వైభవం తెచ్చేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారని అనిపించింది. ప్రయత్న లోపం ఏం లేదు వాళ్ల వైపు నుంచి. సమస్య అంతా వ్యవస్థాగతమే. విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారి మీద మధ్యలో ఉంటుంది నకిరేకల్. ఇక్కడ ఒకప్పుడు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు రెండూ ఒకదానికొకటి పోటాపోటీగా నడిచేవి. బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనూ, మధ్యతరగతి ధనికుల పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో చదివేది. పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో మంచిమార్కులు వచ్చేది. ఎం.సెట్‌లో స్టేట్ ర్యాంకులు వచ్చేది. అప్పట్లో గొప్పగా బ్రాండ్ ఇమేజ్‌తో వెలుగొందిన ఆదర్శ విద్యామందిర్, వాసవి నికేతన్ వంటి స్కూళ్లు, కాలేజీలు ఇవాళ చేరేవాళ్లు, చేర్పించేవాళ్లు లేక దీనంగా కొట్టుమిట్టాడుతున్నాయి. స్థానిక అధ్యాపకుల శిక్షణలోనే విద్యనార్జించి ఉన్నత స్థానాలను అధిరోహించిన విద్యార్థులు తాము చదువుకున్న విద్యాసంస్థల దీనావస్థను చూసి ఒకింత చింతిస్తున్నారు. ఇక్కడే ఉపాధ్యాయుడిగా ఎనభైల్లో కెరీర్ ప్రారంభించి ఓ దశాబ్దకాలం పాటు పని చేసిన నేనూ పూర్వ విద్యార్థుల మాదిరిగానే వాటి లోగిలిలో నిలబడి నా వంతుగా కుమిలిపోయాను. ముప్పై ఐదేండ్ల క్రిందట నకిరేకల్ ఒక మేజర్ గ్రామ పంచాయితీ. ఇప్పుడు ఆదాయం కలిగిన పెద్ద మున్సిపాలిటీ. ప్రజలు పెరిగారు, పరపతి పెరిగింది, పట్టణం విస్తరించింది. కానీ, ప్రభుత్వ, ప్రైవేటు ఏ పాఠశాలల్లో వేటికీ మునుపటంత కళలేదు, కాంతి లేదు. అడ్మిషన్లు లేక ఒకనాటి స్కూళ్లన్నీ ఆకురాలిన మోడుల వలె ఉన్నాయి. తల్లిదండ్రులు పిల్లల్ని సమీప పట్టణాల్లో, నగరాల్లో చదివిస్తున్నారు. టీచర్లూ, లెక్చరర్లూ అక్కడికే బోధకులుగా వెళ్తున్నారు. ఈ సమస్య ఒక్క నకిరేకల్ దే కాదు దరిదాపుగా రాష్ట్రం అంతటా ఇదే పరిస్థితి. మూలాల్లోకి వెళ్తే దేశంలో పుట్టుకొచ్చిన కొత్త మధ్యతరగతి, నగరాలు అక్కడి ఇండస్ట్రీ, మార్కెట్ అవసరాలు, వాటి ప్రాబల్యమే కారణమని తెలుస్తుంది. నియోమిడిల్ క్లాస్ వివరాల్లోకొస్తే, మన దేశంలో నవ మధ్యతరగతి 1980ల చివరన మొదలైంది. 1990 లలో పివి నర్సింహారావు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సరళీకరణ విధానాల ఫలితంగా క్రమేణా పెరుగుతూ వచ్చింది.గ్రామాల నుంచి ప్రజలు వలస వచ్చి నగరాల్లోనూ, పెద్ద పట్టణాల్లోనూ స్థిరపడి కంపెనీల్లో, కారా?నాల్లో పనికి కుదిరారు, చిన్నాచితకా వ్యాపారాలు చేసుకుంటున్నారు. నిర్మాణం, సేవా రంగాల్లో పరిశ్రమ చేసేవాళ్లు రోజువారీ కావొచ్చు, నెలవారీ వేతనాలు కావొచ్చు ఊళ్లల్లో కంటే అధికంగా సంపాదిస్తున్నారు. వీళ్లందరూ 'కొత్త మధ్యతరగతి' కిందకు వస్తారు. విద్య, ఆరోగ్యం, సంపాదన, ఇన్సూరెన్స్ ఇత్యాది విషయాలకు ప్రాధాన్యతనిస్తూ ఆర్థికస్వావలంబన దిశగా పేద మధ్యతరగతి నుండి విడివడి సంపన్నుల ఆర్థిక పుష్టిని స్వప్నిస్తూ ఎగువ మధ్యతరగతి వద్ద మొదలై ధనవంతుల అంచుదాకా 'నియో మిడిల్ క్లాస్' సాగి వున్నారు. వీళ్లది అన్నింటా కొత్త నడవడి, కొత్త విలువలు. ప్రైవేట్ రంగంలో సేవలకు పారిశ్రమికాభివృద్ధికి పటిష్ఠమైన వర్క్‌ఫోర్స్‌గా నిలిచింది వీళ్లే.వీళ్లు ప్రధానంగా ఐటి, ఫైనాన్స్, టెలికమ్యూనికేషన్స్ వంటి సేవారంగంలోని నిపుణులు, ఎంట్రప్రెన్యుయర్స్, ఉద్యోగులుగా ఉంటూ తమ ఆదాయ స్థాయిలలో గణనీయమైన పెరుగుదలకు చేరుకున్నారు. ఒకదాని తర్వాత ఒకటి మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాల ప్రాప్యత (%ూఽఎవంం%)కూడా వీళ్లకు చేరువైంది. ఈ ఉపాధి ప్రాప్యతే వాళ్ల మొత్తం జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, కొనసాగింపుకు దోహదపడింది. పర్యవసానంగా ఉద్యోగాలు, ఉపాధి, వృత్తుల స్వభావం సైతం పట్టణీయ ఆదాయానుకూలంగా మారిపోయాయి. అంతకు ముందటి సామ్యవాద భావుకత, ట్రేడ్ యూనియన్ కల్చర్ పూర్తిగా పూర్వపక్షం చేయబడ్డాయి. ప్రత్యామ్నాయంగా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) విధానం వేగం పుంజుకుంది. తరతరాలుగా గ్రామీణ వ్యవస్థలో పాలక వర్గంగా ఉంటూవచ్చిన గ్రామీణ భూస్వాములు తమ రూపం మార్చుకొని పట్టణాల్లో, నగరాల్లో మార్కెటింగ్, రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్స్, సినిమా, విద్యా వినోద రంగాల్లోకి పెద్దయెత్తున పెట్టుబడులతో ప్రవేశించి వ్యవస్థాపకులు (ఎంట్రప్రెన్యుయర్స్)గా సరికొత్త మాన్యుఫాక్చరింగ్, సర్వీస్ సంస్థలను నెలకొల్పారు. ఈ మొత్తం మార్పులు మన దేశంలోని వర్గ రాజకీయాలను వర్గ సంబంధాలను సమూలంగా మార్చేశాయి. కొత్త మధ్యతరగతి స్వభావాన్ని కనిపెట్టి ప్రత్యేక ఆర్థిక మండళ్లు(%ూజ్గం%) అవతరించి 'ఉత్పత్తి పంపిణీ వినియోగం' తీరుతెన్నులను తమ చెప్పుచేతుల్లోకి తెచ్చుకున్నాయి.ఆకర్షితులైన మరింత గ్రామీణ యువత, శ్రామికులు నగరాలకు పట్టణాలకు ఉపాధి కోసం అర్బన్ జనాభాతో మిళితమైనారు. గ్రిగ్ ఎకానమీ పుణ్యాన సమకాలీన పేద మధ్యతరగతి నుండి జనాభా నిచ్చెనలో ఓ కొత్త శ్రేణిగా వెలసిన ఈ జనాలు విభిన్నమైన, సంక్లిష్టమైన సమూహంగానూ మారారు. నియో మిడిల్ క్లాస్ ఆర్థిక పరివర్తన కన్స్యూమర్ కల్చర్, కన్స్యూమరిజం కొత్త మధ్యతరగతికి పర్యాయపదమైంది. విలాసవంతమైన వస్తువులు, బ్రాండెడ్ వస్తువులు, విశ్రాంతి, వినోద కార్యకలాపాలపై కొత్త మధ్యతరగతికి డబ్బు వెచ్చించడం అలవాటైంది. ఉన్నత విద్యను, నైపుణ్యాలను ఇప్పించడంకోసం అధిక మొత్తంలో ఖర్చుచేసే స్తోమత కొత్త మధ్యతరగతికి వచ్చింది. ఎందుకంటే సోషల్ మొబిలిటీలో, పోటీ ఉద్యోగ విఫణిలో ముందంజలో ఉండేందుకు అవసరమైన సాధనంగా పెట్టుబడిగా విద్యను కొత్త మధ్యతరగతి భావిస్తున్నది. అందుకే తమ పిల్లల విద్యపై భారీగా పెట్టుబడి పెట్టడం షురువైంది. నాలెడ్జ్ లేబర్ తయారీ కోసం కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సంస్థలు భారీగా వెలిశాయి. మెట్రోపాలిటన్ నీడలో కలయతిరుగుతున్న నియోమిడిల్ క్లాస్ జీవనశైలికి ఆకాంక్షలకు అనుగుణంగా కాలనీలు, బజార్లు రూపుదిద్దుకున్నాయి. గేటెడ్ కమ్యూనిటీలు, షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌ల వృద్ధికి సంపన్నుల ఆధ్వర్యంలో వెస్ట్రన్ మోడల్‌లో నగర ప్రభుత్వాలు మౌలిక వసతులు కల్పిస్తున్నాయి. విద్య వినయ దాయిని, విజ్ఞాన ప్రదాయిని అనేది సాంప్రదాయిక వ్యాఖ్య కాగా, విద్య ఆర్థికోన్నతికి అంతస్థుల చేరికకు పాస్ పోర్ట్ అనేది నియో మిడిల్ క్లాస్ అభిప్రాయం. తాము తక్కువ చదువుకున్నప్పటికినీ తల్లిదండ్రులు కార్పొరేట్ సంస్థల్లో అయ్యే ఖర్చుకు వెనుకాడటం లేదు. అర్బన్ నమూనా కెరీరిజానికి మొగ్గుచూపుతున్నారు. సౌకర్యవంతమైన స్థిరమైన జీవితాన్ని కోరుకుంటున్నారు. సాధారణ బ్లూ కాలర్ ఉద్యోగాలకు స్వస్తిపలికి పై స్థాయి హోదాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. జాతీయ బ్రాండ్‌లు, సాంకేతికతలకు ప్రాధాన్యతనిస్తూ 'బై ఇండియన్ (%దీబఎ ×అఎఖుఅ%) సమూహంగా ప్రపంచాన్ని మార్చేస్తున్న ఉత్తేజకరమైన స్టార్టప్లలో పెట్టుబడులకూ దిగుతున్నారు. ఈ వర్గాలను ఆర్థికవేత్తలు' నేటి ఈ భారతీయ కొత్త మధ్యతరగతిని ఉన్నత విద్యావంతులు, ప్రకృష్ట జ్ఞాన కార్మికులు, అధిక వేతన సంపాదితులు, వినియోగదారులు, భౌతిక జీవనశైలీ అనుసారకుల సమూహంగా, వర్గంగా' ఫుల్లర్ %ఉ% నరసింహన్ అభివర్ణించగా, ఎల్.ఫెర్నాండిజ్ 'విభిన్నత, వైవిధ్యంతో కూడుకున్న బహుళ కల్పనల స్రష్టలుగా, ఎకానమీ నిర్దేశించే సామాజిక నిర్మితిపై ఆధిపత్యం చెలాయించే శక్తులు'గా ఉదహరిస్తారు. డిజిటల్ విప్లవం మూలాన ఈ శక్తుల వర్గాల ప్రమేయం మారుమూల పల్లెలకూ ప్రాకింది. ప్రధాని నరేంద్ర మోడీ అన్నట్టు 'దేశంలో పెరుగుతున్న నయా-మధ్య తరగతి భారతీయ ఆకాంక్షలకు శక్తి కేంద్రం (%ూశీఎవతీ ఽశీబంవ%) గా మారింది.' ప్రభావితులైన గ్రామీణులు స్థానిక స్కూళ్లు కాలేజీలను వదిలి టాలెంట్, టెక్నో, ఫౌండేషన్, గ్లోబల్, ఇంటర్నేషనల్ పేర్లతో సొబగులు పోతున్న కార్పొరేట్ సంస్థల్లోకి తరలిపోతున్నారు. దీన్ని మన రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు కొంత అడ్డుకున్నప్పటికీ, గురుకులాల దెబ్బ సాధారణ ప్రభుత్వ స్కూళ్ల మీదే ఎక్కువ పడింది. నియోమిడిల్ క్లాస్ పుణ్యమా అంటూ కార్పొరేట్ విద్యాసంస్థలు పెరిగి వటవృక్షాలైనాయి. మరి, గ్రామాల్లో చిన్న పట్టణాల్లో స్కూళ్లు కాలేజీలు బ్రతకాలంటే, ప్రభుత్వం అడపాదడపా కాగితం కలపలకు గ్రాంటు ఇవ్వడం కాకుండా పూర్తిగా దత్తత తీసుకుని 'గ్లోబల్ ఆపర్చునిటీ ఇండెక్స్, నాణ్యత సూచిక'లకు అనుగుణంగా కరికులం డిజైన్ చేసి నడిపించడమే శరణ్యం.

ఉచితాలకు హద్దు లేదా!

ఉచిత పథకాలు రాజ్యాంగబద్ధమా? అనే అంశం మరలా తెరపైకి వచ్చింది. గతంలో దీనిపై అనేక చర్చలు జరిగాయి. అత్యున్నత న్యాయస్థానం వరకూ వెళ్ళింది. ఎన్నికల సంఘం దీనిని పరిశీలన చేయాలనే సూచనలు వచ్చాయి. ప్రధాన మంత్రి మోడీ అధికారమే పరమావధిగా సంక్షేమాన్ని ఏమాత్రం పెంచని ఉచితాలు ఆర్థికాభివృద్ధికి ఆటంకం అంటూ ప్రకటన కూడా చేశారు. తాజాగా మరలా సుప్రీం కోర్టులో ఈ ఉచితాలు అనుచితం అంటూ ఓ ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది. సుప్రీం కోర్టు కూడా ఈ పిల్ స్వీకరించి దీనిని అత్యంత ప్రాముఖ్యత గల అంశంగా ప్రకటించడం జరిగింది. దేశంలో ఆర్థిక సమతుల్యత చాలా ముఖ్యం. అందరి దగ్గరా సమానంగా డబ్బు ఉండకపోవచ్చు. కనీస అవసరాలైనా అందరికీ తీరేలా ఉండాలన్నది రాజ్యాంగ మౌలిక సూత్రం. ఈ ఉద్దేశం తోనే కొన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. అయితే కాలం గడుస్తున్న కొద్దీ సంక్షేమం అనేది శృతిమించి..ఉచితాలు తెరపైకి వచ్చాయనే అభిప్రాయాలున్నాయి. అన్నం పెడితే ఒక పూట ఆకలి తీరుతుంది. కానీ అన్నం సంపాదించుకునే మార్గం చూపితే జీవితాంతం ఆకలి తీరుతుంది. జీవితాంతం ఆకలి తీర్చే మార్గం చూపడమే నిజమైన అభివృద్ధి. కానీ ప్రభుత్వాలు మాత్రం శాశ్వత పరిష్కారం వైపు కాకుండా తాయిలాలు పేరిట ఉపశమనాలు కల్పిస్తూ సంక్షేమం అని గొప్పగా చెప్పుకుంటున్నాయి. దేశం మొత్తం మీద అన్ని ప్రభుత్వాలు పోటాపోటీగా ఈ రకమైన ఉచిత పథకాల ప్రవాహాన్ని కొనసాగిస్తున్నాయి. అధికారాన్ని దక్కించుకోవడమే పరమావధిగా ఎన్నికల ముందు అమలు సాధ్యంకాని ఉచిత హామీలను ఇచ్చే రాజకీయ పార్టీలు పని చేస్తున్నాయి. దీనికి ఏ రాజకీయ పక్షం కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే వీరు అందరూ కూడా ఒక తానులో ముక్కలే. పదవులే పరమావధిగా అధికారమే అంతిమ లక్ష్యంగా ప్రజలకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తున్నారు. అంతేకాదు ఉచిత వరాల ప్రక్రియ అనేది ఒక వేలం పాటలా తయారు అయింది. ఒక రాజకీయ పక్షం ఒక ఉచితం ప్రకటిస్తే దానిని మించి మరో రాజకీయ పక్షం పోటీగా ప్రకటనలు చేస్తున్నది. శ్రేయోరాజ్య స్థాపనే లక్ష్యంగా గల ప్రభుత్వాలు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడంలో తప్పులేదు. అది ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత కూడా. దేశంలో దారిద్ర్యంతో ఇబ్బందిపడుతున్న, ఆకలి కోరల్లో చిక్కుకున్న ప్రజానీకాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అయితే ఈ బాధ్యత నిర్వహించే సందర్భంలో సంక్షేమం, అభివృద్ధి ఈ రెండూ కూడా జోడెద్దుల బండిలాగ కలిసిమెలిసి ప్రయాణం చేసే రీతిలో ప్రభుత్వాలు నడుచుకోవాలి. దీనిలో ఏ ఒక్కటి విస్మరించినా ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం కావడం ఖాయం. అయినా ప్రస్తుత ప్రభుత్వాలు ఈ లక్ష్యాలను పక్కన పెట్టి అధికారమే పరమావధిగా ఓటు బ్యాంకు రాజకీయాలతో జనాకర్షక ఉచిత పథకాలను ప్రకటిస్తూ ముందుకు పోతున్నాయి. దీని వలన ప్రభుత్వ ఆదాయంలో సగభాగం ఉచిత తాయిలాలకు మిగిలిన సగభాగం ఉద్యోగుల జీతాలకు పోతున్నది. అటువంటప్పుడు అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కడ ఉంటుంది. అభివృద్ధికి సంక్షేమానికి తారతమ్యం లేకుండా పోతూ ఉంది. ప్రజలు గతంలో సమష్టి ప్రయోజనాల కోసం నాయకులను డిమాండ్ చేసే వారు. అది కాలక్రమేణా వ్యక్తిగత ప్రయోజనాల వైపు మరలిపోయింది. దీనిని గ్రహించిన నాయకులు అదే దిశగా ప్రయాణం చేసి ప్రజలను వ్యక్తిగతంగా సంతృప్తి పరచడంలో తలమునకలవుతున్నారు. అయితే ఇవన్నీ ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కాదని నాయకులకు తెలుసు. శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉండాలి. అవి లేకపోతే ఎప్పటికీ పేదరికం అంతం కాదు. అయితే ఆర్థిక అసమానతలు అసాధారణంగా పెరుగుతున్న మన ఎగుడుదిగుడు సమాజంలో అట్టడుగు నుంచే బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. పైగా, మనది సంక్షేమ రాజ్యమని రాజ్యాంగంలో రాసుకున్నాం. అభివృద్ధిలో వారినీ భాగస్వాములు చేసేలా సమ్మిళిత ప్రగతి అవసరం. అందుకై చేపట్టే సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ఆ ముసుగులో యోగ్యతలు, అర్హతలతో నిమిత్తం లేకుండా అమలు చేసే పథకాలు అమలు ఎప్పటికీ సమర్థనీయం కాదు. సమష్టి ప్రయోజనాలు కోసం చేపట్టే ఉచిత పథకాలు అన్నీ ఉత్పాదకమైన విగానే భావించాలి. ఎందుకంటే ఉచిత వైద్యం, ఉచిత విద్య ఇలాంటివి ఉత్పాదకతను మెరుగు పరుస్తాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువుల అందించడం, మధ్యాహ్న భోజన పథకం, అంగన్ వాడీల ద్వారా పిల్లలకు, మహిళలకు పోషకాహారాన్ని అందించడం ఏ ఆధారం లేని వృద్ధులుకు, వితంతువులకు, వికలాంగులకు ఇచ్చే ఫించన్, రైతు బంధు, రైతు భరోసా వంటి పథకాలు వలన ఎన్నో సత్ఫలితాలు వస్తున్నాయి. ఇటువంటి వాటిని లక్ష్యం నెరవేరే వరకూ ఎప్పటికీ కొనసాగించాలి. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పరు. అదే మీరు ఒక కులానికి చెందిన వారు మీ వయసు ఇంత దాటితే నగదు బదిలీ చేస్తాం అనే పథకాలు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప సామాజిక సంక్షేమాన్ని పెంచవు. అయితే దీనికి భిన్నంగా మా ప్రభుత్వం అధికారం లోనికి వస్తే కలర్ టివి ఇస్తాం. మిక్సీ ఇస్తాం, మొబైల్ ఫోన్ ఇస్తాం, గ్రైండర్ ఇస్తాం, స్కూటీ ఇస్తాం, బంగారం ఇస్తాం అంటూ కొన్ని ప్రభుత్వాలు ప్రకటిస్తు న్నాయి. వినోదం, విలాసాలను ఉచితంగా ఇవ్వడం సంక్షేమం అవుతుందా? మతపరమైన యా

ఓటు వేయకుంటే మీ బ్యాంక్ ఖాతా నుంచి రూ.350 కట్

ఢిల్లీ: ఓటు హక్కు వజ్రాయుధం అంటారు. తమ అమూల్యమైన ఓటు హక్కును ఉపయోగించుకోని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని పెద్దలు సూచిస్తుంటున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించబడుతుంది. కొందరు ఓటును వినియోగించుకోవడం హక్కుగా భావించి పండుగ చేసుకుంటుండగా.. మరికొందరు మాత్రం దండుగలా భావిస్తున్నారు. ఓటేసే రోజు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఆఫీసులు సెలవులు సైతం ఇస్తున్నా.. ఇంట్లోనే కూర్చుంటున్నారు తప్పా.. పోలింగ్ కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదు చాలామంది ఓటర్లు. ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లో ఇలాంటి బద్ధకస్తుల సంఖ్య ఎలక్షన్.. ఎలక్షన్ నాటికి పెరుగుతోంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఓ పేపర్ క్లిప్ తెగ వైరల్‌గా మారింది. దాని సారాంశం ఏంటంటే.. "ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేయకపోతే మీ మొబైల్ నంబర్‌కు లింక్ చేసిన బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.350 కట్ అవుతాయి. ఒకవేళ బ్యాంక్ ఖాతాలేని వాళ్లు అయితే వాళ్లు ఫోన్ రీఛార్జ్ చేయించుకుంటే ఆ రీఛార్జ్‌ల నుంచి డబ్బులు కట్ అవుతాయి. దీనిపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం కోర్టు నుంచి అనుమతి తీసుకుంది. ఆధార్ కార్డు ద్వారా ఓటు వేయని వాళ్లని గుర్తించి ఖచ్చితంగా డబ్బులు కట్ చేస్తామని ఎన్నికల కమిషన్ ప్రతినిధి తెలిపారు. దీనిపై కోర్టులో పిటిషన్ వేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదు" అంటూ ఓ పేపర్ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే ఇది నిజమైన పేపర్ క్లిప్ కాదని స్పష్టంగా అర్థం అవుతుంది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫేక్ పేపర్ క్లిప్ తయారు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇప్పటి వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ సైతం ఇలాంటి ప్రకటనలు చేయలేదు. అయితే ఈ ప్రకటనపై నెటిజన్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. ఫేక్ అయినా కరెక్ట్‌గా చెప్పారని అభిప్రాయపడుతున్నారు. ఓటేయమని సెలవు ఇస్తే.. తిని, తాగి ఇంట్లో పడుకుంటూ ఓటేయడానికి మాత్రం బయట అడుగుపెట్టరని తిట్టిపోస్తున్నారు. నిజంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఇలా ఓటుహక్కును వినియోగించుకోని వారి నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేసేలా చట్టం చేయాలని కోరుతున్నారు.

చైనా, జపాన్‌లలో భూకంపం



ఢిల్లీ : తైవాన్‌లో భూకంపం సంభవించిన విషయం మరువక ముందే చైనా, జపాన్‌లలో భూకంపం వచ్చింది. వాయువ్య చైనాలోని కింగ్‌హై ప్రావిన్స్‌లోని మంగ్యా నగరంలో గురువారం తెల్లవారుజామున 5.5 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు చైనా భూకంప నెట్‌వర్క్ సెంటర్ (సీఈఎన్‌సీ) తెలిపింది. 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నమోదైనట్టు వెల్లడించింది. మరోవైపు జపాన్‌లో హెూన్షు తూర్పు తీరంలో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు యూరోపియన్-మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ తెలిపింది. దీని భూకంప కేంద్రం 32కిలోమీటర్ల లోతుతో నమోదైనట్టు పేర్కొంది. అయితే ఈ రెండు భూకంపాలకు సంబంధించిన ప్రాణనష్టం, ఆస్తి నష్టం వివరాలను అధికారులు వెల్లడించలేదు. చైనా పొరుగున ఉన్న తైవాన్‌లో బుధవారం 7.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అనంతరం అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే చైనా, జపాన్‌లలో ప్రకంపనలు రావడంతో ఆందోళనలు నెలకొన్నాయి. తైవాన్‌లో ఇప్పటివరకు తొమ్మిది మంది మరణించగా..1000 మందికి పైగా గాయపడ్డట్టు తెలుస్తోంది. 100కు పైగా భవనాలు, పలు రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి. 50 మందికి పైగా గల్లంతుకాగా..అందులో ఇద్దరు భారతీయులు సైతం ఉన్నారు. అధికారులు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

మోడీకి కేజ్రీవాల్ షాక్.. ఢిల్లీ ముఖ్యమంత్రి ఎవరంటే?

ఢిల్లీ : ఢిల్లీ ప్రభుత్వ మద్యం విధానానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీహార్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. దీంతో ఆయన జైలు నుంచి పరిపాలన కొనసాగిస్తారని ఆప్ నాయకులు చెబుతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేస్తే ముఖ్యమంత్రి పదవి కోసం అతని భార్య సునీతా కేజ్రీవాల్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది.

లాలూ చూపిన బాటలో

ప్రస్తుతం ఆమె రాజకీయాలకు దూరంగానే ఉన్నారు. అయితే భర్తను అరెస్ట్ చేయడంతో బీజేపీపై విమర్శల దాడి పెంచారు. తదుపరి ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమే అవుతారంటూ వార్తలు వస్తున్నాయి. అవినీతి కేసులో అరెస్టయిన లాలూప్రసాద్ యాదవ్ కు బదులుగా ఆయన భార్య రబ్రీదేవి గతంలో బీహార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. అదేదారిలో సునీత పయనిస్తారంటున్నారు.

ప్రజల్లో ఆదరణ

ప్రస్తుతం దీనికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. ఐఆర్ఎస్ అధికారిణిగా గతంలో విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆమెకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోంది. ఎన్నికల ప్రజారంలో కూడా పాల్గొన్నారు. ఆప్ ప్రధాన నేతలైన సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియా కూడా జైలులో ఉండటంతో సునీత సీఎం పగ్గాలు చేపట్టే అవకాశం ఉందంటున్నారు.

జైలు నుంచే అరవింద్ ప్రభుత్వాన్ని నడపాలంటూ ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఆప్ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు సునీతా కేజ్రీవాల్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రెండుకోట్ల మంది ప్రజలు ఆప్ వెంటే ఉన్నారని, అరవింద్ తన పదవికి రాజీనామా చేయవద్దని కోరారు. ఈ సమావేశానికి మంత్రులతో సహా 55 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మరో నలుగురు మాత్రం ఢిల్లీలో లేరు. మిగిలిన ముగ్గురు తీహార్ జైలులో ఉన్నారు. తమ సందేశాన్ని కేజ్రీవాల్ కు తెలియజేయాలని వారంత సునీతను కోరారు.

రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణం చేసిన సోనియా గాంధీ

న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలుగా ప్రమాణస్వీకారం చేశారు. ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ సోనియా గాంధీ చేత ప్రమాణం చేయించారు. సోనియా గాంధీ రాజస్థాన్ రాష్ట్రం నుంచి ఏకగ్రీవంగా రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. సోనియాగాంధీతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కాంగ్రెస్ కోశాధికారి అజయ్ మాకెన్ ప్రమాణ స్వీకారం చేశారు. మరో వైపు తెలుగు రాష్ట్రాల్లో గెలుపొందిన అభ్యర్థులు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేశారు. రాజ్యసభ సభ్యులుగా వైఎస్సార్‌సీపీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు, మేడా రఘునాథ్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ ప్రమాణం స్వీకారం చేయించారు. తెలంగాణ నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. వద్దిరాజు రవిచంద్ర తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

వేధింపులతో ప్రతిపక్షాల ఉక్కిరిబిక్కిరి

- అరెస్టులు, నిర్బంధాలు
- నోటీసులు... ఖాతాల స్తంభనతో అష్టదిగ్బంధం
- కరపత్రాలు, పోస్టర్లకూ డబ్బు లేని దుస్థితి
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న రాజ్యాంగ సంస్థలు



న్యూఢిల్లీ:దేశంలో ప్రజాస్వామ్యం అంతరించిపోతోందా జరుగుతున్న పరిణామాలను గమనిస్తే ఈ ప్రశ్నకు అవుననే సమాధానం వస్తోంది. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేందుకు ప్రభుత్వంలోని అన్ని విభాగాలు%శా%పాలనా యంత్రాంగం, పోలీసులు, ఈడీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆదాయపన్ను శాఖ %శా% తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. న్యాయ వ్యవస్థ సైతం కొంత మేర ఇందులో భాగస్వామి అవుతోంది.

వెంటాడి.. వేటాడుతూ

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు సైతం కటకటాలు లెక్కబెడుతున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీకి చెందిన ఓ సీనియర్ నేత పరిస్థితి కూడా అంతే. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ రెండు నెలలుగా జైలు జీవితం గడుపుతున్నారు. మిగిలిన ప్రతిపక్ష నేతలను కూడా ఏ క్షణంలో అయినా, ఏ కారణం చేతనైనా అరెస్ట్ చేయవచ్చు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రినాటేను మహిళా కమిషన్, ఎన్నికల కమిషన్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్ర ప్రభుత్వానికి చెందిన అన్ని విభాగాలు కొంతకాలంగా వెంటాడుతున్నాయి. ఆమెను జైలుకు పంపేందుకు ప్రయత్నిస్తున్నాయి. సుప్రియ సోషల్ మీడియా అకౌంటులో వచ్చిన ఓ వ్యాఖ్య దీనింతటికీ కారణం. తన సోషల్ మీడియా అకౌంటును దుర్వినియోగం చేసి, ఎవరో ఈ వ్యాఖ్య పెట్టారని ఆమె వివరణ ఇచ్చారు. అందుకు క్షమాపణ కూడా చెప్పారు. ఆ వ్యాఖ్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని పదేపదే అన్నారు. అయినా ఆమెను వదలడం లేదు.

పార్టీలనూ వదలడం లేదు

నాయకులనే కాదు%శా%పార్టీలనూ కేంద్ర దర్యాప్తు సంస్థలు, అధికారులు వదిలిపెట్టడం లేదు. రూ.11 కోట్ల పన్ను బకాయి చెల్లించాలంటూ సీపీఐకి నోటీసు ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్కు ఏకంగా పదిహేను నోటీసులు అందాయి. రూ.1,800 కోట్ల పన్ను బకాయిలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి తాఖీదు పంపారు. తనకు రావాల్సిన బకాయిలు రాబట్టుకునేందుకు అంతకుముందే ఆదాయపన్ను శాఖ కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేసింది. ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. మీ బ్యాంక్ ఖాతా నుండి ఏ ప్రభుత్వ విభాగమైనా ఎలా సొమ్మును విత్డ్రా చేసుకుంటుంది? ఆదాయపన్ను శాఖకు బీజేపీ ఏమైనా బకాయి పడిందా అనే విషయంపై ఏ కార్పొరేట్ మీడియా సంస్థ అయినా అధికారులను ప్రశ్నిస్తోందా?

బీజేపీలో కలిసిపోయిన ప్రభుత్వ విభాగాలు

ఈవీఎంలపై కూడా నిపుణులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎన్నికల కమిషన్ మాత్రం తన వైఖరిని ఏ మాత్రం మార్చుకోవడం లేదు. ఎన్నికల ప్రక్రియే అవినీతిలో కూరుకుపోయినప్పుడు, పక్కదారి పట్టినప్పుడు ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందని ఎలా ఆశించగలం? దేశంలో కార్పొరేట్ మీడియా గత పది సంవత్సరాలుగా బీజేపీ కొమ్ము కాస్తోంది. ప్రతిపక్షాల వాణిని వినిపించకుండా చేస్తోంది. అధికార పార్టీ నిరంకుశంగా వ్యవహరించినప్పుడు మిగిలిన సంస్థలు కలసికట్టుగా ప్రజాస్వామ్య, రాజ్యాంగ ప్రక్రియల రక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వంలోని అన్ని అంగాలూ బీజేపీలో కలిసిపోతే ఇక అడిగేవారెవరు? చివరికి సైనికాధికారులు కూడా బీజేపీ భాషలోనే మాట్లాడుతున్నారు. ఇది ఆశ్చర్యకరం, ఆందోళనకరం.

జైలా ? దర్యాప్తు సంస్థ కార్యాలయమా?

ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే స్వేచ్ఛగా, నిస్పాక్షికంగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇప్పటి వరకూ లోక్సభ ఎన్నికలను అవినీతిమయం చేశాయంటూ ప్రభుత్వాలపై ఆరోపణలేవీ రాలేదు. అధికార పార్టీకి తప్పనిసరిగా కొన్ని ప్రయోజనాలు ఉంటాయి. అయినా ప్రతిపక్షాల విషయంలో నిస్పాక్షికంగానే వ్యవహరించే వారు. దేశంలో నియంతలా పేరు తెచ్చుకున్న ఇందిరాగాంధీ సైతం ఎమర్జెన్సీ తర్వాత ప్రతిపక్ష నాయకులను జైళ్ల నుండి విడుదల చేశారు. ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు జైలులోనో లేదా దర్యాప్తు సంస్థల కార్యాలయాలలోనే ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది.

సర్కారు సొమ్ముతో ప్రచారం

ఇన్ని కుట్రలు, కుతంత్రాలు చేస్తూ బీజేపీకి పోటీయే లేదని చెప్పుకుంటున్నారు. ప్రధానమంత్రికి విశేషంగా ప్రచారం కల్పిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత మోడీ భూటాన్లో పర్యటించి ప్రభుత్వ అవార్డును అందుకున్నారు. ఆ విధంగా ఆయన ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం చేసుకుంటున్నారు.

నిధుల కొరతలో కాంగ్రెస్

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలోనే ఆదాయపన్ను శాఖ నిద్ర లేచినట్లు కన్పిస్తోంది. ఎన్నికల ప్రచారం కోసం రాజకీయ పార్టీలు వనరుల సమీకరణకు ప్రయత్నిస్తున్న తరుణంలోనే ఈ శాఖ రంగంలోకి దిగింది. దానికి డబ్బు కావాలి. దానితో పాటు తమ అధినేతల ప్రాపకం కూడా కావాలి. చివరికి పరిస్థితి ఎలా తయారైందంటే పార్టీ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి జీతాలు చెల్లించడానికి కాంగ్రెస్ వద్ద డబ్బే లేకుండా పోయింది. ఎన్నికల ప్రచారానికీ సొమ్ము లేదు. కనీసం కరపత్రాలు, పోస్టర్లు ముద్రించడానికి లేదా నేతల రైలు, విమాన ప్రయాణ టిక్కెట్లు కొనుగోలు చేయడానికి కూడా పైసలు లేని పరిస్థితి.

ప్రశ్నించలేకపోతున్న మీడియా, ఈసీ

పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేయడానికి నాయకులు ఓ వైపు సంసిద్ధులవుతుంటే మరోవైపు వివిధ దర్యాప్తు సంస్థలు ఒక దాని వెంట మరొకటి సమన్లు జారీ చేస్తూ చీకాకు కలిగిస్తు న్నాయి. తమ ఎదుట హాజరు కావాలంటూ తాఖీదులు పంపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష నేతలు ఇక ఎలా ప్రచారానికి వెళతారు? ఇంత జరుగుతుంటే ప్రజలు మౌనంగా చూస్తూ ఉండి పోవాల్సిందేనా? కార్పొరేట్ మీడియా ఎందుకు ప్రశ్నించదు? ఆ సంస్థలను ఎన్నికల కమిషన్ ఎందుకు నియంత్రించదు? న్యాయస్థానాలు ఎందుకు జోక్యం చేసుకోవు? దాడులు, ఆంక్షలు, అరెస్టులు, వేధింపులు ఎదుర్కొంటున్న ప్రతిపక్ష నేతలు తమ తమ పార్టీలను వదిలేసి ఎందుకు వెళ్లిపోతున్నారో, ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారో అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు.

ప్రతిపక్షాల చేతులు కట్టేసి%శా

%ఐదు సంవత్సరాల విచారణ తర్వాత ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది%శా%అది కూడా సార్వత్రిక ఎన్నికలకు ముందు. అప్పటికే బీజేపీ ఖాతాలో వేల కోట్ల రూపాయలు జమ అయ్యాయి. ఆ విషయంలో ప్రతిపక్ష పార్టీలు దానితో పోటీ పడలేకపోయాయి. ఒకవేళ ఆయా పార్టీలకు కొద్దో గొప్పో నిధులు అందినా వాటిని దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకుంటున్నాయి. ఇప్పుడు ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. కానీ జరుగుతోంది ఏమిటి? ప్రతిపక్షాల చేతులు కట్టేశారు. ఇక ఆయా పార్టీల నాయకులు ప్రచారంలో బీజేపీతో ఎలా పోటీ పడగలరు?

గ్రామీణ బతుకింతే

- పెరుగుతున్న ఉపాధి డిమాండ్
- తక్కువ వేతనాలు
- ధరలకు అనుగుణంగా పెరగని వేతన రేట్లు

న్యూఢిల్లీ : 'ఉపాధి' కోసం డిమాండ్ పెరగడం కొనసాగుతున్న గ్రామీణ కష్టాలను స్పష్టం చేస్తుంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)లో పని కోసం డిమాండ్లో గణనీయమైన పెరుగుదలను నమోదు చేసుకుంది. ఇది కరోనా మహమ్మారి ముందు స్థాయిలను అధిగమించింది. అంతేకాక, గత దశాబ్దంలో గ్రామీణ వేతనాల రేట్లు తక్కువగా ఉన్నాయి. ఆహార ద్రవ్యోల్బణం డిసెంబరులో దాదాపు 10 శాతం వద్ద నమోదైంది. గత కొన్నేండ్లుగా 5 నుంచి 6 శాతం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామీణ వేతన రేట్లు పెరగలేదు. ఇది బహుశా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వస్తువుల డిమాండ్ను ప్రతిబింబిస్తుంది.

'ఉపాధి'కి పెరిగిన డిమాండ్

ఉపాధి హామీ చట్టం 2023-24లో 305.2 కోట్ల వ్యక్తిగత రోజులను నమోదు చేసింది. ఇది 2022-23లో 293.7 కోట్లుగా ఉంది. ఇది కొనసాగుతున్న గ్రామీణ కష్టాలను, నగరాల్లో ఉద్యోగ అవకాశాల కొరతను సూచిస్తుంది. దేశం మహమ్మారి నుండి బయటపడిన మొదటి సంవత్సరం 2022-23 కాబట్టి తగ్గుదల అంచనాలు ఉన్నప్పటికీ, 2023-24లో దాదాపు 12 కోట్ల వ్యక్తిగత రోజుల డిమాండ్ పెరగడం గమనించవచ్చు. 2022-23లో వ్యక్తిగత రోజులు 2019-20 కంటే 28.4 కోట్లు ఎక్కువ. 2023-24లో ఇప్పటి వరకు దాదాపు 40 కోట్లు పెరిగాయి. 2020-21 మహమ్మారి బారిన పడిన సంవత్సరంలో పని ఉత్పత్తి 389.9 కోట్ల వ్యక్తిగత రోజుల ఆల్-టైమ్ రికార్డు నమోదు చేసుకుంది. ఆపై 2021-22లో 363.2 కోట్లకు పడిపోయింది. ఉపాధి హామీ పనికి అధిక డిమాండ్ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాల కొరతను సూచిస్తుంది.

ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉపాధి హామీ కోసం తక్షణ సహాయంగా అదనంగా రూ. 3,400 కోట్లను విడుదల చేసింది. 2023-24 కోసం సవరించిన అంచనా రూ. 86,000 కోట్ల కంటే ఎక్కువ, పని డిమాండ్ అంచనాలను అధిగమించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 89,400 కోట్లు ఉపాధి హామీ కేటాయింపులు చేసింది. అంతకు ముందు సంవత్సరానికి రూ. 90,806 కోట్లు ఉంది.

తగ్గిన గ్రామీణ వేతనాలు

పెరుగుతున్న ఆహార ధరలకు అనుగుణంగా గ్రామీణ వేతనాలు పెరగడం లేదు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) డేటా ప్రకారం పురుషుల సగటు గ్రామీణ వేతన రేటు 2008-09 నుండి 2013-14 వరకు రెండంకెలలో ఉండగా, తరువాతి సంవత్సరాల్లో ఇది గణనీయంగా తగ్గింది. 2013-14లో ఇది 27.98 శాతం ఉండగా, 2021-22లో 4.46 శాతానికి, 2022-23లో 5.86 శాతానికి తగ్గింది. సీఎంఐఈ డేటా ప్రకారం, మహిళల పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. 2013-14లో మహిళల వేతన రేటు 25.25 శాతంగా ఉంది. ఇది 2021-22 5.4 శాతం, 2022-23లో 6.24 శాతానికి తగ్గింది.

విపత్తు నిధుల విడుదలకు ఆదేశించండి

- సుప్రీంను ఆశ్రయించిన తమిళనాడు
- కేంద్ర వైఖరిపై మండిపాటు
- కపట ప్రేమ చూపుతోందని ఆక్షేపణ
- నిధుల నిలిపివేత హక్కుల ఉల్లంఘనే
- అది చట్టవిరుద్ధం%శా% ఏకపక్షం

న్యూఢిల్లీ : విపత్తు సహాయ నిధుల కోసం, జాతీయ విపత్తుల కోసం ఉద్దేశించిన ఆర్థిక సాయాన్ని విడుదల చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించా లంటూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో కర్నాటక కూడా న్యాయస్థానంలో ఇదే రకమైన పిటిషన్ దాఖలు చేసింది. జాతీయ విపత్తు సహాయ నిధులను కేంద్రం నిలిపివేసిందని తమిళనాడు తన పిటిషన్లో ఆరోపించింది. తమిళ నాడు పిటిషన్కు ప్రాధాన్యత ఉన్నందున త్వరలోనే విచారణకు వస్తుందని సుప్రీం కోర్టు రిజిస్ట్రీ, సిబ్బంది వర్గాలు తెలిపాయి. కరువుతో విలవిలలాడుతున్న కర్నాటకకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడం లేదని ఆరోపిస్తూ న్యాయం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో సుప్రీంకోర్టు తలుపు తట్టిన విషయం తెలిసిందే. కాగా తమకు తక్షణ తాత్కాలిక సాయంగా రూ.2,000 కోట్లు అందించేలా చూడాలని తమిళనాడు ప్రభుత్వం కోరింది. ఇటీవల సంభవించిన వరదలు, తుఫాను కారణంగా జరిగిన నష్టానికి రూ.35,000 కోట్లు విడుదల చేసేలా కేంద్రాన్ని వెంటనే ఆదేశించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది. నివేదికలపై చర్యలు తీసుకోవడంలోనూ, ఆర్థిక సాయం విడుదలకు నిర్ణయం తీసుకోవడంలోనూ కేంద్రం విఫలమైందని తమిళనాడు ఆరోపించింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 21 కింద పౌరులకు లభించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని విమర్శించింది. కేంద్రం చర్య చట్టవిరుద్ధం, ఏకపక్షం అని అభివర్ణించింది. గతంలో కూడా అనేక సందర్భాలలో సాయం కోసం కేంద్రాన్ని అభ్యర్థించామని, అయితే కేంద్రం మొండిచేయి చూపిందని తమిళనాడు ప్రభుత్వం తన పిటిషన్లో వివరించింది. తుఫాను, అసాధారణ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రం జంట విపత్తులు ఎదుర్కొన్నదని, అయినప్పటికీ కేంద్రం సాయం అందించి తమను ఆదుకోలేదని తెలిపింది. 'నిధుల విడుదలలో జాప్యం చేయడం సమర్థనీయం కాదు. రాష్ట్రాలకు సాయం అందించడంలో తేడా చూపడం వర్గ వివక్షే అవుతుంది. కపట ప్రేమ చూపడం జాతీయ విపత్తు నిర్వహణ విధానాన్ని ఉల్లంఘించడమే అవుతుంది' అని పేర్కొంది. జాతీయ విపత్తుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసిన అంతర్ మంత్రిత్వ శాఖల బృందం ఇచ్చిన నివేదికపై కూడా కేంద్రం చర్యలు తీసుకోలేదని మండిపడింది. దీనివల్ల రాష్ట్రంలో అభివృద్ధి కార్యకలాపాలకు విఘాతం కలిగిందని, రాష్ట్ర ప్రజలు మానసిక వేదనను, ఇబ్బందులను అనుభవించారని తమిళనాడు ప్రభుత్వం తన పిటిషన్లో తెలిపింది.

ఆర్సీబీ వరుస వైఫల్యాలపై ఏబీడీ కీలక వ్యాఖ్యలు..

ఐపీఎల్-2024లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ప్రదర్శనపై ఆ జట్టు మాజీ ఆటగాడు, సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ స్పందించాడు. తాజా ఎడిషన్‌ను ఆర్సీబీ మరీ చెత్తగా ఏమీ ఆరంభించలేదని.. అలా అని అంతగొప్పగా ఏమీ రాణించడం లేదని పేర్కొన్నాడు. కాగా ఐపీఎల్ పదిహేడో సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆర్సీబీ- డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడింది. చెపాక్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయింది. అనంతరం.. సొంతమైదానం చిన్నస్వామి స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై గెలిచి సత్తా చాటింది. కానీ.. ఆ తదుపరి వరుసగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో చిత్తుగా ఓడి విమర్శల పాలైంది. ఓపెనర్ విరాట్ కోహ్లి తప్ప ఇతర ప్రధాన బ్యాటర్లు ఎవరూ పెద్దగా రాణించకపోవడం వల్ల వరుస ఓటములు మూటగట్టుకుంది. ఈ నేపథ్యంలో ఏబీ డివిలియర్స్ ఆర్సీబీ ఆట తీరుపై యూట్యూబ్ వేదికగా తన అభిప్రాయాలు పంచుకున్నాడు. "ఆర్సీబీ ప్రదర్శన మరీ చెత్తగానూ.. అంత గొప్పగానూ లేదు. కనీసం ఇంకో రెండు మ్యాచ్‌లలో గెలిస్తేనే వాళ్లు తిరిగి పుంజుకోగలరు. రేసులో ముందుకు వెళ్లగలరు. విరాట్‌కు ఈ సీజన్‌లో శుభారంభమే లభించింది. అతడు ఇదే జోరును కొనసాగించాలని కోరుకుంటున్నాను. మిడిల్ ఓవర్లలో అతడి అవసరం ఆర్సీబీకి ఎంతగానో ఉంది. మొదటి ఆరు ఓవర్లలో అతడు దంచికొడుతుంటే చూడటం బాగుటుంది. ఫాఫ్ కూడా కాస్త రిస్క్ తీసుకోవాల్సిందే. ఏదేమైనా విరాట్ 6- 15 ఓవర్ల వరకు క్రీజులో ఉంటేనే ఆర్సీబీ అనుకున్న లక్ష్యాలను సాధించగలదు" అని ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. కాగా ఆర్సీబీ 'స్టార్' బ్యాటర్లు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్, గ్లెన్ మాక్స్‌వెల్, కామెరాన్ గ్రీన్, రజత్ పాటిదార్ ఇంత వరకు బ్యాట్ ఝుళిపించలేకపోయారు. ఇక తదుపరి బెంగళూరు జట్టు శనివారం రాజస్తాన్ రాయల్స్‌తో తలపడనుంది. జైపూర్ వేదికగా ఏప్రిల్ 6న ఈ మ్యాచ్ జరుగనుంది.యాత్రను కొనసాగిస్తోంది. వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసిన నైట్ రైడర్స్.. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది. బుధవారం వైజాగ్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 106 పరుగుల తేడాతో కేకేఆర్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 272 పరుగుల రికార్డు స్కోర్‌ను సాధించింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ 166 పరుగులకే కుప్పకూలింది. అయితే గెలుపు జోష్‌లో ఉన్న కేకేఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీతో మ్యాచ్‌లో ఆ జట్టు యువ పేసర్ హర్షిత్ రాణా గాయపడ్డాడు. బంతిని ఆపే క్రమంలో రాణా కుడి భుజానికి గాయమైంది. దీంతో అతడు మ్యాచ్ మధ్యలోనే ఫీల్డ్‌ను వదిలివెళ్లిపోయాడు. ఆ తర్వాతి మరి అతడు ఫీల్డింగ్ రాలేదు. అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో రాణా కనీసం ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. మ్యాచ్ అనంతరం అతడిని స్కానింగ్ తరలించినట్లు తెలుస్తోంది. ఇంకా అతడి గాయంపై ఎటువంటి అప్‌డేట్ కేకేఆర్ ఫ్రాంచైజీ నుంచి రాలేదు. ఒక వేళ అతడి గాయం తీవ్రమైనదిగా తేలితే ఏప్రిల్ 8న చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌కు దూరమయ్యే ఛాన్స్ ఉంది. రాణా ఇప్పటివరకు మూడు మ్యాచ్‌ల్లో 5 వికెట్లు పడగొట్టాడు.

టీ20 సిరీస్ కూడా ఆస్ట్రేలియాదే..

మహిళల క్రికెట్‌లో ఆస్ట్రేలియా జైత్రయాత్ర కొనసాగుతుంది. ఆసీస్ మహిళా టీమ్ ఇంటాబయటా అన్న తేడా లేకుండా, ఫార్మాట్లకతీతంగా వరుస విజయాలతో దూసుకుపోతుంది. తాజాగా ఆసీస్ ఖాతాలో మరో రెండు సిరీస్‌లు చేరాయి. ఆసీస్.. బంగ్లాదేశ్‌ను వారి సొంత దేశంలో మట్టికరిపించి వన్డే, టీ20 సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. 3 వన్డేలు, 3 టీ20ల సిరీస్‌ల కోసం బంగ్లాదేశ్‌లో పర్యటించిన ఆస్ట్రేలియా.. తొలుత వన్డే సిరీస్‌ను, తాజాగా టీ20 సిరీస్‌ను 3-0 తేడాతో ఊడ్చేసింది. టీ20 సిరీస్‌లో భాగంగా ఇవాళ (ఏప్రిల్ 4) జరిగిన మూడో మ్యాచ్‌లో ఆసీస్ 77 పరుగుల తేడాతో జయకేతనం ఎగురవేసింది. ఇదివరకే సిరీస్ కైవసం చేసుకోవడంతో నామమాత్రంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఆసీస్ ఆల్‌రౌండ్ షో చేసి గ్రాండ్ విక్టరీని సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. హీలీ (45), మెక్‌గ్రాత్ (44 నాటౌట్) రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. బంగ్లా బౌలర్లలో నహీద అక్తర్ 3 వికెట్లతో సత్తా చాటింది ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్.. తైలా వ్లేమ్నిక్ (3/12), జార్జియా వేర్హమ్ (2/1), సోఫీ మోలినెక్స్ (1/15) ధాటికి 18.1 ఓవర్లలో78 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. బంగ్లా ఇన్నింగ్స్‌లో నిగార్ సుల్తాన్ (32) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆసీస్ భారీ విజయాలు సాధించింది. దీనికి ముందు జరిగిన వన్డే సిరీస్‌ను సైతం ఆస్ట్రేలియా 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.

నటరాజన్ బర్త్‌డే వేడుకలో

సడెన్‌గా ఎంట్రీ ఇచ్చిన స్టార్ హీరో

టి నటరాజన్.. భారత క్రికెట్? టీమ్‌లో యార్కర్ కింగ్‌గా గుర్తింపు ఉంది. నేడు (ఏప్రిల్ 4) ఆయన 33వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తుండటంతో తనతో పాటు ఉన్న ఆటగాళ్లతో తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ వేడుకల్లో స్టార్ హీరో అజిత్ సడన్ ఎంట్రీ ఇచ్చి షాకిచ్చాడు. నటరాజన్ పుట్టినరోజు వేడుకలకు అజిత్ ఎంట్రీ ఎలా జరిగిందంటే.. ఏప్రిల్ 5న సన్‌రైజర్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ఈ క్రమంలో టీమ్ అంతా ఒక స్టార్ హోటల్‌లో బస చేసింది. నేడు నటరాజన్ పుట్టినరోజు కావడంతో టీమ్ సభ్యులు కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. ఇకపోతే సన్‌రైజర్స్ బస చేసిన హోటల్‌లోనే హీరో అజిత్ కూడా ఉన్నారు. నటరాజన్ పుట్టినరోజు విషయాన్ని తెలుసుకున్న ఆయన ఆ వేడుకల్లో హఠాత్తుగా ఎంట్రీ ఇచ్చారు. ఆ సమయంలో అజిత్‌ను చూసిన వారందరూ షాక్ అయ్యారు. ఇంతలో అజిత్ కేక్ కట్ చేసి నటరాజన్‌కు తినిపించాడు. తన అభిమాన హీరో అజిత్‌తో ఈ పుట్టినరోజు జరుపుకోవడం తన జీవితంలో మరిచిపోలేనదని నటరాజన్ పేర్కొన్నాడు. అదే సమయంలో క్రికెట్ మాజీ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ కూడా ఉన్నారు. వారందరూ అజిత్‌తో కలిసి ఫోటోలు దిగి ఎంజాయ్ చేశారు. అందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గత కొన్నాళ్లుగా గాయాలతో బాధపడుతున్న నటరాజన్ ఈ ఏడాది ఐపీఎల్‌లో రీఎంట్రీ ఇచ్చి బాగా ఆడుతున్నాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో మెరిసిన యువ కిషోరం నటరాజన్. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరుపన రాణిస్తూ నట్టూగా పేరు పొందాడు, ఐపీఎల్‌లో యార్కర్లతో అదరగొట్టి, టీమిండియాలో ఊహించని విధంగా ఎంట్రీ ఇచ్చాడు. నెట్‌బౌలర్ నుంచి టీమ్‌ఇండియా పేసర్ స్థాయికి ఆయన ఎదిగాడు. నటరాజన్ సేలం సమీపంలోని చిన్నపంబట్టి అనే గ్రామానికి చెందినవాడు. నటరాజన్ కెరియర్ ప్రారంభంలో తన అమ్మగారు అదే గ్రామంలో కూరగాయలు అమ్ముతుండగా.. తండ్రి ఓ కూలీ. బస్సు ఎక్కేందుకు రూ.5 లేని పరిస్థితి నుంచి నేడు తమ కుటుంబాన్ని ఈ స్థాయికి తీసుకొచ్చాడని ఓ సందర్భంలో తన అమ్మగారు సగర్వంగా చెప్పుకొచ్చారు.

రోహిత్ శర్మ పక్కన 'మిస్టరీ గర్ల్'...

విమానంలో.. ముంబై ఇండియన్స్ జట్టుతో ఫొటోలతో ఒక్కరోజులోనే ఇంటర్నెట్‌లో సంచలనంగా మారింది ఓ అమ్మాయి. ముఖ్యంగా ముంబై మాజీ సారథి, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో ఆమె ఉన్న ఫొటో విస్తృతంగా వైరల్ అయింది. దీంతో ఈ మిస్టరీ గర్ల్ ఎవరా అంటూ ఆరా తీయడం మొదలుపెట్టారు నెటిజన్లు!.. మరి ఈ బ్యూటీ ఎవరు?!.. ఆమె పేరు సేజల్ జైస్వాల్. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించిన సేజల్.. మోడల్‌గా రాణిస్తూ నటిగా అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. యే దిల్ మాంగే మోర్ షోతో 2022లో బుల్లితెరపై అరంగేట్రం చేసిన ఆమె.. ధాకడ్ సినిమాలోనూ మెరిసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో సేజల్‌కు లక్ష మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. అయితే, ముంబై ఇండియన్స్ జట్టుతో ఫొటోలు వైరల్ అయిన తర్వాతే చాలా మందికి ఈ ముద్దుగుమ్మ గురించి తెలిసింది. అయితే, తనకు 'మిస్టరీ గర్ల్' అనే ట్యాగే నచ్చిందంటోంది సేజల్. "ఆ మరుసటి రోజు ఉదయం లేవగానే నా ఫోన్ మొత్తం నోటిఫికేషన్లతో నిండిపోయింది. నేనెవరో తెలియజేసే ఓ రీల్ చూడగానే నేను ఆశ్చర్యపోయాను. ఏదేమైనా మిస్టర్ గర్ల్‌గానే ఉండి ఉంటే మరింత సరదాగా ఉండేది" అని సేజల్ జైస్వాల్ చెప్పుకొచ్చింది. ఇక ఆరోజు తనకు ముంబై జట్టుతో ఫొటోలు దిగే అవకాశం రావడం గురించి చెబుతూ.. "చార్టెర్డ్ ఫ్లైట్స్ పీఆర్ కన్సల్టెంట్‌గా ఉన్నాను. అందుకే ఐపీఎల్ జట్లతో మమేకం అయ్యే అవకాశం నాకు ఉంది. ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి టీమ్‌లను కలవచ్చు. క్రికెట్ అభిమానిగా.. నేరుగా వాళ్లందరినీ కలుసుకోవడం అద్భుతంగా అనిపిస్తోంది" అని సేజల్ పేర్కొంది.

మార్చి నెల ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీస్ వీరే..!

2024, మార్చి నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు నామినీస్ వివరాలను ఐసీసీ ఇవాళ (ఏప్రిల్ 4) ప్రకటించింది. పురుషుల క్రికెట్‌లో ఈ అవార్డు కోసం ఐర్లాండ్ పేసర్ మార్క్ అదైర్, న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ, శ్రీలంక ఆల్‌రౌండర్ కమిందు మెండిస్ పోటీపడనున్నారు. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ ఆష్లే గార్డ్‌నర్, ఇంగ్లండ్ మిడిలార్డర్ బ్యాటర్ మైయా బౌచియర్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమేలియా కెర్ ఈ అవార్డు రేసులో ఉన్నారు. మార్క్ అదైర్: మార్చి నెలలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఆల్ ఫార్మాట్ సిరీస్‌లలో అదైర్ అద్భుతంగా రాణించాడు. తొలుత జరిగిన ఏకైక టెస్ట్‌లో 8 వికెట్లతో అదరగొట్టిన అదైర్.. ఆతర్వాత వన్డే సిరీస్‌లో 3 వికెట్లు, టీ20 సిరీస్‌లో ఐదు వికెట్లు పడగొట్టాడు. కమిందు మెండిస్: ఈ శ్రీలంక ఆల్‌రౌండర్ మార్చిలో బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20, టెస్ట్ సిరీస్‌లో విశేషంగా రాణించాడు. టీ20ల్లో పర్వాలేదనిపించిన కమిందు.. తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ మ్యాచ్‌లో అతను రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు చేసి అరుదైన రికార్డు నెలకొల్పాడు. కమిందు తన రెండో టెస్ట్ మ్యాచ్‌లోనే ఈ ఘనత సాధించడం? విశేషం. ఈ మ్యాచ్‌లో శ్రీలంక 328 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాట్ హెన్రీ: మార్చిలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో హెన్రీ అద్భుతంగా రాణించాడు. రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను న్యూజిలాండ్ 0-2 తేడాతో కోల్పోయినప్పటికీ హెన్రీ 17 వికెట్లతో సత్తా చాటాడు. ఈ సిరీస్‌లో బ్యాట్‌తోనూ పర్వాలేదనిపించిన హెన్రీ 25.25 సగటున 101 పరుగులు చేశాడు. ఆష్లే గార్డ్‌నర్: మార్చి నెలలో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో గార్డ్‌నర్ అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించింది. ఈ సిరీస్‌లో ఆమె 52 పరుగులు సహా ఎనిమిది వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును సైతం గెలుచుకుంది. ఈ సిరీస్‌ను ఆసీస్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. గార్డ్‌నర్ రికార్డు స్థాయిలో నాలుగు సార్లు ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డులు గెలుచుకుంది. మైయా బౌచియర్: బౌచియర్ మార్చిలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో విశేషంగా రాణించింది. ఈ సిరీస్‌లో లీడింగ్ రన్‌స్కోరర్‌గా నిలిచిన ఆమె 55.75 సగటున 223 పరుగులు చేసింది. నాలుగో టీ20లో బౌచియర్ చేసిన స్కోర్ (91) ఆమె కెరీర్‌లో అత్యుత్తమ స్కోర్‌గా నమోదైంది. ఈ సిరీస్‌ను ఇంగ్లండ్ 4-1 తేడాతో గెలుచుకుంది. అమేలియా కెర్: మార్చిలో ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో కెర్ ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకుంది. ఈ సిరీస్‌లో కెర్ నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 114 పరుగులు చేసి ఆరు వికెట్లు పడగొట్టింది.

త్వరలోనే టీమిండియాకు ఆడతాడు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో తనదైన ముద్ర వేస్తున్నాడు లక్నో సూపర్ జెయింట్స్ స్పీడ్‌స్టర్ మయాంక్ యాదవ్. పంజాబ్ కింగ్స్‌తో మ్యాఛ్ సందర్భంగా క్యాష్ రిచ్ లీగ్‌లో అడుగుపెట్టిన ఈ ఫాస్ట్‌బౌలర్.. అరంగేట్రంలోనే అదరగొట్టిన విషయం తెలిసిందే. గంటకు 155.8 కిలో మీటర్ల వేగంతో బంతిని విసిరి సంచలనం సృష్టించిన ఈ రైటార్మ్ పేసర్.. 3/27తో సత్తా చాటాడు. ఇక ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లోనూ మూడు వికెట్లు తీయడమే గాకుండా.. ఐపీఎల్‌లో గంటకు 155 %ఖవీూ% కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేసిన నాలుగో క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు. అంతేకాదు.. వరుసగా తాను ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ జట్టును గెలిపించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు మయాంక్ యాదవ్. తద్వారా ఐపీఎల్ చరిత్రలో ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. ప్రతిభను నమ్ముకున్న 21 ఏళ్ల యంగ్ స్పీడ్‌గన్.. టీమిండియాలో చోటు దక్కించుకోవడమే తన లక్ష్యం అంటున్నాడు. మయాంక్ యాదవ్ తల్లిదండ్రులు సైతం తమ కుమారుడు ఏదో ఒకరోజు కచ్చితంగా భారత జట్టుకు ఆడతాడని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. "వందకు వంద శాతం.. త్వరలోనే నా కుమారుడు టీమిండియా తరపున అరంగేట్రం చేయడమే కాదు.. మెరుగ్గా రాణిస్తాడు కూడా! ఈ విషయంలో నా కంటే మయాంక్ వాళ్ల నాన్న ఇంకా ఎక్కువ నమ్మకంగా ఉన్నారు. చాలా మంది ఇప్పుడు మయాంక్ ప్రదర్శన చూసి భారత జట్టుకు ఆడితే బాగుంటుంది అంటున్నారు. కానీ వాళ్ల నాన్న అయితే రెండేళ్ల క్రితమే ఈ మాట అన్నారు. ఒకవేళ మయాంక్ గనుక గాయపడకపోయి ఉంటే కచ్చితంగా వచ్చే టీ20 వరల్డ్‌కప్‌లో ఆడేవాడని ఆయన అంటూ ఉంటారు" అని మయాంక్ తల్లి మమతా యాదవ్ పుత్రోత్సాహంతో పొంగిపోయారు. ఇక మయాంక్ డైట్ గురించి ప్రస్తావన రాగా.. "గతంలో నాన్ వెజ్ తినేవాడు. అయితే, ఇప్పుడు పూర్తి వెజిటేరియన్‌గా మారిపోయాడు. గత రెండేళ్లుగా వెజ్ మాత్రమే తింటున్నాడు. తన డైట్ చార్ట్‌కు అనుగుణంగా ఏం కావాలని కోరితే అదే తయారు చేసి ఇస్తాం. మరీ అంత ప్రత్యేకంగా ఏమీ తినడు. పప్పు, రోటి, అన్నం, పాలు, కూరగాయలు తన ఆహారంలో భాగం. నాన్ వెజ్ మానేయడానికి మయాంక్ రెండు కారణాలు చెప్పాడు. ఒకటి.. తను శ్రీకృష్ణుడిని నమ్మడం మొదలు పెట్టానన్నాడు. రెండు.. తన శరీరానికి నాన్ వెజ్ పడటం లేదని చెప్పాడు" అని మమతా యాదవ్ పేర్కొన్నారు. ఆజ్‌తక్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. కాగా లక్నో తదుపరి ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ద్వారా మయాంక్ తిరిగి యాక్షన్‌లో దిగనున్నాడు.

చేజేతులా ఓడిన గుజరాత్ టైటాన్స్...

1 పరుగు చేసిన పంజాబ్ కెప్టెన్ శిఖర్ ధావన్‌ని ఉమేశ్ యాదవ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. జానీ బెయిర్ స్టో 13 బంతుల్లో 4 ఫోర్లతో 22 పరుగులు చేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ప్రభుసిమ్రాన్ సింగ్ 24 బంతుల్లో 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 35 పరుగులు చేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లోనే అవుట్ అయ్యాడు.. 8 బంతుల్లో 5 పరుగులు చేసి సామ్ కుర్రాన్, 16 బంతుల్లో 15 పరుగులు చేసి సికందర్ రజా అవుట్ కావడంతో 111 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది పంజాబ్ కింగ్స్. అయితే శశాంక్ సింగ్ వస్తూనే గుజరాత్ టైటాన్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు.. 8 బంతుల్లో 2 సిక్సర్లతో 16 పరుగులు చేసిన జితేశ్ శర్మను రషీద్ ఖాన్ అవుట్ చేశాడు. అప్పటికి 4.3 ఓవర్లలో పంజాబ్ కింగ్స్ విజయానికి 50 పరుగులు కావాలి.. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అషుతోష్ శర్మ, నిజంగానే ఇంపాకట్ చూపించాడు. శశాంక్ సింగ్, అషుతోష్ శర్మ బ్యాటింగ్‌కి అబ్బుతుల్లా వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో 16 పరుగులు, మోహిత్ శర్మ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో 18 పరుగులు వచ్చాయి..దీంతో ఆఖరి ఓవర్‌లో పంజాబ్ కింగ్స్ విజయానికి 7 పరుగులు మాత్రమే అవసరం అయ్యాయి. దర్శన్ నల్కండే వేసిన ఆఖరి ఓవర్ మొదటి బంతికి అషుతోష్ శర్మ అవుట్ అయ్యాడు. 17 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 31 పరుగులు చేసి అవుట్ అయ్యాడు అషుతోష్ శర్మ.. ఆ తర్వాత దర్శన్ నల్కండే ఓ వైడ్ వేశాడు. తర్వాతి బంతికి కూడా వైడ్ ఇవ్వగా రివ్యూ తీసుకున్న గుజరాత్‌కి ఫలితం దక్కింది. మూడో బంతికి హర్‌ప్రీత్ బ్రార్ సింగిల్ తీయడంతో చివరి 3 బంతుల్లో 5 పరుగులు కావాల్సి వచ్చాయి. నాలుగో బంతికి శశాంక్ సింగ్ ఫోర్ బాదడంతో మ్యాచ్ పంజాబ్ కింగ్స్ చేతుల్లోకి వెళ్లిపోయింది.. 29 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 61 పరుగులు చేసిన శశాంక్ సింగ్, నాటౌట్‌గా నిలిచి పంజాబ్‌కి అద్భుత విజయం అందించాడు.. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 199 పరుగుల భారీ స్కోరు చేయగలిగింది.. 13 బంతుల్లో 2 ఫోర్లతో 11 పరుగులు చేసిన వృద్ధిమాన్ సాహా, రబాడా బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు.. డేవిడ్ మిల్లర్ ప్లేస్‌లో తుది జట్టులోకి వచ్చిన కేన్ విలియంసన్ 22 బంతుల్లో 4 ఫోర్లతో 26 పరుగులు చేసి హర్‌ప్రీత్ బ్రార్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. టూ డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్ 19 బంతుల్లో 6 ఫోర్లతో 33 పరుగులు చేసి.. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు.. విజయ్ శంకర్ 10 బంతుల్లో 8 పరుగులు మాత్రమే చేసి మరోసారి నిరాశపరిచాడు.. అయితే ఓ ఎండ్‌లో కుదురుకుపోయిన శుబ్‌మన్ గిల్ 48 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 89 పరుగులు చేశాడు. రాహుల్ తెవాటియా 8 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 23 పరుగులు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్‌లో చివరి 2 బంతుల్లో రెండు ఫోర్లు బాదాడు రాహుల్ తెవాటియా.. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో కగిసో రబాడాకి 2 వికెట్లు దక్కగా హర్షల్ పటేల్, హర్‌ప్రీత్ బ్రార్ చెరో వికెట్ తీశారు.

ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్లకు దేశీ భోజనం..



క్రీడలు ఏదైనా.. టోర్నీ ఎక్కడ జరిగినా.. స్థానిక ఆటగాళ్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ వేరే దేశాల్లో జరిగే టోర్నీలో పాల్గొనాలంటే మాత్రం ఆటగాళ్లు పలు సమస్యలు ఎదర్కొవాల్సి ఉంటుంది. ముఖ్యంగా అక్కడి వాతావరణం తోపాటు ఫుడ్‌కి అలవాటు పడటం కాస్త ఇబ్బందిగా ఉంటుంది. కొందరూ త్వరగా ఆ పరిస్థితులకు సెట్ అయినా మరికొందరు ఆటగాళ్లు నానాపాట్లు పడుతుంటారు. ముఖ్యంగా ఒలింపిక్స్ లాంటి ప్రతిష్టాత్మకమైన క్రీడల్లో ఆ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. అక్కడ మన భారతీయ వంటకాలకు చోటు ఉండదు. అలాంటిది ఈసారి జరగనున్న ఒలింపిక్స్‌లో మాత్రం భారతీయ వంటకాలతో కూడిన మెను పెట్టనున్నారు. చక్కగా పప్పు అన్నం, కోడి కూర, గోబీ, ఆలు వంటి రుచికరమైన వంటకాలను క్రీడకారులకు పెట్టనన్నారు. ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత ఆటగాళ్లు ఈ ఫుడ్ సమస్యను ఎన్నేళ్లుగానో ఎదుర్కొంటున్నారు. అయితే ఆ సమస్యకు చెక్ పెడుతూ..ఈసారి జరగనున్న ఒలింపిక్స్‌లో భారతీయ క్రీడాకారులకు పప్పు, అన్నం వడ్డించేందుకు అంతర్జాతీయ ఒలింపిక్స్ అసోసియేషన్ అంగీకరించడం విశేషం. ఈ ఏడాది ఒలింపిక్స్ పారిస్‌లో వేదికగా జరగనున్నాయి. ఈసారి ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత ఆటగాళ్లకు ఇక ఫుడ్ సమస్య ఉండదు. చక్కగా అథ్లెట్ల గ్రామంలో మన క్రీడాకారులకు భారతీయ వంటకాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఎంచక్కా మన ఆటగాళ్లు పప్పు, చపాతీ, ఆలుగడ్డ, గోబీ, కోడి కూర పులుసులను ఆస్వాదించవచ్చు. అంతేగాదు భారత అథ్లెట్లకు ప్రత్యేక ఆహార మెనుకి సంబంధించిన లిస్ట్‌ని ఒలింపిక్స్ నిర్వాహకులకు పంపించామని భారత డిప్యూటీ చెఫ్ డి మిషన్ శివ కేశవన్ తెలిపారు.

ఇంతవరకు దక్షిణాసియా వంటకాలే..

భారత వంటకాలతో కూడిన మెనూ ఉండాలని చేసిన ప్రతిపాదనలకే ఇంటర్నేషనల్ ఒలింపిక్స్ అసోసియేషన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని చెఫ్ శివ తెలిపారు. ఇక ఈ జాబితాను పోషకాహార నిపుణుడి సూచనల మేరకే రూపొందించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఒలింపిక్స్‌లో మన అథ్లెట్ల ఆహారం విషయంలోనే పెద్ద సమస్య ఉందన్నారు చెప్పాలంటే..ఒలింపిక్స్‌లో క్రీడాకారుల భోజన మెనులో ప్రపంచవ్యాప్తంగా అన్నిరకాల వంటకాలు ఉంటాయి. కేవలం మనవాళ్లకి మినహా. అందువల్లే మన భారతీయ అథ్లెట్లకు దక్షిణాసియా వంటకాలు ఉండాలని పట్టుబట్టడం జరిందన్నారు శివ. దీంతో అంతర్జాతీయ ఒలింపిక్స్ మండలి అంగీకరించిందని చెప్పారు. కాగా, ఈ అథ్లెట్ల గ్రామంలోనే డాక్టర్ దిన్‌షా పర్దీవాలా పర్యవేక్షణలో పూర్తిస్థాయి భారత క్రీడా సైన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. అగ్రశ్రేణి రెజ్లర్ వినేశ్ ఫొగాట్, క్రికెటర్ రిషబ్ పంత్‌కు చికిత్స అందించింది దిన్‌షానే. ఈ క్రీజా సైన్స్? కేంద్రంలో అన్ని రకాల మెడిసెన్స్?, కోలుకునేందుకు అవసరమైన సామగ్రి ఉంటుంది. ఇప్పటికే ఈ క్రీడా సైన్స్? కేంద్రాన్ని ఏర్పాటు కోసం భారత్? నుంచి చాలా యంత్రాలను అక్కడికి పంపించారు. ఇంకా పారిస్ ఒలింపిక్స్ కోసం రవాణా, పాటించాల్సిన నియమ నిబంధనలు ఇంకా తదితర విషయాలను మన అథ్లెట్లుగా ముందుగానే వివరిస్తామని కూడా శివ తెలిపారు.



తమన్నా ముఖ మైకం

మిల్కీవైట్ బ్యూటీ తమన్నా గత కొంతకాలంగా స్తబ్ధుగా ఉంది. ఈ నిశ్శబ్దం తుఫాన్ ముందు నిశీధి లాంటిది. తమన్నా తదుపరి వరుసగా తాను నటిస్తున్న సినిమాల రిలీజ్ ప్రమోషన్స్ లో బిజీ కానుంది. ఈలోగానే తన అభిమానులను యంగేజ్ చేసేందుకు వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. ఇందులో భాగంగానే తాజాగా కాస్మోపాలిటన్ మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. నిజానికి ఈ ఫోటోషూట్ పూర్తిగా క్రియేటివిటీతో కూడుకున్నది. మిల్కీ లోని ఇతర గ్లామరస్ కోణాన్ని విడిచిపెట్టి పూర్తిగా ముఖాభినయంపై ఫోకస్ చేసిన ఫోటోషూట్ ఇది. మిల్కీ వైట్ బ్యూటీ అందమైన ముఖారవిందాన్ని అభిమానులు పదే పదే పరిశీలించే విధంగా ఈ ఫోటోషూట్ చేశారని చెప్పాలి. పసుపు రంగు స్వెట్ షర్ట్ ధరించిన తమన్నా.. అందమైన ముఖాకృతి.. ఆ ముఖంలో తీక్షణమైన కంటి చూపు.. డార్క్ స్పాట్స్ (పుట్టుమచ్చలు).. పింక్ లిప్స్ ప్రధాన హైలైట్స్ గా హృదయాలను టచ్ చేస్తున్నాయి. ఈ అందమైన ముఖానికి మ్యాట్ ఫౌండేషన్, పింక్ ఐలైనర్ .. పింక్ లిప్‌స్టిక్ .. కంటికి పర్పుల్ మాస్కరా..అదనపు ఆకర్షణను పెంచాయనడంలో సందేహం లేదు. ది గ్రేట్ ఆర్జీవీ పరిభాషలో చెప్పాలంటే ఇది ముఖమైకం అనే ఫోటోషూట్ కి సంబంధించినది. అందుకే ఇంతగా ఆకర్షిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.తమన్నా తమిళంలో 'అరణ్మనై 4'లో నటిస్తోంది.. బాలీవుడ్ లో జాన్ అబ్రహాం సరసన 'వేద' చిత్రంలో నటిస్తోంది. స్పెషల్ ఓపిఎస్ ఫేం నీరజ్ పాండే దర్శకత్వంలో కూడా ఒక మూవీ చేస్తోంది. ఈ సినిమా ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సంవత్సరం చివరిలో విడుదలవుతుంది. ఇది థియేటర్లలో విడుదల కాదు .. పాపులర్ ఒటిటి ప్లాట్‌ఫారమ్‌లో ప్రదర్శితమవుతుంది. నిజానికి సెట్స్‌లో జామర్‌లు ఉన్నాయి.. దాని వలన లోపల ఎవరూ ఏమీ షూట్ చేయలేరు లేదా కమ్యూనికేట్ చేయలేరు. ఇతర ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయని తెలిసింది. మరోవైపు తెలుగు సినీపరిశ్రమలోనే అవకాశాల కోసం ప్రయత్నిస్తోందని సమాచారం.

ఎగిరెగిరి పడుతోంది యువ్వనశిరి

శాండల్వుడ్ లో గ్లామరస్ కథానాయికగా రాగిణి ద్వివేదికి చక్కని ఫాలోయింగ్ ఉంది. పరిశ్రమ అగ్ర హీరోల సరసన నటించిన ఈ బ్యూటీ కెరీర్ రెండేళ్ల క్రితం వరకూ ఒక రేంజులో సాగింది. కానీ అనూహ్యంగా డ్రగ్స్ స్కాండల్‌లో తన పేరు వినిపించడం జైలుకు వెళ్లడం వగైరా అంశాలతో రాగిణి ఖ్యాతి మసకబారింది. అదంతా అటుంచితే రాగిణి ప్రస్తుతం బెయిల్ పై జైలు బయటే ఉంది. తదుపరి సినీ నటిగా తన కెరీర్ ని దారిలో పెట్టాలని ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియాల్లో రాగిణి నిరంతరం ఫోటోషూట్లు వీడియో షూట్లను షేర్ చేస్తూ అగ్గి రాజేస్తోంది. అయినా మునుపటిలా తన నిర్మాతలు దర్శకుల నుంచి ఆఫర్లు అయితే రాలేదు. తాజాగా రాగిణి ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఈ ఫోటోషూట్ బెంగళూరు మారియట్ హోటల్ లో తీసినది. వశేంఖాన్ అనే ఫ్యాషన్ బ్లాగర్ దీనిని ఇన్ స్టాలో షేర్ చేయగా వైరల్ గా మారింది. బ్లాక్ డిజైనర్ టాప్.. కాంబినేషన్ బ్లాక్ పరికిణీలో రాగిణి అందంగా కనిపిస్తోంది. అయితే డ్యాన్స్ ఫ్లోర్ పై తన పరికిణీ గాల్లోకి లేచి ఎగురుతుండడంతో ఆ దృశ్యం చూపరులను ఆకర్షించింది. రాగిణి యవ్వనశిరి ఎగిరెగిరి పడుతోంది... అందాలను బోల్డ్ గా ప్రదర్శించడానికి ఇప్పటికీ వెనకాడడం లేదు! అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.



రకుల్ లో ఇంకా ఆ మెరుపు తగ్గలేదు

కెరటం సినిమాతో టాలీవుడ్ లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కించుకుంది. అయితే రకుల్ స్టార్ హీరోయిన్ గా ఎక్కువ కాలం కొనసాగడంలో విఫలం అయ్యింది. ఆమె సినిమాల ఎంపిక కారణంగా ఈ పరిస్థితి అనేది కొందరి అభిప్రాయం. ఆ విషయం పక్కన పెడితే రకుల్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు కావస్తున్నా.. ఆమె వయసు పెరుగుతున్నా కూడా అందం మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. పై పెచ్చు ఆమె ఇంకాస్త అందంగా కనిపిస్తుంది అంటూ నెటిజన్లు ఇలాంటి ఫోటోలు మరియు వీడియోలు చూసిన సమయంలో కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట రకుల్ ప్రీత్ సింగ్ జోరు మామూలుగా లేదు. రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. ఈసారి కూడా రకుల్ అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మెరిసే ఔట్ ఫిట్ వల్ల రకుల్ మరింత అందంగా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఆమె చూపులో మెరుపు ఏమాత్రం తగ్గలేదు అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తూ ఆమె అందంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం కాస్త డల్ గా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్ కచ్చితంగా రాబోయే రోజుల్లో బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి అంటూ ఆమె సన్నిహితులు మరియు ఫ్యాన్స్ మాట్లాడుకుంటూ ఉన్నారు.

ప్రభాస్ హీరోయిన్ స్కిన్ షో కి మతి పోతుంది

మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన '1 నేనొక్కడినే' సినిమాతో సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఈ అమ్మడు తెలుగు లో మొదటి సినిమాతో కమర్షియల్ గా భారీ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. అయితే ప్రేక్షకులకు నోటెడ్ అయ్యింది. తెలుగు లో ఆఫర్ల కోసం చూడకుండానే బాలీవుడ్ నుంచి ఈ అమ్మడికి పిలుపు వచ్చింది. హీరో పంతీ సినిమా తో హిందీ సినిమా ల్లో అడుగుపెట్టిన ఈ అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోకుండా దూసుకు పోతుంది. ప్రభాస్ తో ఈమె ఆదిపురుష్ లో నటించింది. సీత పాత్రకు భలే సెట్ అయ్యిందని విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు.సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత చేస్తూ పిచెక్కిస్తున్న ముద్దుగుమ్మ కృతి సనన్ మరోసారి ఈ చెక్స్ డ్రెస్ లో థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ అందాల ఆరబోత చేసింది. ఈ మధ్య కాలంలో రెగ్యులర్ గా తన అందాల ఫోటో షూట్స్ తో వైరల్ అవుతున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సౌత్ సినిమాలు చేయాలని ఇక్కడి వారు కోరుకుంటున్నారు. బాలీవుడ్ లో ఒక వైపు లేడీ ఓరింటెడ్ సినిమాలు చేస్తూ మరో వైపు రెగ్యులర్ కమర్షియల్ సినిమాలను చేస్తున్న ఈ అమ్మడు ఇలాంటి ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తే కచ్చితంగా మరింత బిజీ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.